ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 18, పేజీలు : 12 వెల : 6.50

**111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహం** 9లో

**బడ్జెట్ సమావేశాల్లో 'చెవిలో పువ్వులు'**

## ఎమ్మెల్యేల ఎరకేసు
## సిబిఐ విచారణలో మార్పు లేదు: 'సుప్రీం'

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో మరోమారు ఎదురు దెబ్బతగిలింది. ఈ కేసుకు సంబంధించి సివిఐ విచారణను నిలుపుదల చేయాలని రాష్ట్ర సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ నెల ఏడవ తేదీన దీనిపై మొదట జరిగిన విచారణ శుక్రవారానికి వాయిదా పడడం తెలిసిందే. తాజా విచారణ సందర్భంగా రాష్ట్ర సర్కారు తరపున వాదించిన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ ధవే ఎంఎల్ఎలకు ఎర కేసు విచారణను సిబిఐకిఇస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే కొట్టి వేయాలని మ రోమారు కోరారు. ఈ కేసులో ఇప్పటికే సిట్ విచారణ అనేక కోణాల్లో సాగిందని, అనేక అంశాలపై ఆధారాల సేకరణ జరిగిందని, ఈ సమయంలో సిబిఐకి బదలాయించడం సరైంది కాదని ఆయన వాదించారు. అయితే డిఫెన్స్ న్యాయవాది ఈవాదనలను ఖండించారు. ఎంఎల్ఎలకు ఎర కేసును రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూరితంగా కొందరిని ≫2



## అదానీ వ్యవహారం
## హిండెన్‌బర్గ్‌పై దర్యాప్తునకు
# కమిటీ వేస్తాం
### స్పష్టం చేసిన 'సుప్రీం' త్రిసభ్య ధర్మాసనం
### కేంద్రం సీల్డ్‌కవర్‌లో చేసిన సూచనలకు తిరస్కృతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తునకు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన సీల్డ్ కవర్ సూచనల్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేసు విచారణ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఈ వ్యవహారంలో తామే ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. అదానీ,హిండెన్‌బర్గ్ వ్యవహారంపై దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. ఈ వివాదంపై ఈ నెల 13న తొలిసారి విచారణ జరిపిన సందర్భంగా..ఈ అంశంలో దర్యాప్తునకు నిపుణుల కమిటీ సభ్యుల పేర్లను సీల్డ్ కవర్‌లో తెలియజేస్తామని కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విన్నవించిన విషయం తెలిసిందే. ఇచ్చిన హామీకి అనుగుణంగా బుధవారమే సీల్డ్ కవర్‌ను సుప్రీంకోర్టుకు కేంద్రం సమర్పించింది. అందులో నిపుణుల కమిటీ పేర్లు, దర్యాప్తు విధి, విధానాల గురించి తెలియజేశారు.

సీల్డ్ కవర్‌లోని అంశాల్ని శు క్రవారం పరిశీలించిన ధర్మాసనం..తాము వాటిని అంగీకరించబోమని స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ షేర్ల పతనానికి దారితీసిన హిండెన్‌బర్గ్ నివేదికను పరిశీలించి డిపాజిట్‌దారులకు నష్టం కలిగించకండా సూచనలు చేయడానికి తామే ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వం సూచించిన సభ్యులతో కమిటీ ఏర్పాటు ≫2

- **అదానీ వ్యవహారంపై మోడీ జవాబు చెప్పాలి: జార్జి సొరోస్** - 3లో
- **జెపిసి దర్యాప్తునకు మోడీ ఎందుకు భయపడుతున్నారు?:కాంగ్రెస్** -3లో

# నలుగురికి ఉద్వాసన!

## రాష్ట్ర మంత్రివర్గంలో మళ్లీ భారీ మార్పులకు అవకాశం
## పనితీరు సరిగాలేని కొందరు మంత్రులను తొలగించే యోచన
## కొందరు ఎమ్మెల్సీలను కేబినెట్‌లోకి తీసుకుంటారని ప్రచారం
## వేడెక్కిన రాజకీయ వాతావరణం

**విజయవాడ,ఫి బ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మంత్రి వర్గం నుంచి నలుగురికి ఉద్వాసన పలికే రీతిలో సీఎం జగన్మోహనరెడ్డి కసరత్తు చేస్తున్నరన్న సమాచారం తాజా రాజకీయాన్ని వెడెక్కిస్తు ంది,ఇప్పటికి రెండు పర్యాయాలు మంత్రి వర్గాన్ని పునర్ వ్యవస్థీకరించారు.ఈ క్రమంలో గత ఏడాది ఏప్రిల్ 10న రెండవ ధపా మంత్రి మండలిని ఏర్పాటు చేసారు.మొత్తం 25మంత్రుల్లో 10 మంది పాతవారికి అవకాశం ఇచ్చి,15 మందిని పక్కన పెట్టారు.దీంతో కొందరు సీనియర్‌లు అలిగారు. కొందరు ప్రత్యామ్నయ పదవులతో సరిపెట్టు కున్నారు. ఒకరిద్దరు అలిగి పార్టీని వీడి పోయే పరిస్థితికి వచ్చారు.

నెల్లూరు గ్రామీణ అధికార పార్టీ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంత్రి పదవి రాలేదని,ఏడాది పాటు తన అసంతృప్తిని నానాన్చి చివరికి ఇటీవల తెగబడ్డారు.ఈ పరిణామాల నడుమ సీఎం జగన్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు గడప,గడపకు వివరించాలని ఆదేశిం చారు.దీంట్లో విధిగా ఎంఎల్ఏలు, మంత్రులు, ఎంఎల్‌సీలు,ఇతర స్దానిక సంస్దల బాధ్యులు పాల్గొనాలని ఆదేశించారు.ఈ సందర భంగా ఇటీవల నిర్వహించిన మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీల సమావేశాల్లో ఆయన కార్యక్రమంపై సమీక్షిస్తూ నలుగురు మంత్రులతో సహా 30 మంది ఎంఎల్ఏలు గడపగడపకు కార్యక్రమానికి సహకరించడంలేదని ప్రస్తావించారు. వారిని సున్నితంగా మందలించారు.మరో సమీక్ష నాటికి పరిస్థితుల్లో మార్పు రాకుంటే తిరిగి టిక్కెట్లు ఇచ్చేది లేదని తెలిపారు.ఈ క్రమంలో రెండవ విడుత మంత్రి వర్గం ఏర్పడి ఏడాది కావోచ్చింది. అందువలన పనితీరు సరిగ్గాలేని మంత్రులను పక్కన పెట్టి కొత్తగా నలుగురిని మంత్రివర్గంలోనికి తీసుకు నేందుకు సీఎం జగన్ ఆలోచన చేస్తున్నట్లు సమా చారం.ఇందులో గుంటూరు చెందిన ఒక నేతను ఎంఎల్‌సీ ఎన్నికల్లో గెలిపించి మంత్రి వర్గంలోకి తీసుకోవాలని అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అదే రీతిలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎంఎంల్‌సీ మంత్రివర్గంలో స్థానం కల్పిస్తారంటున్నారు.

మిగిలిన ఇద్దరు ఎవ్వరన్నది స్పష్టం కావడం లేదు. అయితే మహిళా మంత్రులు నలుగురికి సంబంధించి వారికి చెందిన శాఖలో మార్పులు కన్పించే అవకాశం ఉందంటున్నారు.



## శివసేనపేరు, గుర్తు
## షిండే వర్గానికే
## ఎన్నికల సంఘం

**ముంబయి, ఫిబ్రవరి 17:** మహారాష్ట్రలో ఎవిఎ ప్రభుత్వాన్ని కూలదోసి శివసేనలో చీలికతెచ్చి తిరుగుబాటుచేసిన ఏక్‌నాథ్‌షిండే వర్గం ఎట్టకేలకు పైచేయి సాధించింది. పార్టీ పేరు, పార్టీ గుర్తుగాఉన్న విల్లమ్ములుబాణం గుర్తును కూడా ఏక్‌నాథ్‌షిండేకే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. శుక్రవారం 78 పేజీల నివేదికను ప్రకటించిన ఎన్నికల సంఘం ఏక్‌నాథ్‌షిండే శివసేననే అసలైన శివసేనగా గుర్తించినట్లు ప్రకటించింది. తిరుగుబాటు తర్వాత 76శాతం పార్టీ విభాగంలోని వారి ఓట్లతోనే గెలుపొంది ముఖ్య ≫2

# 5లక్షల మంది పేదలకు ఇళ్లు

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మార్చి మాసాంతానికి 5లక్షల మంది పేదలకు నివశించడానికి వీలుగా అందించేందుకు నిర్మాణంజరుగుతున్నాయనిఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పేదలకు ఇళ్ళ నిర్మాణం కోసం ఇప్పటి వరకు రూ.13,780 కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్లు వివరించారు. ప్రస్తుత ఆర్ధిక సంవత్స రంలో జనవరి నెలాఖరు నాటికి రూ.7630కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు.ఇప్పటివరకు సుమారుగా 2.75లక్షల ఇళ్ళను పూర్తి చేసామన్నారు.మరో 74వేల ఇళ్ళనిర్మాణం శ్లాబుదశలో ఉందన్నారు. మరో 79వేల ఇళ్ళ నిర్మాణం రూఫ్ లెవల్లో ఉన్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పేదలకు టిడ్కోఇళ ్ళ నిర్మాణం కోసం అయిదేళ్ళకాలంలో కేవలం రూ.8015కోట్లుమాత్రమే వ్యయం చేసిందన్నారు.అందులో అత్యధిక భాగం బిల్లులు చెల్లించలేదన్నారు.తమ ప్రభుత్వం టిడ్కో ఇళ్ళకు మూడున్నర ఏళ్ళలో రూ.20,745 కోట్లు కేటాయించిందని తెలిపారు.అందులో రూ.8,734కోట్లు ఖర్చుచేసామన్నారు.దీంతో పాటుగా 300 అడుగుల ఇళ్ళను ఉచితంగా ఇవ్వడం వలన లబ్ధిదారులకు దాదాపు రూ.10,339 కోట్లు లబ్ది పేదలకు జరిగిందన్నారు. గృహ నిర్మాణం శాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్ర వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు.ఇళ్ళ నిర్మాణంపై,టీడో ్క ఇళ్ళపైన ఆయన అధికారుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఇళ్ళస్దలాలను,సొంత ఇళ్ళను అందించడంతో ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు.



## మార్చి నెలాఖరుకు రెడీ
## ఇప్పటికి 2.75లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
### మొత్తం రూ.13,780కోట్ల వ్యయం
### టిడ్కో ఇళ్లకు మొత్తం రూ.20,745కోట్లు: సీఎం జగన్

జగనన్న కాలనీల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం రూ.32.909 కోట్లు ఖర్చు చేసామన్నారు.పేదలకు ఇళ్ళ స్దలాల కింద 28,554.64 ఎకరాలు కేటాయించామని,వాటి విలువరూ.17,132.8కోట్లు అని తెలిపారు.పేదలకు ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్ద(అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను,అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం,పారిశుద్యం కోసం ప్రతే ్యక శ్రద్ద వహించాలని . సీఎం జగన్ అన్నారు..ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్ధాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు,కాలనీలంటే ఇళ్ళ సుముహంగా ఉండటం కాదన్నారు,అవసరాన్ని బట్టి వీటిని ఊళ్ళుగా అభివృద్ధి చేయాలన్నారు.ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు.ఇవి ముమ్మందు గ్రామాలు,నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్ద.విలేజీ క్లినిక్,బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు.మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోపారిశుద్యం,పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్తరహితంగా తీర్చిదిద్దే దిశలో చర్య ≫2




## బిబిసి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు
### పన్ను చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయంటున్న ఐటిశాఖ
### వివరాలు చెప్పని విదేశీ రాబడులు
### 60 గంటలు విస్తృత సోదాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** బిబిసి పన్నుల చెల్లింపుల్లో పలు అవకతవకలకు పాల్పడుతున్నదని, చెల్లింపుల వ్యవస్థలో అనేక లోపాలున్నట్లు ఆధారాలు లభించాయని ఆదాయపు పన్నుశాఖ చెపుతోంది. బిబిసి పేరు వినియోగించకుండా ఆదాయపు పన్ను శాఖ ఇటీవలే అనేక ఆధారాలను సేకరించినట్లు తెలిపింది. ఉద్యోగుల నివేదికలు వాంగ్మూలాల నుంచి కూడా కొంత సేకరించామని, మరికొంత డిజిటల్‌ఫైల్స్, ఇతర పత్రాలద్వారా కూడా సేకరించామని, ఒక ప్రముఖ అంతర్జాతీయ మీడియా కంపెనీ పన్నులచెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆధారాలు లభించాయని ప్రకటించింది. కొన్ని జమలపై ≫2




## కరాచీలో పోలీసు హెడ్‌క్వార్టర్స్‌పై
# ఉగ్రదాడి
### పోలీసు చీఫ్ సహా 12 మంది పోలీసులు, ఇద్దరు ఉగ్రవాదులు మృతి

**కరాచీ, ఫిబ్రవరి 17:** పాకిస్థాన్‌లోని వాణిజ్య నగరం కరాచీలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. శుక్రవారం కరాచీలోని షరియా ఫైసల్ ప్రాంతంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోకి చొచ్చుకువెళ్లి అక్కడి అధికారులు, సిబ్బందిపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఉగ్రవాదులు మొదట ఆ ఆఫీస్ ప్రాంగంణంపై గ్రెనేడ్లువిసిరి లోపలికి చొచ్చుకువెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పోలీస్‌చీఫ్ జావెద్‌ఒఢో సహా 12మంది పోలీసులు, ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారు. ఈ దాడిలో దాదాపు 10మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు తెలుస్తోంది.

విషయం తెలుసుకున్న సమీపంలోని పాకిస్థాన్ పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది ఉగ్రదాడి జరుగుతున్న ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఎదురు కాల్పులు జరుపుతూ ఆ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ ఉగ్రదాడికి పాల్పడింది తామేనని తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ మీడియాకు పంపిన ఓ సందేశంలో తెలిపింది.



శుక్రవారం శ్రీకాళహస్తిలోని రాజీవ్‌నగర్ బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

## సాగనిస్తే పాదయాత్ర
# అడ్డుకుంటే దండయాత్ర
### గజనీలా మారిన జగన్ పాలన
### శ్రీకాళహస్తి బహిరంగ సభలో నారా లోకేష్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** సజావుగా సాగనిస్తే పాదయాత్ర చేస్తాను. అడ్డుకుంటే, అడ్డంకులు కల్పిస్తే, ఖాకీలతో ఇబ్బంది పెడితే అరాచక పాలనలపై దండయాత్ర అని తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రాజీవ్‌నగర్ సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఒక్క చాన్సు కోరిన ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్‌రెడ్డి గజనీ మహమ్మద్‌లా మారాడని చేసిన బాసలు, వాగ్దానాలు మరచి పరిపాలిస్తున్నారని ధ్వజమెత్తారు. తనను ఎంత అడ్డగిస్తే అంత భయపెడతా! భయమంటే ఏమిటో చూపిస్తానని ఆవేశపూరితంగా ప్రసంగించారు. రాష్ట్రంలో నేడు వైయస్ రాజారెడ్డి పరిపాలన సాగుతుందన్నారు. తాను అంబేద్కర్ రాజ్యాంగాన్ని నమ్ముకొని శాంతియుతంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవటానికి పాదయాత్ర చేస్తున్నానన్నారు. గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వైయస్ షర్మిలలు పాదయాత్ర చేస్తే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రత కల్పించిన విషయం ప్రజలు గుర్తించాలన్నారు.

**20మంది ఎంపిలను గెలిపిస్తే కేంద్ర మెడలు వంచింపజేస్తానన్నారు!**

రాష్ట్రంలో 2019లో జరిగిన ఎన్నికల సమయంలో 20 మంది ఎంపిలను రాష్ట్ర ప్రజలు గెలిపిస్తే కేంద్రం మెడలు వంచింపజేసి 'ప్రత్యేక హోదా సాధిస్తామన్నాడు'. నేడు 31 మంది ఉన్నారు. మరి ఎందుకు ప్రస్తావించరు?అని ప్రశ్నించారు.ఆయన సిబిఐ కేసుల మాఫీకి ఎంపిలను తాకట్టుపెట్టాడని నారా లోకేష్ శివమెత్తారు. ముఖ్యమంత్రి 'గజని'లా తయారయ్యాడు. మతి మరుపు ≫2

# బాబు ర్యాలీకి అడ్డుకట్ట!

## పోలీసులపై మాజీ సిఎం ఆగ్రహం
## బలభద్రపురంలో హైడ్రామా
## నడిచి వెళ్లిన చంద్రబాబు



శుక్రవారం బలభద్రపురం వద్ద చంద్రబాబు ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

**కాకినాడ/బిక్కవోలుఫిబ్రవరి 17ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రౌడీ రాజ్యాన్ని అంతమొందించే రోజు దగ్గర పడిందని, ఈ సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనను తరిమికొట్టాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు టీడీపీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.ఇందే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామర్లకోట నుండి ప్రారంభమైన రోడ్‌షోకు అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధిస్తూ అడ్డుకోవడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అగ్రహోద్రికులయ్యారు.బలభద్రపురం వద్ద రోడ్డుకు అడ్డంగా బారికేడ్లను పెట్టి పోలీసులు మోహరించి, రోడ్‌షోను అడ్డుకోవడంతో కొంతసేపు టీడీపీ శ్రేణులతో పోలీసులు వాగ్వివాదంకు దిగారు. ఇరు పక్షాల మధ్య తోపులాట జరుగుతుండడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.దీంతో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్‌లు కార్యక్రమానికి ఫర్మిషన్ ఇచ్చిన తర్వాత కూడా ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. రోడ్‌షో వెళ్ళవచ్చు తప్ప ఎక్కడా ప్రసంగాలు ≫2

# పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణానికి ఇక ఇబ్బందులు లేవు
## మంత్రి అంబటి రాంబాబు
2లో



నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ సిఇఒ టెడ్ శారన్‌డోస్ శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్‌తో భేటీ అయిన దృశ్యం

# కమిటీ వేస్తాం

≫ చేస్తే..అది ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమానమవుతుందని..దాంతో, కమిటీ పట్ల దేశ ప్రజల్లో విశ్వాసం ఉండదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ పట్ల ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించిందన్న ఆరోపణలున్న విషయం గమనార్హం. అదానీ, మోదీల మధ్య స్నేహంపైనా దేశంలోని ప్రతిపక్షాల నుంచే కాకుండా అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ అంశంలో సుప్రీంకోర్టు పారదర్శక దర్యాప్తు దిశగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. కాగా, కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ధర్మాసనానికి కేంద్రం సూచించింది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనమయ్యాయి.



పోలీసులు అడ్డుకోవడంతో నడుచుకుంటూ వెళుతున్న చంద్రబాబు

## షిండే వర్గానికే

≫ మంత్రి పదవిలోకివచ్చారు. ఎన్నికల సంఘం పార్టీ పేరు, గుర్తును షిండేవర్గానికి కేటాయించిన తర్వాత ఉద్ధవ్‌థాకరే వర్గానికి వెలుగుతున్న జ్యోతి గుర్తును కేటాయించాలనిసూచించింది. వెలుగుతున్న టార్చ్ గుర్తును గత ఏడాదే ఎన్నికల గుర్తుగా కేంద్ర ఎన్నికలసంఘం కేటాయించింది. ప్రజాస్వామ్యంలో ఇది విజయమని ఎన్నికల సంఘానికి ధన్యవాదాలని ఏక్‌నాథ్‌షిండే ప్రకటించారు. మాదే నిజమైన శివసేన అని బాలాసాహెబ్ వైభవాన్ని మరింతగా ముందుకు తీసుకువెళతామనిఆయన చెప్పారు. థాకరే వర్గంనుంచి ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ ఇలాంటి నిర్ణయమే వస్తుందని ముందుగానే ఊహించామని, ఎన్నికలసంఘంపై మాకు ఎంత మాత్రం నమ్మకంలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వర్గం ఎన్నికలసంఘం నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తుందని తెలిపారు. గత ఏడాదిజూన్‌లో వెల్లువెత్తిన తిరుగుబాటుతో శివసేనలో మెజార్టీ ఎమ్మెల్యేలతో తిరుగుబాటును ప్రకటించి ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వాన్ని కూలదోసారు. పార్టీ గుర్తింపుకోసం అప్పటినుంచి రెండు వర్గాల పతాకస్థాయిలో పోరాటం పడుతున్న సంగతి తెలిసిందే. తర్వాత ఎన్నికలసంఘం విల్లు, బాణం గుర్తు ను స్తంభింపచేసింది. ఏక్‌నాథ్‌షిండేకు రెండు కత్తులు డాలు గుర్తును కేటాయించి ప్రజ్వలిత్‌జ్యోతి థాకరే వర్గానికి కేటాయించింది. గత ఏడాది నవంబరులోనే ఉద్ధవ్‌థాకరే వర్గం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసి ఎన్నికలసంఘం నిర్ణయాన్ని కొట్టివేయాలని కోరింది.అయితే కోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది.

## బిబిసి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

≫ పన్నుల ఇప్పటికీ చెల్లించలేదని, అంతేకాకుండా భారత్‌లో ఉన్న గ్రూపులోని విదేశీ సంస్థల రాబడుల వివరాలను ఐటిశాఖకు నివేదించలేదన్నారు. ధరలబదిలీ డాక్యుమెంట్లలో స్పష్టత లేదని, బహుళజాతి సంస్థ మరో సంస్థకు జిఎస్‌టి లేదా మేధోసంపత్తి హక్కులకింద బదలాయింపులు చెల్లింపులు చేసేసమయంలో పారదర్శకత ఉండాలని సూచించారు. విచారణను జాప్యంచేసేందుకు బిబిసి సిబ్బందికూడా కొంత జిమ్మిక్కులు చేస్తున్నట్లు ఐటిశాఖ భావిస్తోంది. వార్తల సేకరణవిభాగంలో ఎలాంటి జోక్యంలేదని, నిరంతర మీడియా, ఛానల్ కార్యకలాపాలకు ఆటంకాలు కలిగించలేదన్నారు. అయితే ఈ ఆరోపణలపై బిబిసి స్పందించాల్సి ఉంది. 60 గంటలపాటునిర్వహించిన సర్వేలో ఐటిశాఖ ఢిల్లీ, ముంబయి నగరాల్లో విస్తృత సోదాలునిర్వహించింది. బిబిసి ప్రసారంచేసిన మోదీ డాక్యుమెంటరీవల్లనే ఇలా ఐటి దాడులు జరుగుతున్నాయని విపక్షాలు ఆరోపిస్తుంటే కేంద్ర ప్రభుత్వంమాత్రం మోదీపైనా బిబిసి విషం చిమ్ముతోందంటూ బిజెపి నేతలు ఆరోపణలుచేస్తున్నారు. న్యూయార్క్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టుల పరిరక్షణ కమిటీ ఒక నివేదిక ఇస్తూ కనీసం నాలుగు మీడియా ఔట్‌లెట్లు గతంలో ప్రభుత్వ పనితీరుపై విస్తృత విశ్లేషణలుచేసాయని, ఆనాలుగింటిపైనా పన్నులశాఖ అధికారులు ఆర్థికనేరాల విచారణ మాటున గడచిన రెండేళ్లలో విస్తృత దాడులుచేసి వేధించారన్నారు. ప్రపంచ పత్రికాస్వేచ్ఛ సూచీలో భారత్ 150వ స్థానానికి పడిపోయింది. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ నిర్వహించిన నివేదికలో భారత్ స్వేచ్ఛపరంగా పది ర్యాంకులు తగ్గింది. అలాగే భారత్‌లో జర్నలిస్టులను సుదీర్ఘకాలం పాటు వేధింపులకు గురిచేస్తున్నారని, న్యాయపరంగా హెచ్చరికలుచేస్తూ వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారని ఈసంస్థ వ్యాఖ్యానించింది. అనేకమందిపై క్రిమినల్‌కేసులు నమోదుచేసారని, ఫ్రీస్పీచ్ కలెక్టివ్‌కింద రిపోర్టర్లపై నమోదవుతున్న కేసులను వివరించారు.

## మార్పు లేదు: 'సుప్రీం'

≫ టార్గెట్ చేసి విచారణ చేసిందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే తాము హైకోర్టును ఆశ్రయించిన సిబిఐ విచారణకు డిమాండ్ చేయాల్సి వచ్చిందని ఆ యన తెలిపారు. ఇరు వర్గాల వాదనల అనంతరం ఈ కేసు విచారణను ఫిబ్రవరి 27వ తేదీకి వాయిదా వేస్తూ సుప్రీం కోర్టు ఆదేశిం చింది. అదే సమయంలో ఈ కేసుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంధర్మాసనం విముఖత వ్యక్తంచేసింది. కనీసం ఈ కేసువిచారణ సుప్రీంకోర్టులో పూర్తయ్యే వరకైనా తాత్కాలిక స్టేఇవ్వాలని, ఎవరినీ అరెస్టు చేయరా దని, సిబిఐని ఆదేశించాలన్న రాష్ట్ర సర్కారు వినతిని కూడా ధర్మాసనం తోసిపుచ్చింది. సిబిఐని తాము నియంత్రించలేమని జస్టిస్ గవాయ్, జస్టిస్ మనోజ్ మి శ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

### ఇంటర్ హాల్ టిక్కెట్లు ఇవ్వకపోతే టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయండి: శేషగిరిబాబు

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంట ర్మీడియట్ విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండా కళాశాలలు,యాజమాన్యాలు హాల్‌టిక్కెట్లు జారీ చేయాలని ఏపీ ఇంటర్‌విద్యామండలి కార్య దర్శి శేషగిరిబాబు తెలిపారు.పలు ప్రైవేటు, కార్పో రేట్ కళాశాలలు విద్యార్థుల ఫీజు బకాయిలు, ఇతరకారణాలు సాకుగా చూపి వారికి హాల్ టిక్కెట్లు ఇచ్చేందుకు అభ్యంతరాలు పెడుతున్నాయి.దీనిపై ఫీడ్ బ్యాక్ తీసుకున్న రాష్ట్ర సీఎం జగన్ ఆదేశాలపై ఇంటర్‌విద్యామండలి స్పందించింది.దీంతో ప్రతి కళాశాలకు హాల్ టిక్కెట్లు అభ్యంతరాలు పెట్ట కుండా ఇవ్వాలని ఆదేశించింది. ఏదైనా కళాశాల, యాజమాన్యం హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే టోల్ ఫ్రీనెంబరు 18004257635కు ఫోన్ చేయాలని సూచించారు.ఉదయం 9 గంటల నుంచి సాయం త్రం 6గంటల వరకు కంట్రోల రూమ్‌కు ఫోన్ చెయోచ్చయని తెలిపారు.

## బాబు ర్యాలీకి అడ్డుకట్ట!

≫ చేయరాదంటూ ఆంక్షలు విధించి చెప్పడంతో మేము చట్టప్రకారమే నడుచుకుంటామని ముందుకు వెళ్ళనివ్వాలంటూ వాహనాలతో రోడ్‌షోకు బిక్కవోలు వరకు సాగించారు. అక్కడ అదనపు పోలీసు బలగాలతో బారి కేడ్లనుఏర్పాటు చేసి ర్యాలీని నిలిపివేసారు.ఎంత చెప్పినా పోలీసులు వినకపోయేసరికి చంద్రబాబు రోడ్‌షో వాహనం ఎక్కారు.అన్నిఅనుమతులతో తాను రోడ్‌షోలో పాల్గొన్నానని,ఎందుకు అడ్డుకుం టున్నారని ప్రశ్నిస్తూ, తాను చట్టప్రకారం నడుచుకుంటుంటే సైకో ఆదేశాలకు తలొగ్గి పోలీసులు పని చేస్తున్నారన్నారు. తాను 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా 27ఏళ్ళు టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసానని,పోలీసులకు అల్టిమేటం ఇస్తున్నానని,పది నిముషాలలో పర్మిషన్ ఇవ్వకపోతే తానే వాహనం దిగి నడుచుకుంటూ వస్తానని, ఎంతమందిపై కేసులు పెడతారో చూస్తానని ఆవేశపూరితంగా ప్రసంగించారు.ఎంత చెప్పినా పోలీసులు లెక్క చేయకపోవ డంతో చంద్రబాబు వాహనం దిగి కాలినడకపై వేలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తల హర్షధ్వానాలతో అనపర్తికి బయలుదేరారు. బిక్కవోలు మండలం ఈల్లపల్లి జోరునాధాల తూము వద్ద అశేష జనవాహిక సమూహంతో ర్యాలీగా బయలుదేరి రాగా బిక్కవోలు ఆర్.ఎస్.పేట ప్లైఓవర్ బ్రిడ్జి దగ్గర సుమారు 300 మంది పోలీసులతో డీఎస్పీ ఎం.భక్తవత్సలం,అనపర్తి సీఐ.వి.శ్రీనువాస్,స్థానిక ఎస్సై బుజ్జిబాబు ర్యాలీని ఆపే ప్రయత్నం చేసారు.ఆశేష జనవాహిక ముందుపోలీసుల ప్రయత్నాలు విఫలమయ్యాయి.అనంతరం పోలీసులు బలభద్రపురంవద్ద ఒక కంపెనీకి చెందిన లారీలను అడ్డుగా పెట్టే ప్రయత్నం చేయగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమూహానికి లారీల డ్రైవర్లు ముందుకు రాకపోవడంతో పోలీసులే పోలీసులకు చెందిన వాహనంను రహదారికి అడ్డంగా నిలపడంతో టీడీపీ శ్రేణులకు,పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది.ఈ ఘర్షణలో పోలీసులను టీడీపీకార్యకర్తలు వెనక్కు నెట్టి ర్యాలీని కొంచెం ముందుకు తీసుకెళ్ళగా,చివర ప్రయ త్నంగా పోలీసులు ర్యాలీకి అడ్డుగా కూర్చుని ర్యాలీ ముందుకు వెళ్ళకుండా చేయడం విశేషం.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలీసులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల్లా పని చేస్తున్నారని,పోలీసులు ఇదే రీతిన కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని,ర్యాలీ అయితే ఆపగలరు కానీ,నేను నడిచి వెళితే ఆపలేరని అనడంతో జన సమూహం నుండి పెద్ద ఎత్తున హర్షధ్వానాలు మారుమ్రోగాయి.అనంతరం చంద్రబాబుబలభద్రపురం నుండి నడిచి వెళ్ళడం ప్రారంభించి జన సమూహంతో అనపర్తికి చేరుకున్నారు.ఆయన వెంట పెద్దాపురంఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,అనపర్తి మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ,టీడీపీ జిల్లా అధ్యక్షుడు జవహర్ తదితరులు పాల్గొన్నారు.

## 5లక్షల మంది పేదలకు ఇళ్లు

≫ లను చేపట్టినట్లు ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు.ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు..రాష్ట్రమంతటా వ్యర్థ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు భోగాపురం ఎయిర్‌పోర్టు,బీచ్ కారిడార్ ప్రాజెక్టు, .పోలవరం నుంచి గోదావరి జలాలను పైపుల ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు.ఈ పనులన్నింటిని శరవేగంగా పూర్తి చేయాలన్నారు.నాలుగు వారాల తరువాత ఈ అంశాలపై సమీక్షను నిర్వహించాలన్నారు. విశాఖలో 1.43 లక్షల మందికి పట్టాలు ఇచ్చేందుకు సర్వం సిద్ధమన్నారు.విశాఖలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరగాల్సివుందన్నారు, ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.జగనన్న కాలనీల్లోని ఇళ్ళు, టిడ్కో ఇళ్ళ నిర్మాణంపై వస్తున్న అసత్య ప్రచారాలకు గట్టి ప్రతిఘటన ఇచ్చే రీతిలో నిర్మాణాలుం డాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. టిడ్కో ఇళ్ళను పట్టించుకోక పోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు.అందువలన ఏ రకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు.ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు.అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు.విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ళ నిర్మాణం ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ళ నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు,సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ళ పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు,.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు జోగిరమేష్, ఆదిమూలపు సురేష్, ఏపీ స్టేట్ హౌసింగ్ బోర్డు కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి,గృహనిర్మాణశాఖ ఎస్పీసీఎస్ అజయ్‌జైన్,ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాస్ మైదిన్,గృహనిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీషా,టిడ్కో ఎండి సిహెచ్ శ్రీధర్,గనులు భూగర్భశాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి, పట్టణ ప్రణాళికా సంస్థ డైరెక్టర్ ఆర్‌జె విద్యులత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అడ్డుకుంటే దండ యాత్ర

≫ ముఖ్యమంత్రిగా మారారు.సిపిఎస్ రద్దు,అమరావతితో అమరావతి, వైజాగ్‌లో విశాఖ, కర్నూల్‌లో కోర్టు అంటూ ఎక్కడ చెప్పింది అక్కడ మరచిపోతున్నారన్నారు. మరి కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి 2019లో పునాది రాయి వేసినపుడు 20వేల మందికి ఉపాధి అన్నారు. ఈ ఏడాది 6వేల మంది అంటున్నారు.నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైంది? ఏటా పోలీసు రిక్రూట్‌మెంట్ ఏమైంది?మహిళలకు రక్షణ ఏమైంది. నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరి దీనికి సమాధానం ఏమిటి?

**గోవిందా గోవింద..** అవగాహన లేని నాయకుని మీద నమ్మకంతో ఒక్క చాన్సు అంటూ అధికారం కట్టబెట్టిన జనం నేడు ఎందుకు ఓటు వేసామా? అని మదనపడుతున్నారని నారాలోకేష్ శివమెత్తారు.నాడు యువతకు ఇచ్చిన ఉపాధి అవకాశాలు గోవింద.ప్రతి ఏడాది జాబ్ క్యాలండర్ గోవిందా గోవింద. ఏటా 5600 పోలీసు ఉద్యోగాలు, మెగా డియస్‌సి గోవిందా గోవింద.అందరికి అమ్మవడి,సంపూర్ణమద్యనిషేధం గోవిందా గోవిందా అని లోకేష్ గోవిందనామ జపం చేసారు.

**గజనీకి పబ్లిసిటి ఫుల్: ఆచరణ వీక్:** నేడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న గజనీకి పబ్లిసిటి ఫుల్ ప్రయోజనం నిల్ అన్నట్లు మారిందని నారాలోకేష్ ధ్వజమెత్తారు.రాజంపేట వద్ద ప్రాజెక్టు కుప్ప కూలిపోతే పట్టించుకున్నారా? కేంద్రం కర్నాటకలో అప్పర్ తుంగ భద్రడ్యాంను రూ.5,600కోట్లతో నిర్మిస్తుంటే ప్రభుత్వం ఎందుకు? స్పందించదని ప్రశ్నించారు.ఈ నిర్మాణం జరిగితే రాయలసీమ రాళ్ళ సీమకాదా? ఎడారి కాదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా కరెంటు చార్జీలు రద్దు అన్నారు. మద్యనిషేధం అమలు అన్నారు.నేడు ఏం జరుగుతుందో గమనించాలి అక్కచెల్లెమ్మలారా? కరెంటు చార్జీలు రక రకాల వడ్డింపులతో ముందుకు,చెత్తపన్ను, మురికి నీటి పన్ను, అదుపులో లేని ధరలు ఇలా మూడున్నర సంవత్సరాల్లో బాదుడే బాదుడు' అన్నట్లు మారిందని ధ్వజమెత్తారు.

**జిల్లాకొక సైకోను తయారు చేసారు:** జగన్మోహన్‌రెడ్డి ఓ సైకోలా తయారు కావటం కాకుండా జిల్లాకొక సైకోను తయారు చేసారు. చిత్తూరుజిల్లా సైకో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.ఆయన సారథ్యంలో ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం స్మగ్లింగ్, గనుల అక్రమ తవ్వకాలు ఇలా చెప్పుకుంటూపోతే అన్ని కుంభకోణాలే అన్నారు. ఇక శ్రీకాళహస్తిలో ఓ బడాచోర్‌ను తయారు చేసాడన్నారు.అతనే శాసనసభ్యుడు. ఆతను గుడిని గుడిలోని లింగాన్ని కూడా మింగేయటానికి తయారయ్యారన్నారు. రేణిగుంట, తొట్టంబేడు మండలాలను ఆయన కుమారుకు, ఏర్పేడు మండలాన్ని బావమర్ధికి శ్రీకాళహస్తినే తానే స్వయంగా పంచుకొని రోజు వారి ఆదాయాలను రాత్రి లెక్కించుకుంటున్నారని ఆరోపించారు.

**అవినీతి రహిత పాలన అందించిన గోపాలన్న:** శ్రీకాళహస్తికి సుమారు 35 సంవత్సరాల పాటు గోపాలన్న అవినీతి రహితపాలనను అందించారన్నారు.ఆయన హయాంలోనే ఐఐటి, ఐసర్,సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, 3552 టిడ్కో ఇళ్ళు, ఆసుపత్రిలో డయాల్సిస్ కేంద్రం, ఇలా ఎన్నో అభివృద్ధి పథకాలు, పరిశ్రమలకు అవ కాశం కల్పిస్తే వాటి నుంచి నేటి పాలకులు వసూళ్లు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు.భయమనేది మా ఇంటా వంటా లేదు.నాపై 20 కేసులు పెట్టారు. దొంగ కేసులు పెట్టడం అలవాటే నేడు తోలుబొమ్మలుగా మారిన అధికారుల తోలు తోలు తీస్తా వదిలేది లేదని నారాలోకేష్ హెచ్చరించారు.వీరోచింతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల తరఫున పోరాడుతా?రాష్ట్రాన్ని సైకో నుంచి కాపాడి సైకిల్ పాలనలో సుభిక్షం చేస్తామని నారాలోకేష్ మండుటెండలో సుమారు గంట పాటు ప్రసంగించారు.ఈ సభలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి,బొజ్జల బృందమ్మ, రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల అధ్యక్షుడు గాలిమురళీ నాయుడు, మాజీఎంపి పనబాకలక్ష్మి,మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణానికి ఇక ఇబ్బందులు లేవు: మంత్రి అంబటి రాంబాబు

**పోలవరం ప్రభాతవార్త 17:** వరదలు వచ్చినా ఈసారి ధయాఫ్రమ్ వాల్ పనులు చేయడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని,గత ప్రభుత్వం చేసిన తబ్బిబ్బుల వల్ల డయాఫ్రమ్ దెబ్బతిందని జలవనురుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.పోలవరం లోయర్ కాఫర్ డ్యాం పూర్తయిన సందర్భంగా శుక్రవారం మరో మంత్రి చెల్లుబోయన వేణుగోపాల కృష్ణ, ఎంపీలు మార్గాని భరత్, కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యేలు తలారి వెంకట రావు, జక్కంపూడి రాజాతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ పోలవరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలల ప్రాజెక్టు అని దీనిని తన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తి చేసి ప్రజలకి అంకితం చేస్తారని అన్నారు. చంద్రబాబు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యి 14 సంవత్సరాలు సిఎంగా పనిచేసినప్పుడు పోలవరం చంద్రబాబుకి గుర్తుకురాలేదని రాజశేఖర్ రెడ్డి సిఎం అయినప్పుడు పోలవరం పై దృష్టి పెట్టి ప్రాజెక్టు నిర్మాణం మొదలు పెట్టారని చెప్పారు.నీటి గురించి మాట్లాడు నైతిక హక్కు చంద్రబాబుకి లేదన్నారు.పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తిచేశానని చంద్రబాబు చెప్పుకోవడం పచ్చి అబద్ధమన్నారు.ఈ మాటలను ప్రజలు నమ్మరు. ప్రాజెక్టులో ఎగువ,దిగువ, స్పిల్‌వే,అప్రోచ్ చానల్ పూర్తిచేశామని తెలిపారు.చంద్రబాబు నాయుడు ఎంత చిత్త శుద్ధితో పని చేసాడో అందరికి తెలుసన్నారు. పనులు పూర్తి చేయకుండా బస్సులు పెట్టి భజన చేయించారు. స్పిల్ వే పూర్తి చేయకుండా ఒక రేకు పెట్టి గేట్లు పెట్టినట్లుగా ప్రచారం చేసుకున్నారుని తెలిపారు.పోలవారాన్ని సర్వనాశనం చేరాని, మేము మాత్రం పోలవరాన్ని బాగు చేస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టులో ముందు పనులు వెనుక,వెనుక పనులు ముందు చేసి డయాఫ్రావ వాల్ దెబ్బ తినడానికి కారణం అయ్యారు.అప్పుడు డయాఫ్రాం వాల్ విలువ 400 కోట్లని ఇప్పుడు పోయిన దాని బట్టి ఖర్చు అవుతుందని దీనికి చంద్రబాబే భద్యత వహించాలని అన్నారు.

దానిని ఇప్పుడు నిర్మిచాలంటే 3వేల కోట్లు ఖర్చు అవుతుందన్నారు.ఈ ఎన్ సి నారాయణ రెడ్డి మోగా ప్రాజెక్టు మేనేజర్ మురళీకృష్ణ పోలవరం ఎంపీపి సుంకర వెంకట రెడ్డి, జట్పీటీసి కలుం హేమకుమారి,కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ ఉన్నారు.

### వారం - వర్జ్యం

18-2-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
త్రయోదశి సా.06-10; ఉత్తరాషాఢ సా.04-03
వర్జ్యం రా.07-46 ల 09-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ ఖర్చులధికం.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.సాహిత్య సభలకు హాజరు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** కుటుంబ సౌఖ్యం. సంతానాభి వృద్ధి ఆశించినట్లుగా ఉంటుంది.

**తుల:** దేవాలయాలు సందర్శిస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వాహన ప్రాప్తి.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. దేశాంతర ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** తీర్థ యాత్రలు చేస్తారు. పెట్టుబడులు లభిస్తాయి.

**మీనం:** శుభ వార్తలు వింటారు. దేవాలయాలు సందర్శిస్తారు. ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 932886
2nd Prize Rs.7000/- 68660
3rd Prize Rs.3500/-
00413 04924 08268 16220 18746
22839 36177 43912 48233 69110
4th Prize Rs.200/-
1578 1635 2211 2592 6200 6607 6790
8700 9765 9768
5th Prize Rs.100/-
0236 0908 2227 4160 4820 5524 6810
6824 7529 9507
6th Prize Rs.50/-
0064 1361 3012 4377 6571 7850 9346
0303 1407 3079 4561 6678 7929 9369
0385 1645 3085 4791 6706 8324 9473
0494 1691 3177 4831 6814 8509 9523
0765 1879 3225 4922 6843 8587 9540
0800 2170 3351 5105 6887 8776 9624
1055 2286 3389 5152 6907 8834 9713
1057 2310 3528 5242 6991 8848 9755
1086 2319 3540 5369 7146 8873 9757
1130 2382 3691 5388 7191 8930 9945
1131 2702 4086 5433 7260 8935
1198 2761 4125 5625 7302 8953
1214 2863 4128 6251 7447 8963
1242 2946 4199 6265 7551 8995
1266 2995 4245 6492 7616 9119

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 149234
2nd Prize Rs.7000/- 52323
3rd Prize Rs.3500/-
00654 04161 36761 45925 74810
79510 81220 94521 95747 96625
4th Prize Rs.200/-
0628 2043 3007 3433 4384 6043 6993
8394 8435 9196
5th Prize Rs.100/-
2410 2431 2917 2988 4626 6241 8247
8290 8641 9746
6th Prize Rs.50/-
0067 2485 4148 5666 7319 8194 9308
0226 2547 4188 5955 7546 8223 9390
0257 2560 4229 6009 7591 8261 9467
0339 2844 4304 6132 7598 8322 9826
0487 2932 4550 6299 7764 8323 9827
0763 3078 4552 6536 7781 8428 9849
1351 3159 4590 6597 7858 8509 9880
1525 3168 5081 6657 7923 8644 9895
1590 3232 5398 6687 8023 8653 9930
1606 3275 5405 6694 8037 8730 9966
1830 3461 5482 6730 8039 8955
1842 3579 5532 6737 8119 8988
2060 3827 5570 6793 8121 9106
2099 3989 5597 6998 8152 9244
2197 4066 5599 7299 8178 9267

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 235169
2nd Prize Rs.7000/- 84383
3rd Prize Rs.3500/-
18955 21618 22441 28784 38266
72228 87481 90009 97711 97813
4th Prize Rs.200/-
0607 3327 4290 4873 5628 6203 6428
8060 8556 8650
5th Prize Rs.100/-
0445 1304 3716 6636 6787 7179 9388
9502 9530 9686
6th Prize Rs.50/-
0002 1704 3014 4277 5542 6448 8570
0063 1805 3289 4375 5585 6628 8819
0202 1925 3373 4522 5729 6664 9132
0395 1991 3428 4529 5785 6734 9157
0773 2045 3526 4576 5844 6992 9411
0791 2148 3561 4579 5934 7386 9461
0792 2219 3724 4803 5981 7497 9508
0830 2300 3732 4820 5995 7650 9635
0897 2403 3866 4890 6023 7791 9740
1054 2533 3910 4976 6062 7872 9997
1371 2557 3925 5146 6133 8026
1376 2600 3973 5308 6147 8054
1538 2687 4062 5393 6148 8321
1541 2746 4114 5412 6257 8353
1632 2894 4226 5476 6437 8409

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 462537
2nd Prize Rs.7000/- 38181
3rd Prize Rs.3500/-
07332 21311 24545 24850 26160
33236 35710 45504 76212 83176
4th Prize Rs.200/-
1368 1561 3201 3345 3436 4690 5315
5558 8036 9269
5th Prize Rs.100/-
1635 5090 5188 6153 6593 7010 7686
8035 8660 9007
6th Prize Rs.50/-
0091 1806 3412 4932 5951 7415 8883
0132 1831 3661 4942 6161 7427 8962
0462 1873 3695 4950 6171 7706 9017
0549 2023 3710 5004 6222 7717 9219
0627 2174 3846 5053 6314 7863 9273
0673 2202 3861 5116 6448 8040 9526
0744 2301 3865 5203 6471 8084 9581
0975 2377 4142 5219 6493 8170 9603
0990 2469 4154 5222 6561 8280 9665
1047 2471 4272 5224 6888 8476 9822
1153 2832 4280 5435 6891 8536
1383 2970 4613 5557 7013 8613
1491 3047 4688 5837 7126 8731
1546 3134 4703 5875 7193 8734
1791 3223 4727 5884 7259 8817

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 546283
2nd Prize Rs.7000/- 01365
3rd Prize Rs.3500/-
03294 11511 30031 36307 38443
48709 66069 67516 92336 98912
4th Prize Rs.200/-
1180 1456 1464 5298 6215 8098 8677
9119 9655 9853
5th Prize Rs.100/-
1833 3627 5018 5205 6101 6652 7429
7655 7965 8335
6th Prize Rs.50/-
0268 1976 3124 4357 5833 7481 9103
0377 1996 3347 4410 5872 7694 9205
0784 2037 3443 4449 6160 7732 9287
1021 2142 3446 4489 6212 7801 9350
1032 2154 3497 4492 6507 7893 9519
1037 2246 3548 4726 6820 7923 9621
1082 2287 3925 4738 6848 7944 9730
1101 2295 3977 4780 6855 8170 9819
1357 2296 3993 4881 6947 8233 9903
1528 2343 4037 4955 7120 8464 9953
1545 2592 4154 5127 7145 8647
1738 2619 4165 5135 7315 8794
1775 2673 4170 5204 7345 8814
1902 2961 4203 5525 7400 8957
1937 2982 4302 5748 7421 9044

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 612954
2nd Prize Rs.7000/- 42091
3rd Prize Rs.3500/-
09798 14367 22522 33695 59894
68231 78425 90200 92790 96975
4th Prize Rs.200/-
1492 5511 5674 6481 6541 7675 8736
8779 8857 9802
5th Prize Rs.100/-
0649 1811 2442 3100 4172 5772 6393
7314 7391 9590
6th Prize Rs.50/-
0033 1307 2681 4621 5699 7182 8725
0091 1371 2712 4640 5741 7188 8782
0381 1394 2851 4650 5749 7232 9050
0409 1443 3044 4894 5824 7242 9208
0678 1541 3066 5015 6032 7304 9248
0700 1627 3324 5123 6122 7482 9427
0738 2004 3342 5158 6236 7608 9581
0789 2011 3473 5182 6288 7613 9608
0869 2034 3528 5270 6419 7627 9656
0957 2119 3795 5362 6470 7819 9701
0976 2267 3812 5482 6600 7847
0995 2309 3969 5530 6614 8329
1032 2401 4095 5536 6750 8407
1120 2536 4287 5596 6984 8446
1164 2671 4517 5622 6995 8514

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 853503
2nd Prize Rs.7000/- 74344
3rd Prize Rs.3500/-
00231 07298 07911 28327 37060
47749 49003 50646 75251 88835
4th Prize Rs.200/-
0154 2212 3595 3782 3921 3924 4359
5006 9611 9660
5th Prize Rs.100/-
1461 2672 2888 4401 4899 5043 6875
8264 8721 9940
6th Prize Rs.50/-
0019 1333 2384 4148 5681 7137 9247
0030 1524 2406 4233 5708 7188 9250
0138 1537 2689 4629 5773 7204 9397
0263 1589 2974 4776 5781 7351 9488
0326 1652 3146 4835 5882 7389 9528
0377 1654 3547 4959 6078 7592 9555
0399 1753 3579 4965 6164 7608 9704
0421 1803 3627 4990 6267 8040 9733
0522 1852 3925 5042 6273 8235 9752
0600 2131 3927 5087 6277 8338 9943
0654 2261 3938 5168 6334 8387
0713 2309 3965 5193 6447 8434
1061 2323 4106 5287 6636 8589
1101 2374 4110 5347 6722 8640
1285 2383 4126 5543 6804 8735

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 551250
2nd Prize Rs.7000/- 26480
3rd Prize Rs.3500/-
07898 26286 31547 31727 61067
64132 64279 64354 68998 76262
4th Prize Rs.200/-
0983 1453 2366 2781 4242 4328 5524
6114 6910 7799
5th Prize Rs.100/-
0649 1217 1686 2823 3276 5670 7185
7464 7525 8001
6th Prize Rs.50/-
0037 2585 3843 4740 5606 6695 8898
0327 2591 4044 4741 5608 6756 9198
0345 2689 4053 4832 5650 6790 9381
0534 2721 4177 4922 5660 6852 9598
0721 2790 4333 4991 5785 7127 9605
0823 2940 4355 5013 5850 7164 9622
0851 3053 4364 5019 5888 7368 9715
1152 3205 4387 5062 5931 7433 9763
1183 3243 4459 5099 5958 7601 9940
1288 3383 4548 5130 6089 7825 9995
1768 3467 4640 5177 6247 8288
1884 3519 4677 5358 6337 8316
2204 3702 4702 5423 6357 8521
2434 3782 4727 5490 6503 8807
2528 3821 4728 5536 6674 8877

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 937740
2nd Prize Rs.7000/- 27597
3rd Prize Rs.3500/-
03967 09418 16773 18316 20510
25077 69503 75640 79535 81287
4th Prize Rs.200/-
0559 1378 1612 2900 3778 4315 7807
9060 9207 9393
5th Prize Rs.100/-
1262 1477 2221 2479 4449 4945 5041
6243 7953 8157
6th Prize Rs.50/-
0286 1664 3523 5280 6109 7793 8912
0511 1792 3653 5312 6284 7809 8913
0525 1811 3750 5323 6555 8092 8948
0560 1844 4109 5339 6623 8118 8956
0804 1852 4168 5355 7105 8158 9104
0806 1958 4284 5389 7130 8253 9226
1051 2183 4311 5526 7302 8278 9515
1072 2200 4695 5531 7359 8289 9683
1103 2257 4714 5611 7490 8386 9810
1149 2397 4745 5805 7590 8463 9821
1226 2663 4899 5858 7608 8483
1229 3006 5007 5862 7638 8590
1335 3030 5008 6041 7669 8709
1486 3198 5024 6052 7672 8732
1598 3448 5222 6104 7776 8769

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 734645
2nd Prize Rs.7000/- 64318
3rd Prize Rs.3500/-
22632 49946 52669 72301 79041
88347 92398 96167 98453 98630
4th Prize Rs.200/-
1026 1229 1973 2847 5255 7126 7548
7703 7750 8923
5th Prize Rs.100/-
1371 1544 2686 3430 3997 5622 5664
6179 6382 6535
6th Prize Rs.50/-
0043 1744 3203 5041 6515 7925 9228
0129 1811 3222 5198 6520 8057 9275
0188 2088 3290 5233 6608 8161 9290
0443 2116 3502 5352 6625 8214 9341
0484 2152 3731 5610 6641 8386 9389
0597 2205 3758 5628 6875 8430 9484
0756 2361 3764 5779 6941 8514 9516
0885 2579 3805 5914 7234 8542 9583
0956 2918 3907 5933 7271 8584 9637
1106 2978 4057 6206 7458 8718 9692
1304 2985 4140 6328 7464 8734
1361 3063 4285 6384 7488 8786
1378 3079 4340 6442 7602 8897
1695 3112 4431 6480 7715 9011
1743 3168 4888 6505 7894 9124

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 546778
2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-
13898 13974 24850 35345 46513
57189 68770 79671 81434 92505
4th Prize Rs.200/-
0561 0806 1048 1817 2987 3321 4320
5055 6398 9573
5th Prize Rs.100/-
0610 1350 4679 5970 6281 7235 7884
8932 9353 9664
6th Prize Rs.50/-
0237 1789 2886 4610 5731 7188 8609
0382 1807 2958 4707 5993 7264 8754
0459 1865 3015 4773 6040 7374 8842
0527 2061 3041 4810 6169 7382 8931
0570 2166 3128 5012 6190 7479 9371
0618 2242 3182 5129 6266 7563 9424
0790 2399 3260 5194 6355 7716 9452
0809 2410 3583 5238 6392 7777 9521
0822 2503 3613 5487 6499 7802 9956
0962 2516 3914 5529 6606 7843 9967
1106 2542 4084 5559 6667 7909
1161 2576 4176 5614 6748 7976
1488 2739 4348 5620 6848 8111
1508 2769 4416 5706 7090 8273
1530 2802 4490 5709 7180 8444

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 389453
2nd Prize Rs.7000/- 34901
3rd Prize Rs.3500/-
12377 23438 34558 45679 56796
67548 78345 78955 89891 91619
4th Prize Rs.200/-
0138 0587 3161 3169 4424 5345 7513
8085 9141 9440
5th Prize Rs.100/-
2904 2937 3593 3851 4175 4423 5636
6894 7560 7981
6th Prize Rs.50/-
0050 1723 3131 4184 5720 6566 8443
0347 1826 3134 4275 5724 6588 8764
0467 1861 3255 4327 5785 6847 8836
0534 1910 3266 4333 5818 7102 8889
0667 1991 3274 4405 5887 7169 9097
0732 2238 3447 4626 6043 7375 9329
0838 2281 3620 4664 6077 7457 9463
0862 2319 3721 4950 6162 7643 9467
0969 2441 3830 5021 6176 7823 9823
1132 2494 3881 5028 6180 7886 9939
1146 2698 4049 5209 6278 7941
1155 2726 4074 5271 6290 8088
1339 2763 4116 5454 6503 8336
1374 2794 4165 5547 6512 8375
1427 3113 4182 5567 6515 8386



టిటిడి శైవ ఆలయం కపిల తీర్థంలో

# నేడు మహాశివరాత్రి వేడుకలు

## అర్ధరాత్రి వరకు సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు

**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వర ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం మాఘమాసం ఏకాదశి ఘడియల్లో 'మహాశివరాత్రి' పర్వదినం వేడుకగా జరగనుంది. మహాశివరాత్రి పర్వదినంతో శనివారం తిరుమలకు వచ్చిన భక్తులేగాక తిరుపతి నగరం పరి సరాల్లోని భక్తులు విశేషంగా తరలివచ్చేఅవకాశం ఉన్నందున ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్ళు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజామున 2.30గంటల నుంచి 4.30గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8గంటలకు రథోత్స వం(భోగితేరు), ఉదయం 10.30గంటలకు స్నపనతిరుమంజనం, సాయంత్రం 6గంటల నుండి 8గంటలవరకు విశేషమైన నందివాహనసేవ జరగనున్నాయి. ఉదయం 5.30 గంటల నుండి మధ్యాహ్నం 2గంటలవరకు, తిరిగి సాయంత్రం4.30గంటల నుండి రాత్రి 12గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. 19వతేదీ ఆదివారం తెల్లవారుజామున 12గంటల నుంచి 4గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తారు.

తిరుపతిలోని కపిలేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం ఉదయం 9గంటల నుంచి అర్ధరాత్రి వరకు నిరంతరాయంగా హరికథ, భక్తిసంగీతం, హరికథాకార్యక్రమాలు,శివపురాణం ప్రవచనం, సంగీత నృత్య కార్యక్ర మాలు జరుగుతాయి. అర్ధరాత్రి 12.30గంటల వరకు శివోహం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కపిలతీర్థంకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా, తగిన దర్శనం ఏర్పాట్లు, అన్నప్రసాదాలు పంపిణీ తదితర వాటిపై ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు పర్యవేక్షించారు.




శుక్రవారం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎపి బిఆర్ఎస్ నేతలతో కలిసి కేక్‌కట్ చేస్తున్న తోట చంద్రశేఖర్ తదితరులు

# అద్భుత పాలనతో దేశాన్ని ఆలోచింపజేస్తున్న కెసిఆర్

## తెలంగాణ అభివృద్ధి విధానాల్ని ఎపిలో విస్తృతంగా ప్రచారం చేస్తాం

### ఎపి బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** భారత రాష్ట్రసమితి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకల్ని ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఏపి బిఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు హైదరాబాద్‌లో కోలాహలంగా జరిగింది. బర్త్‌డే సంబరాల్లో భాగంగా భారీ కేక్‌ను కటింగ్ చేశారు. తోట చంద్రశేఖర్‌తోపాటు ఏపీ బిఆర్ఎస్ నేతలు, టీజే ప్రకాశ్, రమేష్‌నాయుడు, నవుడు వెంకటరమణ, తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గంధం రాములు, తెలంగాణ సాయిఅండ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం నందగిరి హిల్స్ పార్క్‌వద్ద గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటారు. అద్భుత పాలనతో దేశాన్ని ఆలోచిం పజేస్తున్న అనితర సాధ్యుడు కెసిఆర్ అని చంద్రశేఖర్ కొనియాడారు. సామాజిక ప్రయోజనాన్ని అభివృద్ధిని మేళవించడం వల్లనే తెలంగాణ అభివృద్ధి నమూనా దేశానికే అదర్శ ప్రాయంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ అభివృద్ధి విధానాల్ని ఏపీలో విస్తృతంగా ప్రచారం చేస్తామని ప్రజామద్దతు కూడగడ తామని చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు.

ఈసందర్భంగా తోట అభిమానులు, బిఆర్ఎస్ కార్యకర్తలు నందగిరి హిల్స్ నుంచి చిరంజీవి బ్లడ్ బ్యాంకువరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చంద్రశేఖర్‌తో సహా సుమారు 200మంది రక్తదానం చేశారు. ఈసందర్భంగా దేశ్‌కినేత కెసిఆర్ అంటూ నినాదాలు హోరెత్తించారు.

దేశంలో బిఆర్ఎస్ సర్కారు రావడం ఖాయమని..ఏపీలోనూ బిఆర్ఎస్ జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ అందించిన సంకల్పస్ఫూర్తి, లక్ష్యశుద్ధితో ఏపీలో అడుగులు వేస్తామని ఆయన వెల్లడించారు. అతిత్వరలోనే ఏపీలో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు చంద్రశేఖర్ ప్రకటించారు.

# వైఎస్సార్సీలోకి టిడిపి మాజీ ఎంఎల్ఎ జయమంగళ

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** కైకలూరు మాజీ ఎంఎల్ఎ, టీడీపీ నేత జయమంగళ వెంకటరమణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం జగన్ కార్యాలయంలో ఆయన సమక్షంలో జయమంగళ వెంకట రమణ అధికారపార్టీలో చేరారు.ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్‌మాటలకన్నా కార్యచరణే కీలకమనే రీతిలో గత మూడేళ్ళకుపైగా సీఎం జగన్‌ను గమనించి.ఆయన పార్టీ వైపుకు ఆకర్షితుడైనట్లు జయమంగళ వెంకటరమణ తెలిపారు.ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల్లో తాను కుడా బాధ్యతయుతమైన కార్యకర్త భాగస్వామ్యం పంచుకుంటానని సీఎం జగన్‌కు జయమంగళ వెంకట రమణ తెలిపారు.ఆయన కొంత కాలం నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవలే సీఎం జగన్‌ను ఆయన కలుసుకున్నారు.ఈ రోజు ఆయన పార్టీలో అధికారికంగా చేరారు.ఆయన చేరిక పట్ల సంతోషాన్ని సీఎం జగన్ వ్యక్తం చేసారు.తమ పనితీరు చూసి ఆకర్షితులైన జయమంగళ వెంకటరమణ సీఎం జగన్ స్వాగతం పలికారు.ఇది మంచి పరిణామని,అందరు సంఘటితంగా పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరింత ఘనవిజయం సాధించే దిశలో కార్యోన్ముఖులు కావాలని సీఎం జగన్ పేర్కొన్నారు.పార్టీలో ఎవ్వరి ప్రాధాన్యత వారికుంటుందని తెలిపారు.పార్టీ ఘన విజయానికి అందరు కలిసి కృషి చేయాలని కోరారు.మంత్రి కారుమూరు నాగేశ్వరరావు.కైకలూరు శాసనసభ్యుడు దూలం నాగేశ్వరరావు జయమంగళ వెంకటరమణ వైకాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు.



వైఎస్సార్ కాంగ్రెస్‌లో పార్టీలోకి కైకలూరు టీడీపీ మాజీ ఎంఎల్ఎ జయమంగళ వెంకటరమణ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సిఎం జగన్

తామంతా సంఘటితంగా పార్టీ బలోపేతానికి,సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామని దూలం నాగేశ్వరరావు తెలిపారు.జయమంగళ వెంకట రమణ కూడా తాను పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలోనే టీడీపీకి చెందిన పలువురు నాయకులు వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.

# జనసేనలోకి సినీనిర్మాత,దర్శకుడు వాసుదేవ్

## తిరుపతిజిల్లా సత్యవేడులో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానంటూ ప్రకటన



**తిరుపతి,ఫిబ్రవరి17ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగు సినిమా నిర్మాత, దర్శకుడు వాసుదేవ్ జనసేనపార్టీలో చేరారు. శుక్రవారం తిరుపతిలోని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి జనసేన పార్టీ గౌరవ అధ్యక్షుడు కృష్ణయ్య, సామాజికవేత్త డాక్టర్ కరుణానిధి సమక్షంలో జనసేనా కండువావేసుకున్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో కీలకపాత్ర పోషించిన వాసుదేవ్ సత్యవేడు నియోజకవర్గం పరిధిలో జనసేన పార్టీ బలోపేతానికి, పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, కేడర్‌ను కలుపుకుని జనసైనికులను ఉత్తేజపరుస్తానన్నారు.

పార్టీని బలోపేతం చేయడానికి పూర్తిసహకారం అందిస్తానన్నారు. జనసేనలో చేరడంతో తన సొంత ఇంటికి వచ్చినంత ఆనందంగా ఉందని వాసుదేవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ తిరు పతి జిల్లా కార్యదర్శి స్వామినాధన్, నింద్ర మండల అధ్యక్షుడు శివలింగం పాల్గొన్నారు.

# అదానీ వ్యవహారంపై మోడీ జవాబు చెప్పాలి

## అమెరికా బిలియనీర్ జార్జ్ సొరోస్

## సొరోస్ వ్యాఖ్యలు భారత ప్రజాస్వామ్యంపై దాడి: కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:**అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక దేశ రాజకీయాలను కుదిపేస్తున్నవేళ..ప్రధాని మోడీనుద్దేశిస్తూ అమెరికా బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సొరోస్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అదానీ వ్యవహారంలో హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయాల వల్ల భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందని సొరోస్ అన్నారు. అదానీతో తనకున్న స్నేహం వల్ల ఇన్వెస్టర్లకు జరిగిన నష్టంపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని సొరోస్ స్పష్టం చేశారు.



సొరోస్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్మనీలో నిర్వహిస్తున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో 92 యేళ్ల జార్జ్ సొరోస్ గురువారం ప్రసంగించారు. ఆ సందర్భంగా అదానీ వ్యవహారాన్ని ప్రస్తావించిన ఆయన 'మోడీ, అదానీ మధ్య దగ్గరి సంబంధాలున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్ కష్టాల్లో పడింది. దాంతో, మోడీ బలహీనపడేఅవకాశముంది' అన్నారు. అదానీ వ్యవహారం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణను ప్రేరేపి స్తోందని, దానిపై ప్రధాని మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. మోడీపై వచ్చిన ఆరోపణలపై విదేశీమదుపర్లు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల న్నారు. సొరోస్ వ్యాఖ్యలకు స్మృతి ఇరానీ కౌంటరిచ్చారు. 'జార్జ్ సొరోస్ కేవలం ప్రధాని మోడీపైనే కాదు..భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేస్తు న్నారు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను దోచుకున్న ఆయనను ఆ దేశం ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. అలాంటి వ్యక్తి ఇప్పుడు భారత ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే కోరికను బయటపెట్టారు. ఇలాంటివారు ఇతర దేశాల్లో ప్రభుత్వాలను పడగొట్టి,తమకు నచ్చిన వ్యక్తులను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తారు. అందుకోసం బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడ్తారు. గతంలోనూ మన అంతర్గత వ్యవహారాల్లో ఇలాగే విదేశీ శక్తులు జోక్యం చేసుకోగా, వారిని మనం ఓడించాం.ఈసారి కూడా అలాగే చేస్తాం. జార్జ్ సొరోస్‌కు వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఏకమవ్వాలి' అని స్మృతి ఇరానీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్మృతి ఇరానీ ప్రతిపక్షాలనుద్దేశిస్తూ పరోక్ష హెచ్చరిక చేశారు. సొరోస్ వ్యాఖ్యలకు మద్దతిచ్చే రాజకీయ సంస్థలకు ప్రజలే సరైన తీర్పునిస్తారని ఆమె అన్నారు. **ఎవరీ జార్జ్ సొరోస్?:**ప్రపంచంలోని సంపన్నుల్లో ఒకరైన జార్జ్ సొరోస్(92) హంగేరికి చెందిన యూదు జాతీయుడు. 17యేళ్ల వయసులో లండన్‌కు వెళ్లారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఫిలాసఫీచదివారు.లండన్‌కు చెందిన సింగర్ అండ్ ఫ్రైడ్ ల్యాండర్ మర్చంట్‌బ్యాంక్‌లో పనిచేశారు. 1956లో న్యూయార్క్‌కు వెళ్లి యూరోపియన్ సెక్యూరిటీస్‌లో ఎనలిస్ట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఫోర్బ్స్ ప్రకారం బ్రిటీష్‌పౌండ్ విలువను తగ్గించడం ద్వారా ఒకబిలియన్ లాభాన్ని ఆర్జించారు.1992లో ఇది జరిగింది.దాంతో, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను కొల్ల గొట్టిన వ్యక్తిగా గుర్తింపుపొందాడు. బ్లూమ్‌బర్గ్ ప్రకారం సొరోస్ నికర సంపద విలువ 8.5బిలియన్ డాలర్లు. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్‌ను స్థాపించిన సొరోస్ ఆసంస్థ ద్వారా ప్రజాస్వామ్యం, పారదర్శకత, వాక్ స్వేచ్ఛను ప్రోత్సహించే సమూహాలు, వ్యక్తులకు నిధులు అందజేస్తున్నారు. రాజకీయాల్లో చురుగ్గా ఉండే సొరోస్..అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో బరాక్ ఒబామా, హిల్లరీ క్లింటన్, జోబైడెన్‌లకు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు.

# జగన్ అండతోనే రాష్ట్రంలో చెలరేగుతున్న ఇసుక మాఫియా

## నెల్లూరు జిల్లాలో టిడిపి నేత నరేంద్రపై వైసిపి శాండ్ మాఫియా దాడిని ఖండిస్తున్నాం: కింజరాపు అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా బిట్రగుంటలో ఇసుక అక్రమ రవాణాని ప్రశ్నించిన టిడిపి నేత నరేంద్రపై దాడిని తీవ్రంగా ఖండి స్తున్నామని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? రాష్ట్రంలోని సహజ వనరుల్ని వైసీపీనేతలు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు.వైసీపీ నేతలు నెల్లూరుజిల్లాలో రోజు వేలాది లారీల ఇసుక పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తుంటే అధికారులు ఎంచేస్తున్నారు? అని నిలదీశారు.గురువారం నరేంద్ర దాడి జరిగిందని ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదు? మండి పడ్డారు.అధికార పార్టీకే పోలీసులు రక్షణ కల్పిస్తారా? నరేంద్ర ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకొని ఉంటే మరోసారి దాడి జరిగేదా? నిలదీశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తావా అంటూ అర్ధరాత్రి టిడిపి నేతపై వైసీపీ గుండాలు దాడిచేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలాఅమలవుతున్నాయో అర్థం చేసు కోవచ్చన్నారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతిపై ప్రశ్నించిన టిడిపి నేతలు,కార్యకర్తలపై దాడులకు తెగబడి అంతమొందిస్తున్నారని చెప్పారు.వైసీపీ నేతల దాడులు, పోలీసుల అక్రమ కేసులు టిడిపి నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీ యలేవన్నారు. జగన్ అరాచక పాలనపై మా పోరాటం ఆగదన్నారు.

# అదానీ గ్రూప్‌పై జెపిసి దర్యాప్తునకు మోడీ ఎందుకు భయపడుతున్నారు?

## సెబీ, ఆర్‌బిఐ మౌనంతో మదుపర్లకు రూ.10లక్షల కోట్ల నష్టం: కాంగ్రెస్

**జైపూర్, పిబ్రవరి 17:** ఇన్వెస్టర్లను మోసం చేసినట్లు అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో సంయుక్తపార్లమెంటరీ కమిటీ(జెపిసి) ఏర్పాటుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని కాంగ్రెస్ ప్రశ్నించింది. అదానీ గ్రూప్‌ను కాపాడేందుకు ఎవరు ప్రయత్నిస్తున్నారంటూ పరోక్షంగా ప్రధాని మోడీనుద్దేశిస్తూ విమర్శలు గుప్పించింది. అదానీ గ్రూప్ విషయంలో ప్రభుత్వ నియంత్రణ సంస్థలైన సెబీ, ఆర్‌బిఐ మౌనంగా ఉండటంతో చిన్న ఇన్వెస్టర్లు రూ.10.5 లక్షల కోట్ల సంపదను కోల్పోయారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరవ్‌వల్లభ్ పేర్కొన్నారు. అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక జనవరి 24న వెల్లడైన తర్వాత అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనమైన విషయం గమనార్హం. అదానీ గ్రూప్‌పై ఆరోపణల విషయంలో జెపిసి లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తునకు కాంగ్రెస్‌తోపాటు ఇతర ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. తమ పార్టీ అమృత్‌కాల్‌కు వ్యతిరేకం కాదు. మిత్రకాల్‌కు మాత్రమే వ్యతిరేకమని వల్ల భ్ దుయ్యబట్టారు.అదానీ గ్రూప్‌ఏదైనా భారీ ప్రాజెక్ట్ ప్రారంభించినపుడెల్లా ప్రధాని మోడీ విదేశాలకు వెళ్లడం కాకతాళీయమనుకోవాలా?అని వల్లభ్ ప్రశ్నించారు.

# రాష్ట్ర ప్రజలకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మహాశివరాత్రి శుభాకాంక్షలు

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** మహా శివరాత్రి పవిత్ర పర్వదినం సం దర్భంగా రాష్ట్రప్రజలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శివభక్తులకు మహా శివరాత్రి అత్యంత పవిత్రమైన,ముఖ్యమైన ఆధ్యాత్మిక పండుగగా ఈ వేడుకను ఎంతో ఉత్సహంగా,భక్తితో జరుపుకుంటారన్నారు. శివరాత్రి రోజు శివుడిని పూజించడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారన్నారు.ఈ శుభసందర్భంలో మనందరిలో ప్రేమ,ఆప్యాయ, సౌభ్రాతృత్వం యెక్క ఉదాత్తమైన ఆలోచనలను ప్రేరేపిస్తుందని హరిచందన్ తెలిపారు.

## సిఎం జగన్ శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు శివరాత్రి పర్వదినం సందర్శంగా సిఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ప్రీతి పాత్రుడైన బోళాశంకరునికి శివరాత్రి సందర్భంగా భక్తిశ్రద్దలతో పూజలు చేసే వారందరికి శుభంజరగాలని ఆక్షాంక్షించారు.ఈ పర్వదినం అందరికి ఆధ్మాతిక,అలౌకికానందాన్ని పంచి ఇవ్వాలన్నారు.



బహుళ ప్రయోజనాల సంచారవాహనాన్ని ప్రారంభిస్తున్న ఎపి గవర్నర్ బిశ్వభూషణ్

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశలో రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతం: గవర్నర్

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశలో రెడ్‌క్రాస్ సొసైటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం మరింతగా ఉం దని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.వైద్య ఆరోగ్య సేవలకు రెడ్ క్రాస్ సొసైటీ చిరునామా కావాల్సి ఉందన్నారు.ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ శాఖ ఆధ్వ ర్యంలో కెనడియన్ రెడ్‌క్రాస్ సహకారంతో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడేలా రూపొందించిన ప్రత్యేకవాహనాన్ని విజయవాడ రాజ్‌భవన్ వేదికగా గవర్నర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతృత్వాన్ని సద్వినియోగం అవుతుందన్న నమ్మకం కలిగించగలిగితే సమాజంలో వ్యధ్యానులకు కొదవలేదన్నారు. రెడ్‌క్రాస్ ఆ దిశలో అనుసంధానకర్తగా వ్యవహరించాలన్నారు. జిల్లా కలెక్టరు ఢిల్లీరావు మాట్లాడుతూ నిత్య ఈవాహనం ద్వారా 10 యూనిట్లు రక్తాన్ని సమీకరిం చడం జరుగుతుందన్నారు. రక్తదానం, వ్యాక్సినేషన్,అత్యవసర వైద్యసేవలు సం దర్భంలో ఈ వాహనం ఉపయోగపడుతుందన్నారు.గవర్నర్ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్. రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉప కార్య దర్శి నారాయణస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి, దేవేరి

**శ్రీకాళహస్తి ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబుచేసి ఊరేగింపుకు పంపారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరివీధి, బజారువీధిల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఉభయదారులు, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం దఫేదార్లు రాజ హాజరయ్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది. స్వామి అమ్మవార్లను చూడడానికి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# శివయ్య ఆశీస్సులు జగన్‌కు ఎల్ల వేళలా ఉండాలి!

## భోళాశంకరునికి పట్టు వస్త్రాలు అందించిన మంత్రి: పెద్దిరెడ్డి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** పరిపాలనాదక్షుడు,భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు ఎల్ల వేళలో ఉండాలని కోరుకున్నానని రాష్ట్ర విద్యుత్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం స్వామి అమ్మవార్లకు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల్ని సమర్పించిన ఆయన ఎంతో ప్రశాంతంగా మాట్లాడారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల్ని మూడవ సంవత్సరం కూడా అందించిన భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలనను అందిస్తున్నారని వారికి రాష్ట్రానికి ఇంకా అభివృద్ధి చేయటానికి అవసరమైన బలాన్ని ప్రసాదించాలని వేడుకున్నట్లు వివరించారు.

# మరింత విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు

**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:**హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సనాతన హిందూ ధర్మవ్యాప్తికి మరింత విస్తృతంగా ధార్మికకార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకు ధార్మిక కార్యక్రమాలతో వార్షిక క్యాలండర్ రూపొందించే విషయంపై ధార్మిక ప్రాజెక్టుల ఇన్‌ఛార్జిలకు సూచించారు.



మనగుడి, కల్యాణమస్తు, గుడికో గోమాత, అష్టాదశ పురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలు, దాసపదాలు, ఆళ్వార్ల సాహిత్యం, చతుర్వేద హవనాలు అంశాలపై ఈసందర్భంగా ఇఒ సమీక్షించారు. శుక్రవారం టిటిడి పరిపాలన భవనంలో ధార్మికప్రాజెక్టుల కార్యకలాపాలపై ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవితోకలసి ఆయా ప్రాజెక్టుల అధికారులతో సమావేశమయ్యారు. ఆయా ప్రాజెక్టుల ఆధ్వర్యంలో జరుగుతున్న పలుకార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పలు ప్రాజెక్టుల్లో ఫెండింగ్ అంశాలు, నియామకాలు, చెల్లింపులు, కళాకారుల సమస్యలపై వేర్వేరుగా సమీక్షించారు. ఈసమావేశంలో ధార్మిక ప్రాజెక్టుల అధికారి విజయలక్ష్మి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, హెచ్‌డిపిపి ఎఇఒ శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారిణి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# హరహర మహాదేవ.. శంభోశంకరా!

## నేడేశివరాత్రి

## భక్తుల కైవల్యానికి మార్గం

**శ్రీకాళహస్తి ప్రభాతవార్త:** భారతదేశంలోని శైవారామాలు భక్తితో శివ..శివా అంటూ ముక్తిని, మోక్షాన్ని, కైవల్యాన్ని కోరుకొనే శివరాత్రి. దక్షిణభారతదేశంలోని పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కైలాసనాధుడు వీభూధీశుడు అంటారు. అయితే శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడు. ఆది దేవుని రాజసాన్ని నంది వాహనంపై తిలకించి భక్త కోటి పులకించిపోయే పర్వదినం. నాగాలను తలపాగాలుగా చుట్టిశరీరం నుండి నాగాలను ఆభరణాలుగా అలంకరించుకొని కైలాసనాధుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్నుజిగేలు మనే తిరుఆభరణాల్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు ఆలయంలో మహాశివరాత్రి జన జాగరణకు సర్వం సిద్ధం చేశారు. భక్తజనవల్లభుడు శివుడు నంది వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ దేవి సింహావాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం కోసం ఎదురు చూశారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం శివయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరగవచుననే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు.



కన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన స్వామి అమ్మవార్ల దర్శనం

సామాన్య భక్తులకు సైతం సుదర్శన భాగ్యం కల్పించేందుకు మహాలఘుదర్శనాన్ని ఖరారు చేశారు. సాధారణంగా ఈ ఆలయంలో విఐపిలకు అర్థమండప దర్శనం అనుమతించేవారు.కానీ రద్దీ దృష్ట్యాఆ దర్శనాలు కూడా రద్దు చేశారు. చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించారు. ఎక్కడా అడ్డదారి దర్శనాలు లేకుండా క్యూ లైనను ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేశారు. వేకువ జామున నుంచే భక్తులకు దర్శనం కల్పిం చేందుకు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుండి స్థానికంగా వున్న భక్తులు వచ్చినప్పుడు ఒక్కసారిగా లోపలికి అనుమతించకుండా అక్కడక్కడా కంపార్ట్‌మెంట్ల లాగా ఏర్పాటు చేసుకొని తొక్కిసలాట, తోపులాట లేకుండా అనుమతించాలని అధికారులు నిర్ణ యించారు. సాధారణ క్యూలైన్లతో పాటు విఐపి భక్తులకు మరో క్యూ లైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది విఐపిల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌ను అలాగే అర్చకులు సిబ్బంది వాహనాలకు మరో చోట పార్కింగ్ సదుపాయం కల్పించారు. సన్నిధివీది, దిగువ సన్నిధి వీధుల్లో అవకాశం కల్పించారు. సుమారు రెండులక్షల మంది భక్తులు హాజరుకావచ్చునని అంచనాలతో అన్నపూర్ణా నిలయంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. అలాగే భక్తులందరికీ ప్రసాదాలను అందుబాటులో వుంచారు.

**ఏకాదశ రుద్రాభిషేకాలు:** స్వయంభువుగా వెలసిన వాయులింగేశ్వరునికి మహాశివరాత్రిని పురస్కరించుకొని ఏకాదశ రుద్రాభిషేకాలు చేయడం ఇక్కడి ఆలయ సంప్రదాయం. మహాశివరాత్రి పర్వదినాన ఉదయం నుండి రాత్రి వరకు పదికాలాల్లో అభిషేకాలను నిర్వహిస్తారు. 11వ కాలాన్ని లింగోద్భవ అభిషేకంగాను, దీన్నే బ్రహ్మ అభిషేకమని కూడా పిలుస్తారు.

**వీభూధీశునికి వజ్రాల అలంకరణ:** సర్వేశ్వరుడు, విభూధీశుడు పాములనే ఆభరణాలుగా ధరించాడని చెబుతారు. పులిచర్మాన్ని వస్త్రాలుగా ధరించే శివయ్యకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో వజ్రవైఢూర్యాలు, రత్నాలు, మణిమాణిక్యాలు పొదిగిన ఆభరణాలను అలంకరించడం ప్రత్యేకత. స్వామి అమ్మవార్లకు నాడు రాజులు తయారు చేయించిన వెల కట్టలేని ఏడు వారాల నగల్ని అలంకరించనున్నారు. 29 రకాల నగల్ని అలంకరిస్తారని తెలిసింది. ఉత్సవాలు రెండవ రోజు నుంచే రావణాసుర వాహనం పై దివ్య దర్శనమిచ్చిన కైలాసనాధునికి కొన్ని ఆభరణాల్ని అలంకరించటంతో కొత్త అందాల్ని పుణికిపుచ్చుకున్నారన్నట్లు మారింది. మహాశివరాత్రి పర్వదినాన నంది వాహనంపై దర్శనమిచ్చే సర్వేశ్వరునికి రాజులు బహూకరించిన తిరువాభారణాలతో సర్వాంగసుందరంగా అలకరించి భక్తకోటికి దర్శన భాగ్యం కల్పించడం ఆనవాయితీ. వజ్రాలు పొదిగిన సూర్యచంద్రులతో చూడామనిని స్వర్ణబిల్వ పత్ర హారాన్ని పగడపు సర్వర్ణాభరణాన్ని అలంకరించడం గమనించదగ్గ విషయం. ఇంతటి విశేషమైన దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన ముక్కంటిని నంది వాహనంపై దర్శనం చేసుకొని ముక్తిని పొందడం ఎంతైనా ముదావహం.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి!

'యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే జాతి అభివృద్ధికి బాటలంటూ' ఉపన్యాసాలిస్తూ లక్షలాది కోట్లరూపాయలు దేశవ్యాప్తంగా యువజనసంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా వెచ్చించినా, ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి యువజన సంక్షేమం కోసం పురోభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లే చెబుతున్నారు. పథకాల మీద పథకాలు పెడుతున్నారు. ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో,పట్టణాల్లో ఉన్న యువజనుల పరిస్థితిఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. ముఖ్యంగాకొవిడ్ మహమ్మారి బీభత్సం సృష్టించిన తర్వాత పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయి. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక కోట్లాది మంది యువకులు పడుతున్నఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది, ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపనఉంది. అయినా ఏ ఆధారంలేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము ఇక్కడ చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంతప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో మనదేశమే అగ్రస్థానంలో ఉంది. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. యువజనుల అభ్యున్నతికోసం ఇటు రాష్ట్రప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాల ద్వారా, సంస్థల ద్వారా లెక్కకు మించిన నిధులు వెచ్చిస్తున్నారు. తమ ప్రభుత్వాలు యువజనుల సంక్షేమంకోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నది, రంగురంగుల పుస్తకాలతో ఆకర్షణీయంగా ముద్రించి పంపిణీ చేస్తున్నారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యతయువజనుల భుజస్కంధాలపై ఉన్నదని, సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్పులకు, జాతివికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులనే వాస్తవాన్ని పెద్దలు విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఇంత పెద్దఎత్తున పథకాలు ప్రకటించి ఇన్ని కోట్లు ఖర్చుపెడుతూ యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువకుల్లో ఇంత నిరుత్సాహం, నిరాశనిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానాలు రాకతప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటునగరాల్లోని యువత కుల,మత, వర్గ, బేధాలు అన్నదిలేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోకాక వాస్తవాల్లోకి వెళ్లితే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. మనదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా కూడా యువత నిరాశానిస్పృహల్లోనే మునిగితేలుతున్నది. ప్రపంచ జనాభా గత యేడాది నవంబరు 15నాటికి ఎనిమిదివందల కోట్లకు చేరుకున్నది. అందులో 120 కోట్లు15-24యేళ్ల వయోవర్గానికి చెందినవారే. 2020-22 యువజనాభా అత్యధికంగా ఉన్నదేశాల్లో 66శాతంతో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో చైనా, ఇండోనేషియా, అమెరికా, పాకిస్థాన్, తదితర దేశాలు నిలుస్తున్నాయి. భారత్ జనాభాలో 80 కోట్ల మందికిపైగా 35యేళ్లలోపు వారే. భారత్ త్వరలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా రికార్డు కెక్కబోతున్నది. అంతేకాదు 2030 నాటికి ప్రపంచంలో అత్యధిక యువ జనాభాకలిగిన దేశంగా భారత్ నిలువబోతున్నది. ప్రపంచ యువజన నివేదిక (డబ్ల్యువైఆర్) విశ్వవ్యాప్తంగా యువజనాభా అభ్యుదయానికి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించికొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసింది. ప్రపంచంలోని వంద దేశాల్లో 2022లో నిరుద్యోగిత రేటు 7.11శాతం, దక్షిణాఫ్రికాలో అత్యధికంగా 34.63 శాతం నిరుద్యోగిత నమోదు అయింది. ప్రపంచంలోనే అతి తక్కువగా థాయిలాండ్‌లో కేవలం ఒకశాతమేనిరుద్యోగిత ఉంది. ఉపాధి, ఉద్యోగ భద్రత లేకపోవడం, సాంకేతికపర మైన అంతరాలు, నైపుణ్యలేమి, మహిళా, పురుష అసమానతలు వంటి ఎన్నో సమస్యలు యువజనాన్ని అడుగడుగున పట్టిపీడిస్తున్నది. భారత్‌లో నిరాశానిస్పృహలకులోనైన యువజనులు ఆత్మహత్యలకు కూడా వెనుకా డడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసంపెంచాలి. స్వశక్తితో రాణించేలా ప్రోత్సహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాల్లో త్రికరణశుద్ధిగా వ్యవహరిస్తే ఆశించిన లక్ష్యం కొంతమేరకైనా సాధించే అవకాశాలుంటాయి.

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టిమనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకేఒక సూత్రం ఉంది. ప్రపంచంలో పనికిమాలిన వాళ్లంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి.



జోనథన్ స్విఫ్ట్

## ప్రజావాక్కు

### రాష్ట్ర గవర్నర్ కట్టడి చేయాలి!

ప్రభుత్వ పాలనలో, విధానాలలో రాజకీయ సలహాదారు సజ్జల గారు నేరుగా జోక్యం చేసుకోవడమే కాకుండా ముఖ్యమంత్రి, మంత్రుల ప్రకటనలకు భిన్నంగా పత్రికా సమావేశాలు పెట్టి మరీ ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో అసలు రాజ్యాంగబద్ధ పాలనసాగడం లేదని స్పష్టమవుతుంది. న్యాయస్థానం తీర్పులుకూడా బేఖాతరుచేస్తున్నారు. పాలకుల్లో జవాబుదారీతనం లేకుండాపోయింది. ఈ నేపథ్యంలో గవర్నర్ తగు దిద్దుబాటుచర్యలు తీసుకోవాలి. లేకుంటే వ్యవస్థల ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది. పరిధిదాటిమాట్లాడుతున్న సలహాదారు సజ్జల రాజ్యాంగేతర శక్తిగా మారారు. గవర్నర్ తక్షణం వారిని ప్రభుత్వ సలహాదారు పదవి నుంచి తొలగించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎందుకీ సమావేశాలు!

దేశంలో జరుగుతున్న స్కాంలు, పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇంకా మరికొన్ని సమస్యల గురించి ప్రతిపక్షాల వారు ప్రశ్నిస్తుంటే వారికి సమాధానం చెప్పలేక అనవసర విషయాలు, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడనివి ఏనాడో గతంలో పాలకులు వారు చేసిన తప్పిదాలను సభ ముందుకు తెస్తూ లోక్‌సభ సమావేశాలను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు లోక్‌సభ ఎందుకో, అది ఎవరి కోసం పనిచేస్తుందో అందులో హర్చునే ఎమ్మెల్యేలతోపాటు ప్రధానమంత్రికి కూడాతెలియనట్టుగా జరుగుతున్నాయి లోక్‌సభ సమావేశాలు.

-మిథునం, హైదరాబాద్

### ఎవరిని మభ్యపెడుతున్నారు?

రాజధాని కాకపోతే విశాఖను రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అంటున్నారు. మరి మూడు రాజధానులతీర్మానాన్నిఎందుకు ఉపసంహరించుకున్నారు? అందుకు మంత్రిగా ధర్మాన కూడా బాధ్యులే కదా? అభివృద్ధి చేసిన హైదరాబాద్ వదులుకున్నాం అన్ని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అది మీనిర్వాకం కాదా? సుదీర్ఘ కాలం మంత్రిగా ఉండి మీరు శ్రీకాకుళం జిల్లాకు ఒక పరిశ్రమనైనా ఎందుకు తీసుకు రాలేకపోతున్నారు? విశాఖ రాజధానిఅయితే నరసన్నపేటకుఒరిగేదేముంది? కర్నూలు న్యాయరాజధాని అనికర్నూలు ప్రజలను రెచ్చగొట్టి అభాసుపాలయ్యారు! ఇలాంటి దివాలాకోరు ఆలోచనలతో ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే భంగపాటు తప్పదు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### రాళ్ల సీమగా మారుతున్న రాయలసీమ

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధిలేక గ్రామాలకుగ్రామాలు వలసపోతున్నాయని గతఇరవై సంవత్సరాలుగా కథనాలువస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతిబీరకాయ చందంగా మారింది. గత వర్షాకాలంలో కృష్ణానదివరద నీటితోపాటు పెన్నావరద నీరు కూడా సముద్రంపాలు అవుతోందన్న సత్యం కలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటి కాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడమే అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించడమే విషాదం. వేలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడు దశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు. సకాలంలో చర్యలు తీసుకొని ఉంటే రెండేళ్లకొక సారైనా క్షామపీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### అమెరికాలో కాల్పులు సరికావు

ఇటీవలకాలంలో అమెరికా దేశంలో గన్ కల్చర్ ఎక్కువైపోయింది. విచ్చలవిడిగా కాల్పులు జరిపి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వారిలో భారతీయులు కూడా ఉంటున్నారు. ఎంతో మంది భారతీయులు ఎన్ఆర్ఐలుగా అమెరికాలో స్థిరపడ్డారు. ఉద్యోగ రీత్యా, వ్యాపార రీత్యా మన దేశీయులు అమెరికా వెళ్లి వస్తుంటారు. వారికి అమెరికా రక్షణ కల్పించాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకొనే అమెరికా తమ దేశంలో శాంతిభద్రతల మాటేమిటి. ఇకనైనా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలనలో లొసుగులు సవరించుకొని వారి దేశ ప్రజలకే కాక మన భారతీయులకు రక్షణ కల్పించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### గెజిటెడ్ సంతకాలు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక కోసం దరఖాస్తులు చేసుకునే ప్రజలు గెజిటెడ్ అధికారుల సంతకాల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిపోతున్నారు. గెజిటెడ్ నిబంధనలను సవరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

# సంస్కరణలతో సంక్షోభమా! సంక్షేమమా?

**ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు? తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది. పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు.**

దామెర్ల సాయిబాబ

'కొండుగు గుణం పెళ్లి తర్వాత, భర్త గుణం భార్య అనారోగ్యం తర్వాత, భార్య గుణం భర్త పేదరికంలో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే నాయకుల గుణం అధికారంలో ఉన్నప్పుడు తెలుస్తుందంటారు. సమాజమైనా, వ్యవస్థయినా, దేశమైనా ప్రజారంజకంగా పురోగమించాలంటే సమర్థమైన నాయకత్వం అవసరమనేది నిర్వివాదం. ఎన్ని వనరులున్నా, మరెంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా వాటిని ప్రజావసరాలకు త్రికరణ శుద్ధిగా రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దేసామర్థ్యం ఉన్న నాయకత్వం లభిస్తేనే అభ్యున్నతికి బాటలుపడతాయి. బిజెపినేత, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీపై దేశవ్యాప్తంగా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అందుకే ఆయనకు, ఆయన పార్టీకి వరుసగా రెండుసార్లు పట్టంకట్టారు. ఇక భారత్‌లో తిరుగులేని నాయకుడిగా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకుంటారని అందరూ ఊహించారు. కానీ ఎందుకోఏమో రానురాను పరిస్థితులు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఆయన ప్రభుత్వ నిర్ణయాలు ఒక్కొక్కటి వికటిస్తున్నాయి. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు, మరొకపక్క జిఎస్టీ, పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అసలు ఆ పెద్దనోట్ల రద్దు ఎవరికి ఏమేరకు మేలు చేశాయేమోకానీ సన్న, మధ్యతరగతి ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఆ ప్రభావంతో సామాన్యులు పడిన ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయని చెప్పొచ్చు. బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం తగ్గిపోయిందనే చెప్పొచ్చు. బ్యాంకుల్లో దాచుకుంటే అవసరానికి అందుతాయనే నమ్మకం సన్నగిల్లిపోతున్నది. అందుకే బ్యాంకుల్లో నుంచి డ్రా అవుతున్న డబ్బు తిరిగి బ్యాంకులకు చేరుకోవడం లేదు. పాలకులు ఏ కార్యక్రమం, పథకాలు, సంస్కరణలు చేపట్టినా అవి ఏమేరకు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడతాయి? అమలులో ఉన్న సాధకబాధకాలు ముందుగా అధ్యయనం చేసి అడుగు ముందుకు వేయాలి. కానీ అలాకాకుండా ఎసి రూమ్‌ల్లో కూర్చుని కొందరి ఆలోచనలకు అనుగుణంగా ముందు, వెనుక పరిస్థితులు క్షేత్రస్థాయిలోని వాస్తవాలు అంచనావేయకుండా చేపడితే ఫలితాలు దారుణంగా ఉంటాయి. వ్యవసాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఐదేళ్లు దాటిపోయాయి. రెట్టింపు ఆదాయం సంగతి దేవుడెరుగు. నష్టాలు రెట్టింపు అయ్యాయి. వ్యవసాయానికి సంబంధించి ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఒకటేమిటి కూలీల రేట్లతోసహా అన్ని పెరిగిపోయాయి. అందుకు అనుగుణంగా ఉత్పత్తులకు ధరలు పెరగలేదు. పెట్రోల్, డీజిల్ ప్రభావం ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా మోడీ ప్రభుత్వంపై చూపక తప్పదు. ఇదేదో ఎసివాహనాల్లో తిరిగేవారికి సంబంధించింది అనుకుంటే పొరపాటే. అసలు వాస్తవంగా ఈ ధరలు ఎంత పెరిగినా, డబ్బును ఎలా ఖర్చు పెట్టాలనే ఆలోచించే నల్లధనస్వాములకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. బీదాబిక్కి, మధ్యతరగతి ప్రజలే ఇబ్బందిపడుతున్నారనేది పాలకులకు తెలియందికాదు. ధరల పెంపుతో నిత్యావసర వస్తువులు అదుపు లేకుండా పెరిగిపోయాయి. మరొకపక్క ప్రజారవాణా సంస్థల పరిస్థితి అయోమయంగా తయారవుతున్నది. ఇప్పటికే వందలాది కోట్ల రూపాయలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ, తెలంగాణ రోడ్డురవాణాసంస్థల పరిస్థితి దారుణంగా తయారైంది. ఆ లోటును పూడ్చుకునేందుకు కొంతమేరకు చార్జీలు పెంచారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా మళ్లీ ఇప్పట్లో పెంచేందుకు ఏ ప్రభుత్వాలు ధైర్యం చేయలేవు. దీంతో నష్టాలు మరింత పెంచుకోవడం తప్ప మరోమార్గం కన్పించడం లేదు. నష్టాలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ప్రైవేట్ రవాణావ్యవస్థపై కూడా తీవ్రంగాపడింది. ప్రైవేట్ సంస్థలు రేట్లను ఇష్టానుసారంగా పెంచుకున్నారు. డిమాండ్‌ను బట్టి ప్రయాణికులరద్దీని బట్టి ఒకటికి రెండురెట్లు పెంచుతున్నారు. ఇప్పటికే బెంగళూరు, షిర్డి, ముంబాయి తదితర దూరప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ బస్సు చార్జీలు విపరీతంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. వ్యవసాయరంగంపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. ఒకపక్క యాంత్రీకరణకు ప్రోత్సాహం ఇస్తూ మరొకపక్క రేట్లు

## ఒక్క మాట

పెంచడం ఈ ప్రభావం రైతులపైపడుతున్నది. గతంలో ట్రాక్టర్‌తో దుక్కిదున్నేందుకు గంటకు ఆరేడువందల రూపాయలు తీసుకుంటుండగా ఇప్పుడది ఒక్కసారిగా వెయ్యి, పన్నెండువందలకు పెరిగింది. అయినా గిట్టుబాటు కావడంలేదని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు. అంత చెల్లించి సాగు చేస్తే పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. చాలా ప్రాంతాల్లో అటు రైతులు, ట్రాక్టర్ల ఓనర్ల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. ఇక కూరగాయల రైతులపరిస్థితి ఇందుకు విరుద్ధంగాలేదు. ముఖ్యంగా రవాణా విషయంలో ఖర్చులు పెరిగిపోయాయి. రవాణా ఖర్చులు కూడావెళ్లడంలేదని ప్రస్తుతం టమోటా రైతులు వాపోతున్నారు. మొన్నటివరకు కిలో అరవై, డెబ్బై రూపాయలు ఉన్న టామోటాలు నేడు ఇరవై రూపాయలకు పడిపోయాయి. మరొకపక్క నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరగడంతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపు ఇలా అన్ని రంగాలపై ప్రభావం చూపుతూ బీదాబిక్కి జీవితాలనే కాదు సామాన్యులను సైతం మరింత దుర్భరానికి గురి చేస్తున్నాయి. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోపెట్టే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. డీజిల్, పెట్రోల్‌ధరల పెంపునకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడిసరుకు (క్రూడాయిల్) ధరలే కారణమని చెప్తున్నా అంతర్జాతీయంగా తగ్గుతున్నా ఇక్కడ తగ్గకపోవడం ఏమిటనేది సామాన్యులకు అర్థంకాని విషయం. పాలకులు చేపడుతున్న పథకాలు ఆచరణలో లక్ష్యానికి అంత చేరువకాలేక పోతున్నాయి. కొవిడ్ వల్ల కష్టాలపాలైన పేదలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం 2020 ఏప్రిల్‌లో 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. జాతీయ ఆహార భద్రతాచట్టం కింద లబ్ధిదారులకు ప్రతినెలా సబ్సిడీధరపై అందించే ఆహారధాన్యాలకు అదనంగా ఐదుకిలోల ఉచిత బియ్యం కానీ గోధుమలు కానీ అందిస్తున్నారు. మొత్తం ఎనభై కోట్ల మంది లబ్ధిదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహారభద్రత పథకంగా ప్రశంసలు పొందింది. గడువును పొడిగించుకుంటూ వస్తున్నారు. ఈ పథకం అర్థాకలితో అల్లాడుతున్నవారికి ఎంతోఉపయోగపడాలి. కానీ ఈ పథకంకింద సరఫరా అవుతున్న బియ్యం వాడుకునేందుకు అధికశాతం ప్రజలు అంతగా ఇష్టపడడం లేదు. దాంతో చాలాచోట్ల ఎంతోకొంతకు తెగనమ్ముకుంటున్నారు. దళారులు కిలో ఐదారు రూపాయలకుకొని తిరిగి ప్రభుత్వానికే ఏదో ఒక రూపంలో అంటగడుతున్నారు. పాలకపెద్దలు ఏ ఏజెన్సీతోనైనా దర్యాప్తు చేయిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. ఇక పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర కూడా సామాన్యులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. 1980లో గ్యాస్ ధర రూ.56 ఉంటే, 1986 నాటికి ఆరేళ్లలో ఆరురూపాయలు మాత్రమే పెరిగింది. కానీ ఆ తర్వాత పెంపునకు అదుపులేకుండా పోయింది. ప్రస్తుతం రూ.1150లకు చేరుకుంది. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పరిస్థితి లేదు. గ్రామీణప్రాంతాల్లో సామాన్యులు అందుకోలేనంతగా పెంచేశారు. రాష్ట్రాలకు వస్తున్న కిరోసిన్‌లో అధికశాతం నల్లబజారులకే తరలిపోతున్నది. మరొకపక్క గ్రామాల్లో సైతం కట్టెల పొయ్యిని మరిచిపోతున్నారు. రానురాను కట్టెలు దొరకడం కష్టమైపోతున్నది. మరొకపక్క కిరోసిన్, గ్యాస్ అందుబాటులో లేక మహిళలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. వాస్తవంగా చూస్తే చాలావరకు బియ్యంతోసహా అన్ని పంటలు సమృద్ధిగానే పండుతున్నాయి. దిగుబడులు ఆశించిన మేరకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరలు కనీసం తగ్గకపోయినా పెరగకూడదు. ఇప్పటికే బియ్యం కిలో యాభైరూపాయలకు చేరుకొన్నది. మరింత పెరిగే అవకాశాలున్నాయి. వ్యాపారులు కూడా రకరకాల ఇబ్బందులుపడుతున్నారు. ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు? తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది. పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు. ●

# చట్టసభల్లో పెరుగుతున్న నేరచరితులు

సి.హెచ్.ప్రతాప్

దేశ రాజకీయాలలో నేర చరితులది ముఖ్యస్థానంగా మారిపోతుండడం మన ప్రజాస్వామ్యస్ఫూర్తికే విఘాతం. ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం తాజా అధ్యయన నివేదిక ప్రకారం ప్రస్తుత లోక్‌సభలో 46 శాతం మందిపై క్రిమినల్ కేసులుంటే, కేంద్రమంత్రుల్లో 42శాతం మంది నేరగాళ్లు ఉన్నారు. వీరిపై దేశంలో ఏదో ఒక కోర్టులో కేసులు నమోదు కాబడి ఉన్నాయి. హత్య, హత్యాయత్నం, లైంగికదాడులు, అపహరణలు, బలవంతపు వసూళ్లు, దోపిడీ, మహిళలపై బలత్కారం, తదితర తీవ్ర కేసులు ఉన్నవారు సింహభాగం ఉండడం గమనార్హం. నేర రాజకీయాల కబంధహస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడుతోందన్నది వాస్తవం. ఇలాంటి నేపథ్యంలో నేరస్తులు చట్టసభలలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడంలో చేతులెత్తేసిన ఈసి చివరికి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. దీనిపై 2018 సెప్టెంబర్‌లోనే బలమైన చట్టం చేయాలని పార్లమెంటును న్యాయస్థానం ఆదేశించింది. అయినా కేంద్రం ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూనే ఉంది. నేరాలు రుజువుకాకుండా ఒక వ్యక్తిని చట్టసభలలోకి రానీయకుండా తాము ఆపలేమని దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో తిరిగి నిర్ణయాధికారం పార్లమెంటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ఒకరికొకరు కూడబలుక్కున్నట్టు, ఒకరితో ఒకరు కుమ్మక్కు అయినట్టు పార్టీలన్నీ కలిసి నేరచరితులను ఎన్నికల బరిలో దింపేందుకే ప్రయత్నిస్తున్నాయి. నేరచరితుల్ని రాజకీయాల నుంచి దూరం చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా వినిపిస్తోంది. గతంలో రెండేళ్ల శిక్ష పడినవారు ఆరేళ్లపాటు



ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తీసుకువచ్చారు. అయితే భారతీయ న్యాయవ్యవస్థలో కేసుల విచారణలు చాలా నెమ్మదిగా సాగుతున్నాయి. చట్టాల్లో లొసుగులను ఆధారంగా చేసుకుని నేతలు, కేసులు విచారణకు రాకుండా చేసుకుంటున్నారు. ఈ కేసులు ఎప్పటికీ తేలకపోతూండటంతో చట్టసభలలో నేరచరితులను ప్రవేశించనియ్యకుండా సర్వోన్నత న్యాయస్థానమే కల్పించుకోవాలని అశేష ప్రజానీకం భావిస్తోంది. అటువంటి నేర చరిత్ర ఉన్న నేతలను ఎన్నికలలో చిత్తుగా ఓడించేందుకుప్రజలు సైతం ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. రాజకీయ సంబంధమైన అనేక చీకటిఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న తరుణంలో జనం నేరరాజకీయాలను నియంత్రించలేమా? నిజాయితీతో కూడిన రాజకీయాలను చూడలేమా? అన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థలో మార్పు రావాలంటే రాజకీయాల నుంచి నేర చరితులను దూరం పెట్టాలి. దోషులుగా తేలిన వారిని రాజకీయాలనుంచి శాశ్వతంగా వెలివేయాలి. చట్టాలను కఠినతరం చేసి సత్వర న్యాయాన్ని అందించినప్పుడే రాజకీయాల్లో మార్పు చూడగలం అని విస్పష్టం. ఆర్థిక లైంగిక అరాచకాలకు పాల్పడినప్పుడు అలాంటి వారిని శాశ్వతంగా రాజకీయాల నుంచి వెలివేసే చట్టం తీసుకురావలసి ఉంది. రాజకీయాల్లో ఉండి నేరాలు మోపబడినప్పుడు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా న్యాయవ్యవస్థను సమీక్షించుకోవలసిన అవసరం ఉంది. సమాజంలో మారుతున్న, మారిన పరిస్థితులకు అనుగుణంగా న్యాయవ్యవస్థను మార్చుకోవలసిన అవసరం తక్షణం ఏర్పడింది. ఒక్క నేరానికి సంబంధించి సంవత్సరాల తరబడి విచారణ కొనసాగితే బాధితులకు న్యాయం జరగడం కలగానే మిగిలిపోతుంది. ●

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కరవు

దండంరాజు రాంచందర్‌రావు

వర్షాకాలం వచ్చిందంటే గిరిజన తండాలు అల్లాడిపోతుంటాయి. అంటువ్యాధులు మొదలవుతుంటాయి. ఎన్ని ప్రభుత్వాలు వస్తున్నా, పోతున్నా ఎందరు పాలకులు మారుతున్నా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదు. వర్షాకాలం వస్తే చాలు. ఇంటెదుట బురద, దోమలు, ఎక్కడ కూడా కనిపించని మురుగునీటి పారుదల వ్యవస్థ. రోడ్డు మార్గం కొన్ని ప్రాంతాలకే పరిమితం. ఎక్కడకు వెళ్లినా కాలినడకే శరణ్యం. వేషధారణలోనూ ఇంకా మార్పురాలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే వారంతా కనీస మౌలిక వసతులకు జీవితకాల దూరంలో నివసిస్తున్నారు, జీవిస్తున్నారు. గిరిజనులు వైరల్ జ్వరాలకు నాటు వైద్యానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. దీనితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. తద్వారా వారి దీనస్థితి ఎప్పుడు వారితోనే ఉంటున్నది. తెలంగాణలో ఒకసామెత ఉన్నది. దప్పి అయినప్పుడే చెలిమె తోడుకొని నీళ్లు తాగుడు. అంటే ఏదైనా విపత్కర పరిస్థితిలో అనారోగ్యం పాలైనప్పుడే వారినిఆదుకోవడం తప్ప ఆ తరువాత అది, ఇది చేస్తామని రాజకీయ నాయకులు అధికారులు అంటారు. కానీ జరిగిన సంఘటనలు వెంటనే మర్చిపోయి శాశ్వత ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఎప్పటికీ పునరావృతం అవుతూనే ఉన్నాయి. వీరి బాగోగులు చూడటానికి ఐటిడిఏ ఏర్పాటు చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ దరి చేరడం లేదు. సరైన వసతుల్లేక గిరిజన ప్రజలు ప్రత్యేకించి గర్భిణులు పలు ఇబ్బందుల పాలవుతున్నారు. గిరిజన పల్లెల్లో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఇదే పరిస్థితి. ఇదే క్రమంలో గర్భిణుల పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గిరిజన తండాల్లో వీరు కాలినడకనే వెళ్లాల్సివస్తున్నది. నొప్పులు వస్తే కూడా తెల్లారే వరకు ఉండాల్సి వస్తున్నదని పలువురు గర్భిణులు అంటున్నారు. వైద్యపరీక్షల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తామని వారు వాపోతుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో నడుచుకుంటూ వెళ్తామని, వైద్యులు ఎవరూ రారని, కనీసం మందులు కూడా ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడ్లు, పాలు మాత్రం ఇస్తారని గర్భిణీలు తెలుపుతున్నారు. సమీప వైద్య సౌకర్యం కలిగిన గ్రామాలకు పట్టణాలకు వెళ్లాలంటే వాగులు వంకలు ఒర్రెలు పర్రెలు దాటుకుంటూ వెళ్లవలసి వస్తుందని తెలుపుతున్నారు. ప్రత్యేకించి వర్షాకాలంలో వాగు దాటడం కష్టంగా ఉంటుందని, నొప్పులు వస్తే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంఘటనలు మనం పత్రికలలో టీవీఛానల్‌లో కూడా చూస్తూనే ఉంటున్నాం. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో జ్వరం, దగ్గు, కడుపునొప్పి తదితర అనారోగ్య కారణాలతో కిలోమీటర్ల దూరం నడ



వాల్సి వస్తోందని అనేక గ్రామాలకు చెందిన వారు తరచుగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు రావు, దారిలేదు. దరిదాపుల్లో అత్యవసర సేవలు ఉండవు. కొన్ని గంటలు దూరం నడిస్తేనే వైద్యసేవలు లభ్యం అవుతాయని వారు అంటున్నారు. పసిపిల్లలకు టీకాలు వేయించడానికి కూడా నడుచుకుంటూ కిలోమీటర్ల కొద్దీ దూరం పోతుంటారు. మన్యంలో చాలా పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు మధ్యాహ్నానికే ఇంటిబాట పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరైతే వారానికోసారి, నెలకోసారి వస్తున్నారని, వంతులు వేసుకుంటున్నారని చెబుతున్నారు. వచ్చినా గంట, అరగంట ఉండి వెళ్లిపోతుండడంతో పిల్లలకు అరకొర చదువులే దిక్కవుతున్నాయి. ఐదోతరగతి విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో అ,ఆ,ఇ,ఈలు కూడా రావడం లేదు. కావాలంటే పరీక్షించుకోవచ్చని చెబుతున్నారు. చదువులు ఇలా ఉండడంతో చాలా మంది పిల్లలు చదువుకోవడం మానేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు విషయంలో ఆసక్తి చూపడం లేదు. తమ ఇద్దరు పిల్లల్లో ఒకరిని బడికి పంపిస్తున్నామని మరొకరిని పశువులు మేపడానికి పంపిస్తున్నామని తెలుపుతున్నారు. ఇంటింటికి వెళ్లి పిల్లలను బడికి పంపించాలని చెబుతున్నామని పొలం పనులు, పశువులు మేపడానికి ఎవరూలేరని తల్లిదండ్రులు చెబుతున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదన్నారు. బట్టలు, పుస్తకాలు, మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నామన్నారు. కేవలం మధ్యాహ్నభోజనం ఏర్పాట్లు చేయడం మాత్రానా గిరిజన పిల్లలు బడికి రారు. ఉపాధ్యాయులచే పిల్లలకు, వారి తల్లిదండ్రులకు చదువు నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియచేయాలి. మన్యంలో చాలా గ్రామాల్లో నేటికీ సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరాఅవుతుంది. కొన్ని తండాలు, గ్రామాల్లో ఆసౌకర్యం కూడా లేదు. డాబాతో కూడిన ఇళ్లు వేళ్లమీద లెక్కించవచ్చు. నిజం చెప్పాలంటే పక్కా భవనాలు చాలాతక్కువ. ఇంటి పైకప్పు బెంగ ఊరుగూనతో కప్పేస్తారు. ఇంటి ప్రహరీ నిర్మాణం కట్టెలతోనే ఉంటుంది. ఇళ్ల వాకిళ్ల ముందు వంటావార్పు పూర్తి చేస్తారు. ప్రతి ఇంటిలోనూ ఇంకా ఇప్పసారా కాస్తున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఇప్పసారా తాగుతామని చెబుతున్నారు. రాష్ట్రాల రాజధానుల సమీపానే ఉన్న గిరిజన తండావాసులకు కూడా సరైన వైద్య సౌకర్యం అంద డం లేదని తెలుస్తున్నది. నాటు పద్ధతులను ఉపయోగించి వారికి వారే వైద్యం చేసుకుంటున్నారు. నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందు బాటులోకి తీసుకురావాలి. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రులు నిర్మించి వారికి వైద్యాన్ని అందుబాటులో ఉంచాలి. ఏదో ఆస్పత్రులు నిర్మించాం కదా అని చేతులు దులుపుకుంటే చాలదు. అలాగే ఆస్పత్రుల్లో డాక్టర్లు, మందులు సమయానికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. గిరిజన ప్రాంతాల్లో నివసించేవారికి సరైన మౌలిక వసతులు కల్పిస్తూ ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలి. 75ఏళ్ల ఆజాదిక అమృతోత్సవం జరుపు కుంటున్న తరుణంలో గిరిజన తండాలో నేటివరకు కూడా మౌలిక వసతులకు నోచుకోకపోవడం దిగ్భ్రాంతికరమైన విషయం. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# గుంటూరు వార్త



# శివపూజకు వేళాయే!

నరసరావుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : " శివ, శివా, త్రికోటేశ్వర అంటూ పిలుస్తోంది భక్తకోటి...చేదుకో కోటయ్య అంటూ ఆబాలగోపాళం ఆర్తితో అర్థిస్తుంది..త్రికూటాద్రి పై వేంచేసిన ఆ స్వామి పూజకు, సేవకు ప్రభుత్వ అధికాం~యంత్రాం గం..స్వచ్ఛందసంస్థలు..భక్తజనం సిద్దమైంది."
సమస్త మానవాళికి సృష్టి, స్థితి, లయ కారకుడైన పరమేశ్వరుని ప్రత్యేక సేవలకు సర్వం సిద్ధమైంది. స్వామివారి మహత్యాన్ని తెలిపే శివరాత్రికి కోటప్పకొండ ముస్తాబైంది. జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు కొండ జాతరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ప్రతి గంట, గంటకు పర్యవేక్షిస్తున్నారు.



త్రికోటేశ్వరుడు కొలువై ఉన్న ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఆలయ అధికారులు తీర్చిదిద్దారు. హరహరో.. చేదుకో కోటయ్య.. చేదుకొని మమ్మాదుకోవయ్యా అంటూ భక్తులు ఆర్తితో పిలిస్తే ప్రత్యక్షమై దీవెనలిచ్చేస్వామివారిని దర్శించుకునేందుకు సుదూర



జిల్లాలు, రాష్ట్రాల నుండి ఇప్పటికే భక్త జనులు ఉత్సవాలను తిలకించేందుకు యాత్రికులు కొండకు చేరుకున్నారు.

**ఈ ఏడాది 15-20 లక్షలమంది భక్తులు, పర్యాటకుల వస్తారని అంచనా....**

ఈ 2023 ఏడాది ప్రత్యేక శివరాత్రి కావటం, కోవిడ్ భయం పూర్తిగా తొలిగి పోవటంతో త్రికోటేశ్వరుని చెంత జరిగే తిరునాళ్ళ మహోత్సావానికి రికార్డు స్థాయిలో భక్తులు, పర్యటకులు వస్తారని అంచనా వేస్తున్నారు. సుమారు 15-20లక్షల మంది కొండ జాతరకు హాజరవుతారని జిల్లా కలెక్టర్, ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం అనుకుంటున్నారు. గత రెండు నెలలుగా ఇందుకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు 3దఫాలుగా సమీక్షలు నిర్వహించారు. జాతరలో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కొండకు వెళ్లేందుకు నాలుగు మార్గాలను, తిరిగి నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ వెళ్లేందుకు మరో నాలుగు మార్గాలు వన్‌వేను దాదపు రూ. 22కోట్లకు పైగా వ్యయం చేసి అందుబాటులోకి తీసుకుని వచ్చారు. పమిడిమర్రు, జెఎన్టీయు మీదుగా ఒకటి, పెట్లూరివారిపాలెం వైపు, గిరి ప్రదిక్షిణ మార్గం, కాల్వగట్టు మార్గం, గురువాయిపాలెం రోడ్డు, ఉప్పలపాడు-ఎల్లమంద రోడ్డు, ఈటీ మార్గాలు ఫోర్ వీలర్స్ టూ వీలర్స్‌కు ఏర్పాటు చేసారు. దీంతో పాటు కొండ-నరసరావుపేట నేరుగా ఉన్న మార్గం కేవలం యాత్రికులు, కాలిబాటన వచ్చే వారు, ప్రభల కొరకు కేటాయించారు. పోలీస్ శాఖ ప్రత్యేక కసరత్తుతో రోడ్డు మ్యాప్ యాప్‌ను సైతం జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. కొండపైకి ఎటువంటి ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఇవ్వలేదు. కేవలం ఆర్‌టిసి బస్సుల ద్వారా మాత్రమే వెళ్లే విధంగా నిబంధనాలు అమలు చేయనున్నారు. విఐపిలకు దీనిలో మినహాయింపు లేదు వారి కోసం ప్రత్యేక ఏసి బస్సులు రెడీగా ఉంచారు.







మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల ఆహ్వానము

ది.16-02-2023 గురువారం నుండి 22-02-2023 బుధవరం వరకు



శ్రీ గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము

పెదకాకాని, గుంటూరు జిల్లా, ఫోన్ : 0863-2556184

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శుభకృత్ నామ సంవత్సర మాఘ బహుళ ఏకాదశి గురువారము ది. 16-02-2023 మొదలుకొని ఫాల్గుణ మాస శుద్ధ విదియ బుధవారము 22-02-2022 వరకు జరుగు కళ్యాణ బ్రహ్మోత్సవములు శైవాగమ ప్రకారము పాంచాహ్నిక దీక్షతో శాస్త్రోక్తముగా జరుగును. ఈ సందర్బముగా విఘ్నేశ్వర పూజ పుణ్యాహావచనము. పంచగవ్యప్రాసన, దీక్ష ధారణ, అంకురారోపణ, అఖండదీపారధన, ధ్వజారోహణ నిత్య బలిహరణ మరియు ప్రతినిత్యము స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ భ్రమరాంబ అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు నిత్యము జరుగును.

ది.18-02-2023 శనివారము మహాశివరాత్రి పర్వదినము రోజున రాత్రి 10:30 గం॥లకు లింగోద్భవ కాలమున ఏకాదశ (11) రకముల ద్రవ్యములతో ఏకాదశ రుద్రాభిషేకము జరుగును. తదుపరి 12:00 గం॥లకు ఎదుర్కోలోత్సవము తదుపరి తెల్లవారుఝామున 2:00 గం॥లకు స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవముగా జరుగును.

ది. 19-02-2023 ఆదివారం మ॥ 1:00 గం॥ల నుండి మహానివేదన, నంది వాహనముపై గ్రామోత్సవము అత్యంత వైభవముగా జరుగును.

ది. 20-02-2023 సోమవారం సా॥4:00 గం॥లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దివ్య రథోత్సవరము అత్యంత వైభవముగా జరుగును.

ది.21-02-2023 మంగళవారం ఉ॥ 11:00 గం॥లకు పూర్ణాహుతి, వసంతోత్సవం, త్రిశూలస్నామము, అశ్వ వాహనముపై గ్రామోత్సవము సాయంత్రం 4:30 గం॥లకు శ్రీ స్వామి వార్కి, అమ్మవార్కి తెప్పోత్సవము అత్యంత వైభవముగా జరుగును.


## తెదేపా జెండానే అజెండా కావాలి: నశీర్ అహ్మద్

గుంటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపా మళ్లీ అధికారంలోకి రావటానికి ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని గుంటూరు 'తూర్పు' తెదేపా కన్వీనర్ మహమ్మద్ నశీర్ అహ్మద్ పార్టీ శ్రేణులకు దిశా,నిర్దేశం చేశారు..శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ తెదేపా సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం జిల్లా తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా నశీర్ మాట్లాడుతూ,



ప్రతిఒక్క డివిజన్‌లో ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఉధృతం చేయాలన్నారు.. నిత్యం ప్రజల్లో ఉండాలని అలాగే ఎవరైతే ప్రజల్లో పదవులు పొందారో ప్రతిఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని ఇది అధిష్టానం మాటగా ప్రతిఒక్కరికి తెలియజేస్తున్నానని అన్నారు. పదవులు పొంది పనిచేయని వారిని ఉపేక్షించేంది లేదని అన్నారు. తెదేపా నేతలు రాజా మాస్టారు, డేగల ప్రభాకర్, జాగర్లమూడి శ్రీనివాస, గోళ్ల ప్రభాకర్, సొపాటి రత్నం, వేములవాడ శ్రీనివాస్, కొనకళ్ల సత్యం, కందుకూరి వెంకట్, మల్లంపూడి బాబు, ఎర్రగోపు నాగేశ్వరరావు, తాడివాక సుబ్బారావు, పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, తెలుగు మహిళా విభాగం నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటప్పకొండలో పోలీసు సిబ్బందికి 'తులసి సీడ్స్' భోజన వసతి

గుంటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి: మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు విచ్చేయుచున్న భక్తుల భద్రతా పర్యవేక్షణ నిమిత్తం సేవా శిబిరం క్యాంపునకు విచ్చేసిన 500 మంది స్కౌట్స్,అండ్ గైడ్స్ సిబ్బందికి , 3వేలమంది పోలీసు సిబ్బందికి తులసీ సీడ్స్ చైర్మన్ తులసీ



రామచంద్ర ప్రభు అల్పాహారం, భోజన సదుపాయాలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 16న తులసీ సీడ్స్ డైరెక్టర్ తులసీ కృష్ణ చైతన్య లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చిన పోలీసు సిబ్బందికి తులసీ సీడ్స్ మూడు రోజులపాటు భోజన సదుపాయాలను అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో డిఇఒ వెంకటప్పయ్య, శిబిరం నిర్వాహకులు పి.శ్రీనివాసరావు, క్యాంపు ఆఫీసర్ రాంబాబు, సహాయకులు వివి హరనాధ్, ఎం.కృష్ణయ్య, షేక్ దావూద్, ఎస్.అంజిరెడ్డి, విద్యార్థులు, తులసీ సీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకానిలో శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే కిలారి

పెదకాకాని,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శుక్రవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు



అత్యంత వైభవంగా జరిగాయి,శ్రీ భ్రమరాంబ అమ్మవారిని శ్రీవనదుర్గాదేవిగా భక్తులకు దర్శినమిచ్చినారు.శ్రీస్వామివారికి ఉదయం5.00గంటల నుండి సాయంత్రం 8.30గంటల వరకు సుప్రభాతసేవ పంచ హారతులతో స్వామివారికి పూర్వక ఏకదశి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమ పూజలు జరిగినాయి,పొన్నూరు శాసనసభ్యులు శుక్రవారం మధ్యాహ్నం అలయమునకు విచ్చేసి శివరాత్రి బ్రహోత్సవాల ఏర్పాట్లును సహాయకమీషనర్ శ్రీనివాసురెడ్డితో కలిసి దేవస్థానం ప్రాంగణమును పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా వివిధశాఖలవారిని అదేశించారు,


**ఓరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం జీబీసీ రోడ్డు డోర్ నెం.1-1-49/1 నివాసి మద్దెల భవానీ, పూల సునీత గార్లకు చెందిన గ్రామ సర్వేనెం.363-1లో నివేశన స్థలానికి సంబంధించిన రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం. 1705/2008 గల ఓరిజినల్ దస్తావేజులు జిరాక్స్ తీసుకొని వస్తుండగా 15-2-2023న ఐలెండ్ సెంటర్‌లో పోయినవి. దొరికిన వారు సంప్ర: 9959163395





# శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం



## 2023, మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

**ముఖ్య కార్యక్రమాలు :**

| | | |
|---|---|---|
| 18.02.2023 | సాయంత్రం : 5.30 గం.లకు | ప్రభోత్సవం |
| మహాశివరాత్రి | రాత్రి: 7.00 గం.లకు | నంది వాహనసేవ |
| | రాత్రి : 10.00 గం.ల నుండి | శ్రీ స్వామి వారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ |
| | రాత్రి : 12.00 గం.లకు | కల్యాణమహోత్సవం |
| 19.02.2023 | సాయంకాలం : 5.30 గం.లకు | రథోత్సవం |
| | రాత్రి: 8.00 గం.లకు | తెప్పోత్సవం |
| 20.02.2023 | ఉదయం : 10.00 గం.లకు | పూర్ణాహుతి, కలశోద్వాసన, అవబృథం, త్రిశూలస్నానం, వసంతోత్సవం |
| | సాయంత్రం : గం.6.00 లకు | సదస్యం, నాగవల్లి, అస్థానసేవ |
| | రాత్రి : గం.7.00లకు | ధ్వజావరోహణ |
| 21.02.2023 | రాత్రి : గం. 7.00 లకు | అశ్వవాహన సేవ |
| | రాత్రి : గం.8.00లకు | పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ |

**శ్రీ శైల పరోక్షసేవ :**
శ్రీ శైలానికి స్వయంగా విచ్చేయుని భక్తుల సౌకర్యార్థం పరోక్షసేవలను నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ ద్వారా పూజ రుసుము చెల్లించి భక్తులు తమ గోత్రనామాలతో ఆయా పూజాదికాలను జరిపించుకోవచ్చు.

**ఉదయాస్తమాన సేవ :**
ఆలయములో ఒకరోజు జరిపే సేవలన్నింటిలోనూ అనగా ప్రాతకాలములో ఆలయద్వారాలు తెరిచినది మొదలు తిరిగి రాత్రి ఆలయద్వారాలు మూసేంతవరకు. సుప్రభాతం నుండి ఏకాంతసేవ వరకు మొత్తం 14 సేవలలో భక్తులు పాల్గొనవచ్చు. సేవా రుసుము : 1,01,116/-

**ప్రదోషకాల సేవ :**
ప్రదోషకాలంలో (సాయంత్రం) ఆలయములో నిర్వహించే మహామంగళహారతి, పంచామృత అభిషేకం కుంకుమార్చలనలను భక్తులు జరిపించుకోవచ్చు. సేవా రుసుము : 25,116/-లు

ఇతర వివరాలకు సందర్శించండి:
www.srisailadevasthanam.org లేదా aptemples.ap.gov.in

రెడ్డి వారి చక్రపాణి రెడ్డి
చైర్మన్, ధర్మకర్తల మండలి

శ్రీ స్వామిఅమ్మవార్ల సేవలో
ఎస్. లవన్న
కార్యనిర్వహణాధికారి

## ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు అమూల్యం

-మంత్రి నాగార్జున



**కొల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ సహకారంతో మండలంలోని పోతార్లంక గ్రామంలోని ఇటుక బట్టీలలో పనిచేసే 15 మంది కార్మికులకు వంట సామాన్లు, టార్పాలిన్ పట్టాలు, నిత్యావసర సరుకులు శుక్రవారం ఉదయం కొల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లికార్జునరావు, రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా ఛైర్మన్ పివిఎస్ నారాయణబట్టు, వైస్‌ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, పి నరేసింహ, బి అంకయ్య, కొల్లూరు మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు సూర్యదేవర రామకృష్ణ, వైస్ ఎంపిపి మురాల రాంబాబు, కమ్మెల సాంబశివరావు, పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**కొల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బాల్య వివాహాలపై బాలికలకు అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించాలని సిడిపిఒ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం కొల్లూరులోని జడ్‌పి బాలికోన్నత పాఠశాల లో జరిగిన సదస్సులో విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, టీనేజీలో ఉన్నవారు గర్భం దాల్చకుండా చూడాలన్నారు. ఎక్కడన్నా బాల్య వివాహాలు జరుగుతున్నట్టయితే వెంటనే తమకుగాని, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయకుండా చూడాలన్నారు. చిన్నవయస్సులో రక్తహీనత బారిన పడటంవల్ల తల్లి, బిడ్డ అనారోగ్యంపాలువుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ గృహాలను సందర్శించి తల్లులకు, గర్భిణీలకు ఆరోగ్య సూచనలు ఇవ్వాలన్నారు. ఐరన్ బిళ్ళలు అందజేయాలని, పోషకాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం , మహిళలు, పోలీస్ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గోవాడ ఆర్యవైశ్య సత్రంలో 10వేల మందికి అన్నదాన ఏర్పాట్లు



**అమృతలూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని గోవాడ ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఈనెల 18న జరిగే శ్రీ బాలకోటేశ్వర మహాశివరాత్రి తిరునాళ్ళకు వచ్చే భక్తులకు సుమారు 10వేల మందికి అన్నసంతర్పణ చేయటానికి ఏర్పాటు చేస్తున్నామని ఆర్యవైశ్య అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షుడు కొత్తమాసు సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఆర్యవైశ్య సత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా తిరునాళ్ళకు వచ్చే భక్తులకు కులమతాలకు అతీతంగా అన్నసంతర్పణ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి శిఖాకొల్లి తాండవకృష్ణ, కోశాధికారి చేబ్రోలు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గౌరవసలహాదారులు, మహాశివరాత్రి సేవా సభ్యులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి తిరునాళ్ళకు భక్తులకు అన్నదానం



**అమృతలూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని గోవాడలో వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వరస్వామి మహాశివరాత్రి తిరునాళ్ళకు వచ్చే భక్తులకు కుల మతాలకు అతీతంగా అన్న సంతర్పణ చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కాశీయ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం గోవాడ కాశీయ సేవా సమితి సత్రం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నిరంతరాయంగా దాతలు, గ్రామస్థులు, ఆలయ కమిటీ సహకారంతో అన్నదానం చేస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా శనివారంతోపాటు ఆదివారం కూడా భక్తులకు అన్నదానం చేయటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పావులూరి సాంబశివరావు, పావులూరి మధుసూధన్‌రావు, మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్, తుమ్మల వల్లభరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ చేకూరి లక్ష్మయ్యచౌదరి, మాజీ ఛైర్మన్ మండవ శ్రీరామమూర్తి, మాజీ సర్పంచ్ మండవ రమేష్, టి బాలకృష్ణ, తుమ్మల జగదీష్, ఆలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వాడకాన్ని తగ్గించాలి

-జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు



**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని పూర్తిగా తగ్గించే విధంగా ఆలోచన చేయాలని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిధిలోని వెల్లలూరు, మునిపల్లె, దండమూడి, మామిళ్ళపల్లి, పచ్చలతాడిపర్రు, పొన్నూరు అర్బన్, ములుకుదురు తదితర గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో రబీ సీజన్‌కు సంబంధించి నమోదైన పంట వివరాలను తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రాలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాలలో పంట సాగు వివరాలను తనికీ చేశారు. రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, వరిపైర్లపై వచ్చే చీడపీడల లక్షణాలను, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకురాలు సిహెచ్ తిరుమలాదేవి, మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య, ఆర్బీకెల సిబ్బంది పాల్గొన్నారు.

## కఠెవరం చెరువులో లభించిన మృతదేహం మిస్టరీని చేదించిన రూరల్ పోలీసులు



**తెనాలి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త :** మండలంలోని కఠెవరం గ్రామ చెరువులో ఈనెల 6న వెలుగుచూసిన మృతదేహం తాలుకు మిస్టరీని తెనాలి రూరల్ పోలీసులు ఎంతో చాకచక్యంగా చేదించారని డిఎస్పీ డాక్టర్ స్రవంతిరాయ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మృతుడు పెద్దింటి వెంకట శ్రీకాంత్ మృతి వెనుక వాస్తవ పరి స్థితులను వివరిస్తూ కొంత కాలంగా భార్యతో విబేదాలున్న నేథప్యంలో భార్య పొన్నూరులోని తమ బంధువుల ఇంటికి వెళ్ళిపోగా శ్రీకాంత్ గుంటూరులోని అమరావతి రోడ్డులో ఉంటున్నారు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన శ్రీకాంత్ తెనాలి వచ్చిన క్రమంలో వైకుంఠపురం వెనుక నివశించే అన్నం రమేష్ మొదటి ముద్దాయిగా, చినరావూరు రైల్వే స్టేషన్ వద్ద నివశించే కె.మాధవ్‌లు మద్యం మత్తులో ఉన్న శ్రీకాంత్ వద్ద డబ్బులు కాజేసి మద్యం సేవించాలన్న లక్ష్యంతో తమ ఆటోలో శ్రీకాంత్‌ను కఠెవరం తీసుకువెళ్ళి చెరువుకు సమీపంలో అతని వద్ద రూ.600 నగదు, సెల్‌ఫోన్ తీసుకుని, ఫోన్‌పే ద్వారా తమకు డబ్బులు తమకు పంపించాలని ఒత్తిడి చేయగా అందుకు శ్రీకాంత్ నిరాకరించడంతో అతనిపై దాడి చేశారు. ఈ దాడిలో శ్రీకాంత్ అపస్మారక స్థితికి వెళుతూ తరువాత మీ సంగతి చూస్తాను అనడంతో అతన్ని చెరువులోకి తోసేసి మృతి చెందాడని నిర్ధారించుకున్న తరువాత వెళ్ళిపోయారు. అయితే సిసి కెమెరాల ద్వారా కేసు పూర్వపరాలను పరిశీలించిన పోలీసులకు ఆటో వివరాలు తెలియకుండా ఉండేందుకు ఆటో టాప్‌ను మార్చేశారు. ఎంతో చాకచక్యంగా రూరల్ సిఐ కె.శ్రీనివాసరెడ్డి, రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు, సిబ్బంది కేసును చేదించిన నేపథ్యంలో ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పీ స్రవంతిరాయ్ మీడియాకు తెలిపారు. మృతునికి సంబంధించిన కళ్ళజోళుడు, సెల్‌ఫోన్, దర్యాపులో భాగంగా సీజ్ చేసినట్లు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## మహా దోపిడీకి తెర తీసిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, నాయకులు

**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో వివిధ రకాలుగా దోపిడీలను ప్రోత్సహించిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహా దోపిడీకి తెరలేపారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల విధానాలను అనుసరిస్తూ దోచుకోవడమే పరమావధిగా ప్రజలను, వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతూ దోపిడీలకు పాల్పడుతున్నారన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి పేరుతో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నయా దందాకు తెర తీశారన్నారు. ఆలయ అభివృద్ధి పేరుతో పారిశ్రామిక వేత్తలను, వ్యాపారస్తులను చందాలు ఇవ్వాలని భయపెడుతున్నారన్నారు. అసలు ఆలయ అభివృద్ధి కమిటి ఉందా..? ఉంటే దానికి దేవాదాయశాఖ అనుమతి ఉందా..? ఉంటే అందులో సభ్యులు ఎవరెవరున్నారు..? అనే విషయాలను బహిర్గతం చేయాలన్నారు. తన వద్ద ఉన్న సమాచారం మేరకు ఇప్పటికే చాలా మంది వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తుందన్నారు. అభివృద్ధికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, అభివృద్ధి అనేది పారదర్శకంగా ఉండాలన్నారు. వైకాపా నాయకులు ఇప్పటి వరకు అనేక విధాలుగా దోపిడికి పాల్పడ్డారని, ప్రస్తుతం దేవుని ఆస్తులను కూడా కాజేసేందుకు పథకం రూపొందిస్తున్నారని, వీరికి కనీసం దేవుడన్నా భయం లేకపోవడం చాలా విచారకరమన్నారు. ఒక పంచాయితీలో రూ.32లోలు డ్రా చేసి సిబ్బందే రూ.8లక్షలు ఎమ్మెల్యేకి ఇచ్చినట్లు కొంతమంది చెప్తున్నారన్నారు. ఇకపోతే నియోజకవర్గం కేంద్రం పొన్నూరులోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజేయస్వామి దేవాలయం సొమ్మును కూడా దోచుకొంటున్నారన్నారు. ప్రస్తుతం దేవాలయంలో సిబ్బందికి జీతాలు ఇచ్చేందుకు కూడా సమస్య ఉత్పన్నం కావడాన్ని బట్టి వీరి దోపిడీ ఏ విధంగా అర్థమవుతుందన్నారు. దేవాలయంలో పార్కింగ్‌ను ఆయన సామాజిక వర్గానికి కట్టబెట్టేందుకు ఎవరి చేత టెండర్లు వేయించకుండా ఒకే టెండర్ వేసి కట్టబెట్టడం జరిగిందన్నారు. సదరు వ్యక్తి ఆర్అండ్‌బి స్థలాన్ని కూడా వదలకుండా రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలకు కూడా పీజు వసూలు చేస్తుండడం ఇంతకంటే దౌర్భాగ్యం ఏమైనా ఉంటుందా..? అని ప్రశ్నించారు. భావనారాయణస్వామి దేవాలయానికి సంబంధించిన స్కూల్, కళాశాల భవనాలకు టెంటర్లు పిలిచి ఎమ్మెల్యే తాలూకు వ్యక్తికి టెండరు దక్కదనే ఉద్దేశంతోనే రద్దు చేశారన్నారు. భావనారాయణస్వామి దేవాలయం భూములమీద కన్నేసిన ఎమ్మెల్యే ఆయన సతీమణినే ధర్మకర్తల మండలిలో సభ్యురాలిగా నియామకం చేశారన్నారు. భావనారాయణస్వామి దేవాలయానికి అనువంశిక ధర్మకర్త ఉండడంతో ఎమ్మెల్యే రోశయ్య అనుకున్నట్లుగా జరగడం లేదన్నారు. ఆటోనగర్ భూములపై కూడా ఎమ్మెల్యే కన్ను పడిందన్నారు. పెదకాకాని శివాలయంలో చికెన్ వండించడం, మైనర్లకు వివాహాలు జరిపించడం, ఎమ్మెల్యే అనుమాయులకే టెండర్లు దక్కించే విధంగా చేయడం వంటి అక్రమాలకు నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్సుగా మారిందన్నారు. సమావేశంలో మాదల వెంకటేశ్వరరావు, ఆకుల సాంబశివరావు, షేక్ సిలార్‌బాషా, మహ్మద్‌గౌస్, కరిముల్లాబాజి, వెదురుపర్తి లక్ష్మణమూర్తి, షేక్ బాబ్జి, చినబక్షి, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, లక్ష్మీనారాయణ, గరిగంటి సాయిబాబు, బుడ్డా వెంకట శివమ్మ, బుడ్డా బీరయ్య, కత్తుల రవికిరణ్, యరసాని శ్రీరామమూర్తి, బండ్లమూడి బాబూరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపిక్స్ పతకమే లక్ష్యం

**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**

-ఇంటర్నేషనల్ అథ్లెట్ డాక్టర్ ఆర్.నటరాజన్
-మహోత్సవ్ నుంచి నేరుగా సినీరంగానికి: డాక్టర్ రత్తయ్య
-నిర్ధిష్టమైన లక్ష్యం ఉండాలి: పార్లమెంట్ సభ్యులు
-క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థి లోకం
-విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేత

ఉత్సాహం ఉరిమింది. క్రీడా సంద్రంలో యువత తడిసిముద్దయింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అదరహో అనిపించారు. కళాకారుల సందడి, క్రీడాకారుల అత్యుత్తమ ప్రదర్శనలతో చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరోసారి ఆటల మైదానంలో తనదైన ముద్రను చాటుకుంది. యూనివర్సిటీలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి మహోత్సవం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ట్రోఫీలను, నగదు బహుమతులను అందజేశారు. 2028, 2032ఒలింపిక్స్ క్రీడల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు దేశం తరపున పతకం సాధించేలా ఎదగాలని ఐఎస్‌పిఎ డైరెక్టర్, ఐఏఏఎఫ్ లెవల్-1 కోచ్, ఇంటర్నేషనల్ అథ్లెట్ డాక్టర్ ఆర్.నటరాజన్(ఐఆర్ఎస్) అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ స యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ ముగింపు సందర్భంగా నటరాజన్ మాట్లాడుతూ విద్యార్థులు ఒలింపిక్స్ పతకం సాధించి దేశానికి కీర్తి తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులను చూస్తుంటే ఇది మామూలు మహోత్సవ్‌లా లేదని...మహా మహా మహోత్సవ్‌తోపాటు బడా మహోత్సవ్‌లా ఉందన్నారు. విద్యార్థులందరూ ప్రధానంగా ఐదు విషయాల్లో (ఆరోగ్యం, తిండి, నిద్ర, ఆటలు, చదువు) అజాగ్రత్తగా ఉండరాదని చెప్పారు. సాధారణ విద్యార్థిలా ఆలోచిస్తే నువ్వు సమూహంలో ఒకడిగా మిలిగిపోతావే తప్ప నీకంటూ ఒక గుర్తింపు దక్కదన్నారు. ఎవరైతే నిత్య నూతనంగా ఆలోచిస్తారో వారే జీవితంలో విజయాన్ని అందుకోగలరన్నారు.

**మహోత్సవ్ నుంచి నేరుగా సనీరంగానికి: ఛైర్మన్ లావు రత్తయ్య**



విజ్ఞాన్ మహోత్సవ్ సినీ ఇండస్ట్రీలో చాలా మందిని డైరెక్టర్లుగా, సినీహీరోలుగా, యాంకర్లుగా తయారుచేసిందని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. 2030 సంవత్సరం నాటికి ప్రపంచంలో 80శాతం మంది ప్రజలు ఎంటర్‌టైన్‌మెంట్ రంగంవైపు రావడానికి ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలకు కాసింత క్రియేటివిటీ, టెక్నాలజీని ఉపయోగించుకుంటే జీవితంలో ముందుకు దూసుకెళ్ళి పోవచ్చన్నారు. నేటి సమాజంలో ప్రొడక్ట్ అమ్మే వారు డబ్బు సంపాదించలేరని, కాన్సెప్ట్‌లు అమ్మేవారే డబ్బులు సంపాదించగలరని తెలిపారు.

**నిర్ధిష్టమైన లక్ష్యం ఉండాలి: పార్లమెంట్ సభ్యులు**

ప్రతి ఒక్క విద్యార్థికి జీవితంలో నిర్ధిష్టమైన లక్ష్యం ఉండాలని, దాన్ని సాధించేవరకు అవిశ్రాంతంగా కష్టపడాలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో మక్కువ చూపించాలని పిలుపునిచ్చారు. ఆటలలో విద్యార్థులు సమూహంగా ఆడటం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థులు క్రీగాస్ఫూర్తితో మెలగాలని శ్రీకృష్ణదేవరాయలు సూచించారు.

**విజేతలకు బహుమతులు ప్రధాన: వీసి డాక్టర్ నాగభూషణ్**

జాతీయస్థాయిలో నిర్వహించిన విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా 82ఈవెంట్లను నిర్వహించామని వీసి డాక్టర్ నాగభూషణ్ తెలిపారు. విజతేలకు ట్రోఫీలతోపాటు నగదు బహుమతులను అందజేశామన్నారు. జాతీయస్థాయిలో సుమారు వందకు పైగా వివిధ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకొన్నాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో భగీరథ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**తాడేపల్లి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :**



మంగళగిరి తాడేపల్లి నగర పరిధిలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో ఈనెల 18వ తేదిన మహాశివ రాత్రిని పురస్కరించుకొని గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.2.50లక్షల వ్యయంతో ప్రసాదాలు పంపిణీచేయడం జరుగుతుందని గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం అధ్యక్షులు వందేటి సాంబశివరావు తెలిపారు. చక్కరపొంగలి, పులిహోర, దద్దోజనం, రవ్వకేసరి ప్రసాదాలు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కర్నాటి శివ సత్యనారాయణ, జూట్రూ ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

## 14వ ఆర్థిక సంఘం నిధులతో 13వ వార్డులో అభివృద్ధి పనులు

**తెనాలి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త :**



పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డులో చినరావూరు రైల్వేస్టేషన్ పంతగాని వారి వీధికి 2వైపులా డ్రైన్లు, రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం వైసిపి నాయకులు కుర్రా శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పనులు ప్రారంభించారు. డి.రావూరి సుబ్బారావు మాట్లాడుతూ పంతగాని వీధిలో రోడ్లు, డ్రైన్లు 14వ ఆర్థి సంఘం నిధులతో రూ.9.50లక్షల వ్యయంతో ప్రారంభించామన్నారు. వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత, వర్కు ఇన్‌స్పెక్టర్ సూర్య, పిల్లి వీరయ్య, ఉన్నం చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## చెక్కని ఏడుకొండలకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, ఫిబవరి 17, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెమ్మసాని ధియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన తిరుపతమ్మ కథ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ క్రమంలో శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా పౌరాణిక, రంగస్థల నటులు చెక్కా ఏడుకొండలకు ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. పార్టీ నాయకులు కోపూరి రామ్మోహనరావు, జాలాది రాంబాబు, కె.సాంబశివుడు, ఆలపాటి గౌతమ్ నరేంద్ర, కాకుమాను రామారావు, రావూరి రమేష్, పెమ్మసాని పోతురాజు, ఈదర వెంకట పూర్ణచంద్‌లు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా సోవమరపు సాంబశివరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్, ఈదర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడంపై అసహనం



**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు, మునిపల్లె గ్రామాల్లో పంపిణీ చేస్తున్న సామాజిక ఫించన్లను కేంద్ర బృందం సభ్యులు శుక్రవారం తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపినీ చేస్తున్న వివిధ సామాజిక పెన్షన్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కూడా తమ వాటాగా ప్రతి లబ్దిదారునికి రూ.300ఇస్తుంది. అయితే కేంద్రం నుంచి వచ్చి నిధులను రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పంపిణీ చేస్తుందా..? దుర్వినియోగానికి పాల్పడుతుందా..? అనే విషయాలను తెలుసుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక బృందాన్ని రాష్ట్రానికి పంపింది. ఈ బృందం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పించన్ల పంపిణీని లబ్దిదారులను అడిగి తెలుసుకొన్నారు. కేంద్ర బృందం ప్రతినిధి కెకె శర్మ లబ్దిదారులను, పించన్ పంపినీ చేసే సచివాలయ సిబ్బందిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఫించన్ల పంపిణీకి సంబందించి నగదు ఖర్చు చేసిన విధానం వ్రాతపూర్వకంగా లేకపోవడం, బ్యాంకు నుంచి ఎంత సొమ్ము డ్రా చేశారు. ఎంత ఖర్చు పెట్టారు. మిగిలిందెంత...మిగిలిన సొమ్మును ఏం చేశారనే వివరాలను సచివాలయ సిబ్బంది వద్ద లేకపోవడం, బృందం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సచివాలయ సిబ్బంది నీళ్ళు నమిలారు. సచివాలయంలో పించన్ల పంపిణీకి సరైన పత్రాలు ఒక్కటి కూడా లేనట్లు బృందం సభ్యులు గుర్తించినట్లు తెలిసింది. లబ్దిదారుల వద్ద ఉండే ఫించన్ పుస్తకంలో ఎం ట్రీలు వేయకపోవడాన్ని బృందం సభ్యులు తప్పుబట్టారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఫించన్‌లకు సంబంధించి వాటా ఇస్తున్నప్పటికీ ఎక్కడా కేంద్ర ప్రభుత్వ ప్రస్తావన లేకపోవడాన్ని బృందం సభ్యులు ప్రశ్నించారు. సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఫించన్ పోస్టర్లపై కూడా ఎక్కడా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆనవాలను ముద్రించకపోవడాన్ని బృందం సభ్యులు తప్పు పట్టారు. సచివాలయ సిబ్బంది చేసే విధులను అడిగి తెలుసుకొన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని డాక్టర్ డి.రేణుకుమార్ సూచించారు. స్థానిక సాయినగర్‌లోని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం బాలాజి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు చాలా మంది చదువులో ఒత్తిడికి గురి అవుతుండడం వల్లే వివిధ రకాల అనారోగ్య సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తున్నార న్నారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా క్రమం తప్పకుండా ఎప్పటి పనిని అప్పుడే చేసుకొంటే ఒత్తిడి నుంచి అధిగమించవచ్చన్నారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ట్రెస్‌కు గురవుతున్నట్లు తాము వివిధ పాఠశాలల్లో నిర్వహించిన శిబిరాల ద్వారా తెలుసుకొన్నామన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రతి చిన్న విషయానికీ ఆందోళన చెందుతున్నారన్నారు. దీన్ని అధిగమించేందుకు తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక స్థైర్యాన్ని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల్లో ఎక్కువ మందికి కంటి, పంటి జబ్బులు ఉంటున్నాయన్నారు. ఎక్కువ సేపు టీవీ, సెల్‌ఫోన్ వాడకం వల్ల కూడా కంటి చూపు దెబ్బతినే ప్రమాదముందన్నారు. దంతాలను ప్రతి నిత్యం రెండుసార్లు శుభ్రం చేసుకోవాలన్నారు. అంటే రెండు పూటలా బ్రెష్ చేసుకోవాలని సూచించారు. తీపి పదార్థాలు తిన్నప్పుడు నోటీని శుభ్రంగా కడుక్కోవాలన్నారు. జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు, డాక్టర్ స్పందన, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరునాళ్లలో స్వామివారిని దర్శించుకునే భక్తులకు ప్రాధన్యత ఇవ్వాలి

**- మంత్రి మేరుగ నాగార్జున**

**అమృతలూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని గోవాడలో వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వరస్వామి మహాశివరాత్రి తిరునాళ్ళ సందర్భంగా వీఐపిలకంటే లక్షలాది సామాన్యభక్తులకు స్వామివారి దర్శనానికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం స్థానిక



స్వామివారిని దర్శించుకుని పూజలు చేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

ఆలయంమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రమైన గోవాడ మహాశివరాత్రి తిరునాళ్ళను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతంచేసేందుకు కృషి చేయాలన్నారు. దేవాదాయ, పోలీస్, రెవెన్యూ, పంచాయితీరాజ్, వైద్యఆరోగ్య, విద్యుత్ తదితర శాఖలు మిగిలిన శాఖలు తమ తమ పరిధిలో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో దేవాదాయధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాలరావు, రేపల్లె ఆర్‌డిఓ జగన్నాథం పార్థసారథి, రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ, ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, సిఎఫ్ఓ గద్దే వెంకటఅమర్నాథ్, ఆలయ కమిటీ ఛైర్మన్ చూకూరి వెంకటలక్ష్మయ్యచౌదరి, ఇఓ అశోక్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది మంత్రి నాగార్జునకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

# అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలి

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** గుంటూరు అంబేద్కర్ భవన్ నిర్మాణ అంశాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని దళిత బహుజన ప్రజా సంఘాలు శుక్రవారం గుంటూరు ఏసి కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ గత 10సంవత్సరాలుగా నగరంలో అసంపూర్తిగా మధ్యలో పనులు ఆపేసి నిమ్మకు నీరెత్తినట్లుగా చోద్యం చూస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు రాబోయే కాలంలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



ఎస్సీ,ఎస్టీ,బిసీ,మైనార్టీలు చిన్నచిన్న కార్యక్రమాలు నిర్వహించుటకు అంబేద్కర్ భవనం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. నగరంలోని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా మధ్యలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను చేపట్టాలని కోరారు. లేని పక్షంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా సంఘాలతో ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని అంబేద్కర్ భవన్ పూర్తయ్యేంతవరకు అంచెలవారీగా ఉద్యమాన్ని చేపడతామని వెల్లడించారు. ఇప్పటికైనా జిల్లాలోని ప్రజాప్రతినిధులు అంతా అంబేద్కర్ భవన నిర్మాణ పనులను త్వరగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోగలరని పాగళ్ళ ప్రకాష్ ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, ఈసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది సీనియర్ దళిత నాయకులు మొద్దు అంకయ్య, నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అద్యక్షులు తాటికొండ నరసింహారావు, సీనియర్ జర్నలిస్టు కుమార్‌స్వామి, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వపాప పరిహారం- త్రికోటేశ్వర సన్నిధానం

**నరసరావుపేట , ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

" భారత దేశంలో విశిష్టమైన శైవక్షేత్రం కోటప్పకొండ...

త్రికూటద్రిగా భక్తులకు దర్శనభాగ్యం..

ఎటు చూసిన పచ్చదనం, కొలువుదీరిన దేవతా మూర్తులతో ఆధ్యాత్మిక లోకమైంది...మరో వైపు పర్యాటక కేంద్రంతో అబాలగోపాళం, యాత్రికులను అలరిస్తుంది...తిరునాళ్ళ మహోత్సవంలో కోటి కాంతులతో..భారీ విద్యుత్ ప్రభలతో భక్తులకు కనువిందైన పర్వదినమవుతుంది..."

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న కోటప్పకొండలోని త్రికోటేశ్వరుడు భక్తులకు కొంగు బంగారమై ప్రత్యక్ష దైవంగా ఆరాదించబడు

**-విశిష్టమైన స్థల పురాణం-పర్యాటక కేంద్రంగా అబివృద్ది**

**-తిరునాళ్లలో కనువిందు చేసే భారీ విద్యుత్ ప్రభలు**

**-కోటప్పకొండ మొత్తం ఎటుచూసిన భక్తులకు కనువిందు**

**-కొండ దిగువన, పైన కొలువుదీరిన దేవతామూర్తులు**

**- తిరునాళ్ళకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు, పర్యాటకుల రాక**

తున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల జాబితాలో కోటప్పకొండకు ప్రత్యేక స్థానం లభించింది. కోటప్పకొండ గురించి జనబాహుళ్యంలో ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. క్రీస్తుశకం ఆరు, ఏడు శతాబ్ధాలలో ఈ ప్రాంతాన్ని పాలించిన ఆనందగోత్రికులు, విష్ణుకుండినులు త్రికూటాధిపతులుగా బిరుదు వహించగా కోటప్పకొండ ఆలయ దానశాసనాలలో వెలనాటి గొంకరాజు, చోళభీముడు, కుళోత్తుంగ చోళుడు, వెలనాటి రాజేంద్రుడు తదతర పేర్లు కన్పిస్తాయి. మహాశైవ శాంభవీదీక్ష మంత్రోపాసకుడైన ఏలేశ్వర అయ్యావారు ఈ దేవాలయ ప్రశస్తికోసం జనాకర్షణ యంత్రాన్ని స్థాపించి అష్ట దిగ్భంధనం చేసినట్లు చెబుతారు. నరసరావుపేట జమిందారుల పాలనలో ఉన్న కోటప్పకొండ 1936 నుండి హిందూ దేవాదాయా, ధర్మాదాయశాఖ ఆధిపత్యంలోకి వచ్చింది. రాజా మల్రాజ్ వెంకట నరసింహారాయనింగారి వంశీకులు శాశ్వత ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. నరసరావుపేట పట్టణానికి 11కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటప్పకొండకు చిలకలూరిపేట నుంచి కూడా మార్గం ఉంది. కొండ ఎత్తు 1587 అడుగులు కాగా కొత్త కోటేశ్వరస్వామి దేవాలయం 600 అడుగుల ఎత్తులో ఉంది. దీనిపై భాగాన పాత కోటన్న గుడి ఉంది. ఎటునుంచి చూసినా కొండ మూడు శిఖరాలతో కన్పిస్తుంది. అందువల్ల బ్రహ్మ, విష్ణు, రుద్ర అనే నామాలతో త్రికూటపర్వతంగా పిలువబడుతుంది.

రుద్ర, విష్ణు, బ్రహ్మ శిఖరాలు.......

బ్రహ్మచారియైన దక్షిణామూర్తి యోగనిష్టుడై బ్రహ్మ మొదలైన దేవతలకు బ్రహ్మోపదేశం చేసినట్లు పురణాలు చెబుతున్నాయి. పాతకోటేశ్వరుడు అని రుద్ర శిఖరం అని పేర్లు ఉన్నాయి. రుద్ర శిఖరానికి పక్కగా ఉన్న విష్ణు శిఖిరం పై విష్ణువు శివుణ్ణి గురించి తపస్సు చేసి ప్రసన్నం చేసుకున్నాడని, ఆ వేంటనే ఇంద్రాది దేవతలు వచ్చి తామందరం దక్షుడి యాగంలో హావిస్సు స్వీకరించినందువలన దోషపూరితులమయ్యామని లింగ రూపంలో దర్శనమిచ్చి దోషాన్ని పోగట్టాలని ప్రార్థిస్తారు. అప్పుడు శివుడు తన చేతిలోని త్రిసూలంతో అక్కడి రాతిపై పొడవగా, ఆ రాయి నుండి నీరు పెల్లుబకగా ఆ నీటితో శివుడు లింగ రూపన్ని ధరించి వెలిసాడు. దేవతలు ఆ జలంతో స్నానం చేసి ఆ శివలింగాన్ని ఆరాధించి పాపవిముక్తులయ్యారు. నాటినుండి శివలింగానికి పాపవినాశ్వశేర లింగం అని పేరు వచ్చింది. రుద్ర శిఖరానికి కింద నైరుతి భాగంలో ఉన్న బ్రహ్మ శిఖరంపై బ్రహ్మ నివసించాడని ప్రతీతి. జ్యోతిర్లింగం కోసం బ్రహ్మ తపస్సు చేసాడని, శివుడు ప్రత్యక్షమై బ్రహ్మ కోర్కె తీర్చేందుకు జ్యోతిర్లింగంగా వెలిసాడు. ప్రస్తుతం కొలుస్తున్న కొత్త కోటేశ్వరలింగం, ఉత్తరదిశగా ఉన్న యల్లమంద గ్రామానికి మునిమంద అనే పేరు కూడా ఉండేది. కోటేశ్వరలింగానికి యల్లమంద కోటేశ్వరుడు అని పేరు కూడా ఉంది. బ్రహ్మచారియైన దక్షిణామూర్తి క్షేత్రం కావటం వలన అక్కడ కళ్యాణోత్సవం, ధ్వజం ఉండవు. సాలంకయ్య, ఆనందవల్లి, గొల్లభామకథలు కూడా ఈ క్షేత్రంలో ప్రాచుర్యంలో ఉనా న్నయి.

నిత్య సేవలు..ఉత్సవాలు

మహిమాన్విత క్షేత్రంగా, భక్తుల కొంగుబంగరంగా త్రికోటేశ్వరుని దశబ్దాలుగా భక్తులు కొలుస్తున్నారు. స్వామి వారి అనుగ్రహాం కోసం నిత్యం కొండపై నిరంతర అఖండ దీపారధన, అబిషేకాలు, పూజలు జరుగుతుంటాయి. సంతానం లేని వారు, భూత పీడితులు, కళ్ళు తదితర అవయవాలు లోపించిన వారు స్వామి వారికి ప్రదిక్షిణలు చేసి లబ్ధి పొందారు అనేందుకు ఎన్నో ప్రత్యక్ష సంఘటనలు ఉన్నాయి. మాఘమాసం అంతా భక్తులు పసుపులతో గిరి ప్రదిక్షణం చేసి స్వామిని సేవిస్తూంటారు. రుద్ర, బ్రహ్మ , విష్ణు శిఖరాలను వరుసుగా పెద్దబోడు, మధ్యబోడు, గద్దల బోడు అని సామాన్య జనం వ్యవహరిస్తుంటారు. ఇక్కడే నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం, భువనేశ్వరి ఆమ్మవారి దేవస్థానం, ప్రసన్న కోటేశ్వర స్వామి దేవస్థానం, మహామయి చండి ఆమ్మవారి దేవస్థానలు ఉన్నాయి. శివరాత్రికి కోటిప్రభలు తరలి వస్తే సాక్షాత్తు ఆ త్రికోటేశ్వరుడే కొండ దిగి వస్తాడని భక్తుల విశ్వాసం. ఏటా కోటప్పకొండ వద్ద జరిగే తిరునాళ్ళకు రాష్ట్ర ప్రభుత్వం 2010లో రాష్ట్ర పండుగ హోదను కల్పించింది.

పర్యాటక కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణలు....

త్రికోటేశ్వరుని దర్శనం కోసం రాష్ట్రం నలుమూలలనుండి తరలి వచ్చే భక్తులను అలరించేందుకు కొండపై ఎన్నో ఆకర్షణీయమైన అంశాలను ఏర్పాటు చేసారు. దీనిలో





భాగంగా ఘూట్ రోడ్డు మలుపులలో బ్రహ్మ, మహావిష్ణు, సరస్వతి, పార్వతి, వినాయకుల భారీ విగ్రహాలను ఏర్పాటు చేసారు. ఘూట్‌రోడ్డు మధ్య భాగంలో పర్యాటక, ఆటవీశాఖల తో సమన్వయం తో పిల్లల రాజ్యం, జింకల పార్కు, పూల తోటలు, పక్షుల పార్కు, జూరాసిక్ పార్కు, ఎలక్ట్రానిక్ రిమోట్ తలలు, తోకలు కదిలించే రాక్షస బల్లులను ఇక్కడ ఏర్పాటు చేసారు. అదే విధంగా రంగురంగుల పక్షులు, కుందేళ్ళు, నెమళ్ళు, కొంగలు, దుప్పలు పార్కులో కనువిందు చేస్తాయి. కాళీయమర్ధనం సరుస్సులో బోటు షికారు, టాయ్‌ట్రైన్, పర్యావరణ భవనాల ను నిర్మించారు. అక్వేరియం, లైబ్రరీ, మోడల్ గృహాలు, పిల్లలరాజ్యంలో రకరకాల ఆట వస్తువులు భక్తజనులకు ఆకర్షణీయంగా నిలిచాయి.



కోటప్పకొండకు చేరు మార్గం....

గుంటూరు జిల్లా కేంద్రానికి 56కిలో మీటర్ల దూరంలో కోటప్పకొండ ఉంది. గుంటూరు నుండి వచ్చే వారు చిలకలూరిపేట నుండి మద్దిరాల మీదుగా కొండకు చేరవచ్చు. మరో మార్గంలో







నరసరావుపేటకు చేరుకొని అక్కడి నుండి 11 కిలో మీటర్ల దూరంలో ఉన్న కొండకు యల్లమంద మీదుగా చేరుకొన వచ్చును. దీంతో పాటు వినుకొండ, ఒంగోలు, ప్రకాశం జిల్లా వైపుగా కోటప్పకొండకు చేరాలంటే అడ్డరోడ్డు, పెట్లూరివారిపాలెం చేరుకొని అక్కడి నుండి 5కిలోమీటర్లు దూరంలో ఉన న్న కొండకు చేరుకొనవచ్చును. నిరంతరం ఆర్‌టిసి బస్సులు ప్రతి పది నిమిషాలకు ఒకటి, ప్రైవేట్ వాహనాలు పదుల సంఖ్యలోనూ, రైలు సౌకర్యం అన్ని వైపుల నుండి నరసరావుపేటకు చేరుకునేందుకు అవకాశం ఉంది. ప్రతి భక్తుడు కోటివేల్పుల అండగా కొలవబడే ఆ త్రికోటేశ్వరుని ఒక్కసారైన చూసి తరించాల్సిందే.

# మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ట్రాఫిక్ మళ్ళింపు

**విజయవాడ క్రైం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త**నేడు విజయవాడ, చుట్టుపక్కల ప్రాంతాల నుండి కృష్ణానది, కృష్ణవేణి ఘాట్, దుర్గా ఘాట్, పున్నమి ఘాట్ , భవానీ ఘాట్, గొల్లపూడి ఘాట్‌లకు పుణ్య స్నానాలకు భక్తులు విచ్చేయనున్న సందర్భంగా వాహనాల రాకపోకలను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణాటాటా పేర్కొన్నారు.



1.17వ తేది రాత్రి 12 గంటల నుండి 18వ మధ్యాహ్నం 3 గంటల వరకు హైదరాబాద్ నుండి విశాఖ, విశాఖ నుండి హైదరాబాద్ వైపు వెళ్ళే భారీ, మధ్యతరహా రవాణా వాహనాలు ఇబ్రహీంపట్నం వద్ద నుండి గొల్లపూడి-గొల్లపూడి బైపాస్-సితార జంక్షన్-సివిఆర -ఫ్లైఓవర్-పైపుల రోడ్డు జంక్షన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రామవరప్పాడు రింగ్ వైపుకు మళ్ళిస్తామని పేర్కొన్నారు. తిరుగు ప్రయాణంలో రామవరప్పాడు రింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, పైపుల రోడ్డు జంక్షన్, వైవి రావు సర్కిల్, పాముల కాలువ , జక్కంపూడి 60-40 ప్లాట్లు, షాబాద్ రోడ్డు, గొల్లపూడి వై జంక్షన్, ఇబ్రహీంపట్నం మీదుగా హైదరాబాద్‌కు మళ్ళిస్తామని స్పష్టం చేశారు.

2.విజయవాడ నుండి హైదరాబాద్, ఇబ్రహీంపట్నం, భవానీపురం, పాలప్రాజెక్ట్ వైపు వెళ్ళే ఆర్టీసి, సిటీ బస్సులను పండిట్ నెహ్రూ బస్టాండు, పియన్‌బియస్ అవుట్ గేట్, కనకదుర్గా ఫ్లై ఓవర్, గొల్లపూడి స్వాతి జంక్షన్, గొల్లపూడి వై జంక్షన్, ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్ వైపుకు, పాలప్రాజెక్ట్ వైపుకు వెళ్ళే సిటీ బస్సులు శివాలయం వీధి, జోజినగర్ చర్చి, సితార సెంటర్, చిట్టినగర్ మీదుగా మళ్ళించనున్నామన్నారు.

3.హైదరాబాద్, ఇబ్రహీంపట్నం, భవానీపురం, పాలప్రాజెక్ట్ వైపు నుండి పియన్‌బియస్‌కు వచ్చే ఆర్టీసి బస్సులు, సిటీ బస్సులను గొల్లపూడి వై జంక్షన్, స్వాతి జంక్షన్, కనకదుర్గా ఫ్లైఓవర్, రాజీవ్ గాంధి పార్క్, పియన్‌బియస్ ఇన్‌గేటు ద్వారా పియన్‌బియస్ లోనికి వెళ్ళాలని, ఇబ్రహీంపట్నం వైపు నుండి వచ్చే సిటీ బస్సులు గొల్లపూడి, స్వాతి జంక్షన్, కనకదుర్గా ఫ్లై ఓవర్, రాజీవ్ గాంధి పార్క్, పియన్‌బియస్ ఇన్‌గేటు ద్వారా పియన్‌బిఎస్, పాలప్రాజెక్ట్ వైపు నుండి సిటీ బస్సులు చిట్టినగర , సితారా సెంటర్, జోజినగర్ చర్చి, శివాలయం వీధి, కనకదుర్గా ఫ్లైఓవర్, రాజీవ్ గాంధి పార్క్, పియన్‌బిస్ ఇన్‌గేటు ద్వారా పియన్‌బియస్ లోనికి వెళ్ళాలని తెలిపారు.

3.అవనిగడ్డ వైపు నుండి విజయవాడ వైపుకు పెదపులిపాక కరకట్ట మీదుగా వచ్చే ఆర్టీసి, సిటీ బస్సులు, ఇతర భారీ వాహనాలు పెదపులిపాక వద్ద మళ్ళించి తాడిగడప, బందర్‌రోడ్డు, బెంజిసర్కిల్, స్క్రూబ్రిడ్జి, వారధి జంక్షన్, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌కు మళ్ళిస్తామన్నారు.

4.విజయవాడ వైపు నుండి స్క్రూబ్రిడ్జి, కరకట్ట మీదుగా అవనిగడ్డ వెళ్ళే ఆర్టీసి, ఇతర భారీ వాహనలను పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, వారధి జంక్షన్, స్క్రూబ్రిడ్జి, బెంజి సర్కిల్, బందర్ రోడ్డు, తాడిగడప, పెదపులిపాక, కరకట్ట మీదుగా అవనిగడ్డ వైపుకు మళ్ళిస్తామన్నారు.

5.భవానీపురం, కుమ్మరిపాలెం వైపు నుండి ఘాట్ రోడ్డు వైపుకు, గద్దబొమ్మ వైపు నుండి ఘాట్ రోడ్డు వైపుకు ఏ విధమైన ఆర్టీసి బస్సులు, కార్లు, ఆటోలను అనుమతించేది లేదన్నారు. అంతేకాక పియన్‌బిస్ వైపు నుండి ఘాట్ రోడ్ వైపుకు బస్సులు, కార్లు, ఆటోలను అనుమతించమని, విజయవాడ స్క్రూబ్రిడ్జి వైపు నుండి అవనిగడ్డ, యనమలకుదురు కరకట్ట వైపుకు ఏ విధమైన బస్సులు, భారీ వాహనాలను అనుమతించమని, అవనిగడ్డ, పెదపులిపాక వైపు నుండి కరకట్ట మీదుగా యనమలకుదురు వైపుకు బస్సులు, భారీ వాహనాలను అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# శివరాత్రికి సిద్ధమవుతున్న శైవ క్షేత్రాలు

**మాచర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ పరిధిలోని శైవక్షేత్రాలు శివరాత్రి వేడుకకు సిద్ధమయ్యాయి. రెంటచింతల మండలంలోని సత్రశాల, మాచర్ల మండలంలోని ఏలేశ్వరం, దుర్గి మండలంలోని తేరాల, మాచర్ల పట్టణంలోని వీరభద్రస్వామి, రామప్ప ఆలయాలు ఎంతో చరిత్ర ప్రసిద్ధి గాంచినవి. ఆయా చోట్ల ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దేవదాయ శాఖాధికారులు అన్ని ఏర్పాట్లను గావించారు. శనివారం వేకువజామునుంచే స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు జరగనున్నాయి. పలుచోట్ల కోలాట ప్రదర్శనలు, ఊరేగింపులు ఏర్పాటు చేశారు. లింగోద్భవ సమయంలో జ్వాలా తోరణం, వివిధ రకాల అభిషేకాలు జరపనున్నారు.





పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనుంది. పోలీసు శాఖ ఆధ్వర్యాన పటిష్ట బందోబస్తు నిర్వహించనున్నారు.

# అంబేద్కర్ స్మృతివనం,విగ్రహం సకాలంలో పూర్తి చేయాలన్నదే లక్ష్యం

విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని రాష్ట్ర మున్సిపల్ శాఖ స్పెషల్ సిఎస్ వై.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద కర్ విగ్రహ నిర్మాణ పనులు, స్మృతివనం పనుల పురోగతిని నగర మున్సిపల కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పర్యవేక్షించారు. విగ్రహ ఏర్పాటుకై సిద్ధంగా ఉన్న అంబేద్కర్ విగ్రహ భాగాల తయారీ వివరాలను అధికారులనడిగి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణ పనులు మరింత వేగంగా జరుగుతున్నాయని, అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు త్వరగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచం లోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను 80 అడుగుల పీఠంపై 125 అడుతుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోందని, విడివిడిగా భాగాలను సిద్ధం చేస్తున్నారనా్నరు. విగ్రహం మొత్తం 13 భాగాలుగా తయారుచేస్తున్నారని, అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్‌పాత్, ల్యాండ్‌స్కేప్, కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కావల్సి ఉందన్నారు. పర్యటనలో పలువురు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నేడు దేవదేవునికి విశేషాభిషేకాలు : సుధాస్వామి

**విజయవాడ(గవర్నర్‌పేట), ఫిబ్రవరి 17,ప్రభాతవార్త** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగమానసాదేవి మందిర ప్రాంగణంలోని మహా శివలింగానికి విబూధితో విశేష అభిషేకాన్ని నిర్వహించనున్నట్లు మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి వెల్లడించారు. సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు అధ్వర్యంలో ఈ విబూధి అభిషేకాలను నిర్వహిస్తామని, అనంతరం భక్తులు స్వయంగా విభూతి అభిషేకాలు నిర్వహించే అవకాశాన్ని ఏర్పాటు చేసామన్నారు. తెల్లవారు జాము నుండి రాత్రి 8 గంటల వరకు విబూధి అభిషేకాలను నిర్వహిస్తామని, మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన, పేదలకు వస్త్రాల పంపిణీ నిర్వహించనున్నామన్నారు. భక్తులు స్వయంగా విబూధి అభిషేకాలు చేసుకొని ఈశ్వరుని కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# సిఎం సీటు సాధనగా దళిత గర్జన

**విజయవాడ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** దళిత సిఎం సాధన కోసం మార్చి 17న జరిగే దళిత గర్జన సదస్సును విజయవంతం చేయాలని సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూడి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెజారిటీ దళిత బహుజన ప్రజలు సామాజికంగా, ఆర్ధికంగా తీవ్ర అణచివేతకు గురవుతున్నారని, రెండు ప్రధాన కులాలు, రెండు పార్టీలు రాజ్యాధికారాన్ని చేతుల్లో పెట్టుకొని, దళితులను కేవలం ఓటు బా ంకుగానే చూస్తున్నారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు అమురి కృష్ణ స్వరూప్ విమర్శించారు.

రాజధాని లేని రాష్ట్రంగా దౌర్భాగ్య స్థితిలో మన రాష్ట్రం ఉందని, రాబోయే ఎన్నికల్లో దళితులు



సిఎంగా కావడానికి దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు దళిత బహుజన పార్టీ నాయకులు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ విదేశాంగమంత్రి భారత పర్యటన రద్దు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** భారత్‌లో జరిగే రైసినా డైలాగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న ఇరాన్ విదేశాంగమంత్రి హోస్సేన్ అమిర్ అబ్దులాహియన్ తన భారత పర్యటనను రద్దుచేసుకున్నట్లు ఇరాన్‌ప్రభుత్వం ప్రకటించింది. రైసినా డైలాగ్ కార్యక్రమానికి సంబంధించి నిర్వాహక సంస్థ అబ్జర్వర్ రీసెర్చి ఫౌండేషన్ విదేశాంగశాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేదిక ప్రమోషన్ కోసం రూపొందించిన విడియోలో ఇరాన్ మహిళలు ఆదేశ అధ్యక్షుడు చిత్రపటం ముందు నిలుచుని కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను కూడా పొందుపరచడంపై ఇరాన్ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ప్రమోషనల్ విడియో పైనే ఇరాన్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ చిత్రం ముందు ఇరాన్ మహిళలు తమ కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను ప్రదర్శించడం ఇరాన్ ప్రతిష్టను దిగజార్చడమేనని ప్రకటించింది. నెలరోజులక్రితమే ఈ విడియోను విడుదల చేసారు. ఈ నిరసనలను విడియోలో పొందుపరిచినవైనంపై ఇరాన్ విదేశాంగశాఖ తన నిరసనను భారత్‌కు తెలియజేసింది. అంతేకాకుండా నిర్వాహకులు ఈ విడియోను వెంటనే తొలగించాలని పదేపదే డిమాండ్‌చేసారని అంచనా. అయితే ఇరాన్‌లో మహిళలపట్ల అనుసరిస్తున్న ప్రభుత్వ వైఖరిపై ఐక్యరాజ్యసమితిలోని మానవహక్కుల కమిటీ నిజనిర్ధారణ కమిటీ వేసేందుకు ప్రతిపాదించిన తీర్మానంపై ఓటు వేసేందుకు భారత్ వెనక్కి తగ్గింది.

## 16 గంటల ప్రయాణం తర్వాత టేకాఫ్ అయిన చోటే ల్యాండ్ అయిన విమానం!

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 17:** న్యూజిలాండ్, అమెరికా విమాన ప్రయాణికులకు వింత అనుభవం ఎదురైంది. అక్లాండ్ నుంచి న్యూయార్క్‌కు బయల్దేరిన విమానం ఒకటి సుదీర్ఘ ప్రయాణం తరువాత మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది. దిగాల్సిన విమానాశ్రయంలో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఎయిర్ న్యూజిలాండ్‌కు చెందిన విమానం అక్లాండ్ నుంచి బయల్దేరింది. దాదాపు 8 గంటల పాటు ప్రయాణించిన అనంతరం మళ్లీ తిరుగు ప్రయాణమైంది. విమానం దిగాల్సిన న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెనడీ విమానాశ్రయంలో విద్యుదాఘాతం జరగడంతో ల్యాండ్ అవడానికి అనుమతి లభించలేదు. దీంతో తిరుగు ప్రయాణమై, విమానం బయలుదేరిన అక్లాండ్ విమానాశ్రయంలోనే ప్రయాణికులను దించింది. పాసింజర్స్‌కు ఈ విషయాన్ని ముందుగానే విమాన సిబ్బంది తెలియజేశారు. ఈ ఒక్క విమానమే కాదు సియోల్, రోమ్, మిలాన్ నుంచి కొన్ని విమానాలు సైతం తిరుగు ప్రయాణమయ్యాయి. మరికొన్ని విమానాలు అమెరికాలోని ఇతర విమానాశ్రయాల్లో ల్యాండ్ అయ్యాయి. న్యూజిలాండ్ విమాన ఘటనపై కొందరు ప్రయాణికులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదు అని ఓ ప్రయాణికురాలు పేర్కొన్నారు. ఏముంది రోజంతా విమానంలో ప్రయాణించి ఇంటికొచ్చేశానంటూ మరో వ్యక్తి తన అనుభవాన్ని పంచుకున్నారు. గత నెల దుబాయ్, న్యూజిలాండ్ విమానంలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దాదాపు 13 గంటలు ప్రయాణించిన విమానం మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది.

## ఢిల్లీ మేయర్ ఎన్నిక సుప్రీంలో ఆప్‌కు భారీ విజయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఎన్నికల్లో గెలిచి కూడా మేయర్ ఎన్నికకు ఆటంకాలు ఎదుర్కొంటున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ విజయం దక్కింది. నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పు




వెలువరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ కోసం జరిగే ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ అనుమతించారు. ఈ తరుణంలో వాళ్లంతా బిజెపికే ఓటేస్తారని, సత్యశర్మ బిజెపి గనుక సొంత పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆప్ మొదటి నుంచి వాదిస్తోంది. పైగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌యాక్ట్ 1957 ప్రకారం నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హతలేదని గుర్తు చేసింది. ఈ తరుణంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడగా ఆప్ సుప్రీంను ఆశ్రయించింది. ఆప్ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్‌లో పాల్గొనే అర్హత లేదని స్పష్టం చేసింది. అంతేకాదు 24 గంటల్లో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికపై నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్నిక నిర్వహణ తేదీని కూడా స్పష్టంగా ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఢిల్లీ మేయర్ ఎన్నికపై ప్రతిష్టంభన తొలిగిపోయే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు సుప్రీం తీర్పుపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా జనవరి 6, జనవరి 24 తేదీల్లో, ఫిబ్రవరి 6 తేదీల్లో సభ్యుల ఆందోళన వల్ల నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది.

ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నికల ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిన నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ, ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది. ఫలితాలు వెలువడి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా మేయర్ ఎన్నికపై సస్పెన్షన్ కొనసాగుతోంది. ఢిల్లీ మేయర్‌ను ఎన్నికల్లో నెగ్గిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఢిల్లీ పరిధిలోని ఏడుగురు లోక్‌సభ ఎంపిలు, ముగ్గురు రాజ్యసభ ఎంపిలు, వీళ్లతో పాటు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసే 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు.

## కాంగోలో మహిళలపై ఎం23 రెబెల్స్ లైంగిక దాడులు
## ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంచలన నివేదిక

**కిన్‌షాసా(కాంగో), ఫిబ్రవరి 17:** కాంగోలో ఎం23 తిరుగుబాటుదారులు తమ అదుపులోకి తీసుకున్న 60 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలుచేసినట్లు అమ్నెస్టీ ఇంటర్నేషనల్ శుక్రవారం ప్రకటించింది. మానవహక్కుల



సంస్థగాపనిచేస్తున్న అమ్నెస్టీ ఇందుకు సంబంధించి 35 మంది బాధితులనుంచి, ప్రత్యక్ష సాక్షులనుంచి ఈ వివరాలను సేకరించింది. అంతేకాకుండా వీటిని యుద్ధనేరాలుగా ప్రకటించింది. మానవత్వాన్ని విస్మరించి మరీ నేరాలకు పాల్పడినట్లు సంస్థ స్పష్టంచేసింది. కిషిసే నగరంలోనే ఎక్కువ ఇలా జరిగిందని, గోమా నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో ఎం23 తిరుగుబాటు దారులు విచ్చలవిడిగా అకృత్యాలకు పాల్పడ్డారని అమ్నెస్టి ప్రకటించింది. 2021 నుంచి కూడా ఎం23 రెబెల్స్ ఉత్తర కివు ప్రావిన్స్‌లోని ప్రాదేశిక లోయప్రాంతాలను స్వాధీనంచేసుకుని అరచాకాలకు పాల్పడుతుండటంతో వందలు వేలాదిమంది ఇళ్లనుంచి పరారయ్యారు. తుత్సి నేతృత్వంలోని గ్రూప్‌ను ఎం23గా పేర్కొంటున్నారు. ఎం23 అంటే మార్చి 23 ఉద్యమం అని షార్ట్‌కట్‌లో ఎం23 అని పిలుస్తున్నారు. 2021 నవంబరువరకూ నిస్తేజంగా ఉన్న ఈ సంస్థ మళ్లీ తెరపైకి వచ్చింది. తమ ఫైటర్లను ఆర్మీలోకి చేర్చుకోవడంలో కాంగో ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మఇరించిందని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వదళాలపై కొన్ని చోట్ల విజయాలను కూడా సొంతంచేసుకుంది. కాంగో ఈ దాడులు అరాచకాలపై స్పందిస్తూ పొరుగుననే ఉన్న చిన్నదేశం రువాండా ఈ గ్రూపునకు మద్దతిస్తోందని తెలిపారు. అంతేకాకుండా గతవారంలోనే ఈరెబెల్స్ 171 మంది పౌరులకు మరణశిక్ష విధించారని, 27 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలకు పాల్పడినట్లు ఐక్యరాజ్యసమితి కూడా ప్రకటించింది. తాజాగా మరో నివేదిక విడుదలచేసిన అమ్నెస్టీ ఇప్పటివరకూ ఈ రెబెల్స్ 66 మంది మహిళలు బాలికలపై లైంగిక దాడిక ఇపాల్పడినట్లు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి రెబెల్స్ ప్రతి పురుషుడిని చంపివేసారని, మహిళలను తమ వెంట లాక్కెళ్లి నిర్బంధించి లైంగిక దాడులకు పాల్పడ్డారని కొన్నిసార్లు సామూహిక లైంగిక దాడులకు సైతం తెగబడినట్లు అమ్నెస్టీ వివరించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 156
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,658

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 156 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,658 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,039మంది కోలుకోగా 1862మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,757కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,346కి చేరగా,79,88,833 మంది వరకు కోలుకున్నారు. 1,48, 421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,268కి చేరింది.అందులో 67,57,431మంది కోలుకున్నారు.71,580మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,322చేరింది. అందులో 40,32,865మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,750కి చేరింది.అందులో 35,56,659 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## జమ్మూ కాశ్మీర్ ఘజ్నవి ఫోర్స్ (జెకెజిఎఫ్)ను నిషేధించిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** లష్కరే తాయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థల శ్రేణులతో రూపుదిద్దుకున్న జమ్మూ కాశ్మీర్ ఘజ్నవి ఫోర్స్ (జెకెజిఎఫ్)ను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నిషేధించింది. ఈ మేరకు కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉగ్ర సంస్థ.. జెకెజిఎఫ్ భద్రతా దళాలకు అదేపనిగా బెదిరింపులకు పాల్పడడమేకాకుండా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర దాడులకు దిగుతున్నదని హోమ్‌మంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అలాగే నార్కోటిక్స్, ఆయుధాలను స్మగ్లింగ్ చేయడంతోపాటు చొరబాటుదారులకు ఊతం ఇస్తున్నట్లు తేలిందన్నారు. అంతేకాకుండా ఈ జెకెజిఎఫ్ ఉగ్రవాద సంస్థ వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయడమే కాకుండా ఉగ్రవాద సంస్థల్లో చేరేలా జమ్మూ కాశ్మీర్ ప్రజలను రెచ్చగొడుతున్నది. దాంతో జెకెజిఎఫ్‌ను చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం ప్రకారం ఉగ్రవాద సంస్థను నిర్ధారిస్తూ నిషేధం విధిస్తున్నట్లు హోమ్‌మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో పేర్కొన్నది.

## పదికోట్ల స్వయంసహాయక బృందాల ఏర్పాటు లక్ష్యం
## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి గిరిరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** కేంద్ర ప్రభుత్వం 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్ల స్వయం సహాయక బృందాలను ఏర్పాటుచేసే లక్ష్యంతో ఉందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. 2014 లో బిజెపి అధికారంలోకి వచ్చే నాటికి ఈ స్వయంసహాయక బృందాల మహిళలు కేవలం 2.35 కోట్లు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత ప్రస్తుతం తొమ్మిది కోట్లకు పెరిగిందని అన్నారు. ఎస్‌హెచ్‌జిలు రూపొందించిన ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెట్



కల్పించేందుకుగాను మీషో తో ఒప్పందం జరిగిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. దీన్‌దయాల్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కింద ఈ ఒప్పందం జరిగింది. స్వయం సహాయకబృందాల్లో ఉన్న ప్రతి మహిళ కూడా సాలీనా లక్షరూపాయలు ఆదాయం సంపాదించుకునేవిధంగా టార్గెట్ విదించినట్లు తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది కోట్ల లబ్దిదారుల్లో కేవలం 20శాతం మందికి మాత్రమే ఆదాయ వనరులు అందుతున్నాయి. ఈకామర్స్ సంస్థలతో ఒప్పందాలవల్ల ఎస్‌హెచ్‌జిలకు రాబడులు పెరుగుతాయని అందువల్లనే వీటితో టైఅప్ పెడుతున్నట్లు తెలిపారు. 2014 నాటికి స్వయం సహాయకబృందాలకు 80వేల కోట్ల రూపాయలు రుణాలు అందించామని, ప్రస్తుతం 6.25 లక్షల కోట్లకుపెరిగాయని అన్నారు. అయితే వీటిలో నిరర్థక ఆస్తులుగ ఆమారినవి కేవలం 2.08శాతం మాత్రమేనని ఎన్‌పిఎలను ఒకటిశాతంకంటే దిగువకు తగ్గించేందుకు కృషిచేస్తున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.

# బడ్జెట్ సమావేశాల్లో చెవిలో పువ్వులు
## చూడడానికి బాగుందని చెప్పిన సిఎం



**బెంగళూరు, ఫిబ్రవరి 17:** కర్ణాటకలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బసవరాజ్ బోమ్మయ్ 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను శుక్రవారం విధాన సౌధాలో ప్రవేశపెట్టారు. ఉదయం బెంగళూరులో ఓ ఆలయానికి వెళ్లిన బసవరాజ్ బోమ్మయ్ ప్రత్యేక పూజలు చేసి బడ్జెట్ పత్రాలు ఉన్న సూట్‌కేసు తీసుకుని నేరుగా విధాన సౌధకు వెళ్లారు. విధాన సౌధలో సిఎం బసవరాజ్ బోమ్మయ్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి సిద్ధం అయిన సమయంలో ఆ రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సిఎం సిద్ధరామయ్య చెవిలో ఆరంజ్ కలర్ పువ్వు పెట్టుకున్నారు. వెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెవిలో పూలు పెట్టుకున్నారు. ఈ సందర్భంలో సిద్ధరామయ్యను చూసిన కర్ణాటక సిఎం బసవరాజ్ బోమ్మయ్ చేసిన వ్యాఖ్యలతో ఓ పక్క నవ్వులు, మరో పక్క నిరసనలతో అసెంబ్లీ సమావేశంలో గందరగోళం నెలకొంది. సిఎం బసవరాజ్ బోమ్మయ్ ఎంట్రీతో అంత వరకు ఏదో చదువుకుంటూ కూర్చున్న సిద్ధరామయ్య వెంటనే పక్కన ఉన్న ఆరంజ్ కలర్ పువ్వు తీసుకుని చెవిలో పెట్టుకున్నారు. సిద్ధరామయ్యను పాలో అయిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ వారి చెవిలో పూలు పెట్టుకుని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశాలపై నిరసన వ్యక్తం చేసింది. సిద్ధరామయ్య తీరుతో సిఎం బసవరాజ్ బోమ్మయ్ నవ్వుకున్నారు. ఇంతకాలం కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చెవిలో పువ్వుపెట్టారు. అందుకే ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు చెవిలో పువ్వు పెట్టారు, త్వరలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు కన్నడిగులు కచ్చితంగా చెవిలో పువ్వు పెడుతారని, అందులో ఎలాంటి అనుమానం లేదని సిఎం బసవరాజ్ బొమ్మయ్ వ్యంగంగా అన్నారు.

కాంగ్రెస్ నాయకుల చెవిలో పూలు చూడముచ్చటగా ఉన్నాయని సిఎం బసవరాజ్ బోమ్మయ్ అన్నారు. సిఎం బసవరాజ్ బోమ్మయ్ వ్యాఖ్యలతో అంత వరకు సైలెంట్‌గా కూర్చున్న మాజీ సిఎం సిద్ధరామయ్య లేచి సిఎం మీద విరుచుకుపడ్డారు. మీరు 7 కోట్ల మంది కర్ణాటక ప్రజల చెవిలో పువ్వులు పెట్టారని, ఇంతకాలం ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేర్చలేదని ఆరోపించారు. మీరు ప్రజల చెవిలో పువ్వుపెడితే మేము మా చెవిలో పువ్వులు పెట్టుకున్నామని సిద్ధరామయ్య అన్నారు. ఏమైనా కాంగ్రెస్ నాయకుల చెవిలో పువ్వులు భలే ఉన్నాయని బిజెపి ఎమ్మెల్యేలు కేకలు వెయ్యడంతో కొంతసేపు సభలో గందరగోళం నెలకొంది.



## చైనాకు క్షమాపణ చెప్పేదే లేదు
### అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** బెలూన్ కూల్చిన ఘటనలో చైనాకు క్షమాపణలు చెప్పే ఉద్దేశం లేదని, అలాగే తాను త్వరలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మాట్లాడే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఇటీవల అమెరికా గగనతలంపై ప్రయాణించిన ఓ చైనా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చివేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే బైడెన్ నోటి నుంచి ఈ కీలక వ్యాఖ్యలు వచ్చాయి. త్వరలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడతానని భావిస్తున్నాను. మేం సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధాన్ని కోరుకోవడం లేదని, బెలూన్ కూల్చివేసిన విషయంలో క్షమాపణలు చెప్పే ఉద్దేశం లేదని, అమెరికా ప్రజల ప్రయోనాలు, భద్రతకే మా మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. అమెరికా గగనతలంపై ప్రయాణించిన ఓ చైనా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చివేయగా, అది వాతావరణ పరిశోధన కోసమే ప్రయోగించామని చైనా చెప్పింది. అది గూఢచర్య బెలూన్ అని విశ్వసించిన అమెరికా యుద్ధ విమానాన్ని పంపించి తమ దేశ తీరానికి సమీపంలోని అట్లాంటిక్ మహా సముద్రంలో కూల్చివేసింది. అది కూలిన ప్రదేశంలో సెన్సర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించినట్లు యుఎస్ వెల్లడించిన విషయం విదితమే.

## కలవరపెడుతున్న కొత్త కరోనా కేసులు ప్రపంచంలో 67.83 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 17:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ అక్కడక్కడా కనిపిస్తున్నాయి. కొత్తకేసులతోనే సర్వత్రా కలవరం వ్యక్తం అవుతోంది. ఇటీవలికాలంలో వెల్లువెత్తిన వేరియంట్లు, ఉపవేరియంట్లవల్లనే కొత్తకేసులు మళ్లీ పెరుగుతున్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 67.83 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 67.88 లక్షలమంది చనిపోయారు. మరో 40,933 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.09 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.56 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. చమంరో 6450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.27 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.41 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 16.06 లక్షలమంది చనిపోయారు. మరో 8066 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.38 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 15.34 లక్షలమంది చనిపోయారు. మరో 15,580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లకుపైగా ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.49 లక్షల మంది చనిపోయారు. మరో 10,218 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా 4,41,587 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకపైగా బాధితులుంటే వారిలో 2,58,562 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,60,734మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,936 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,30,856 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈదేశాలునివేదికలు పంపించినట్లు తెలుస్తోంది.

**67.88 లక్షలకు చేరుకున్న మరణాలు**

## గుజరాత్‌లో 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహం నేడు ప్రారంభించనున్న సిఎం భూపేంద్ర పటేల్


**గాంధీనగర్, ఫిబ్రవరి 17:** గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలోని ప్రసిద్ధ సుర్‌సాగర్ సరస్సు మధ్యలో 12 కోట్ల రూపాయల ఖరీదైన 17.5 కేజీల బంగారుపూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. లోని మంజల్‌పూర్ ఎమ్మెల్యే యోగేష్ పటేల్ ఆధ్వర్యంలోని సత్యం శివం సుందరం సమితి అనే ట్రస్ట్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. 1996లో ప్రారంభమైన ఈ విగ్రహ పనులు 2002లో పూర్తయ్యాయి. అయితే ఈ విగ్రహాన్ని అప్పుడు బంగారుపూతతో ఏర్పాటు చేయలేదు. రాగితో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం 2012లో ప్రజలకు అంకితం చేసిన 15 ఏళ్ల తరువాత ఈ విగ్రహానికి బంగారుపూత వేయాలని స్వర్ణసంకల్ప్ ఫౌండేషన్‌కి ఓ ఆలోచన వచ్చింది. అయితే ఇది అసాధ్యం అని అప్పుడు ఎమ్మెల్యే యోగేష్ పటేల్ అన్నారు. అయితే చివరికి దీనికి బంగారుపూతకి అంగీకరించారు. దీనికోసం ఈ ఫౌండేషన్‌కి ప్రజల నుంచి విరాళాలు కూడా వచ్చాయి. 17.5 కేజీల బంగారాన్ని విగ్రహానికి పూతకోసం వినియోగించిన విషయాన్ని ఎమ్మెల్యే పటేల్ తాజాగా బయటపెట్టారు. ఆ బంగారుపూతకి రూ.12కోట్లు ఖర్చు అయిందన్నారు. వడోదరలో ఏటా నిర్వహించే శివుడి ఊరేగింపు సుర్‌సాగర్ దగ్గర ముగుస్తుంది. అప్పుడు



విగ్రహం దగ్గర హారతి ఇవ్వబడుతుంది. బంగారు పూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల శివుని విగ్రహాన్ని మహాశివరాత్రి సందర్భంగా అధికారికంగా వడోదరకి అంకితం చేయనున్నారు సిఎం భూపేంద్ర పటేల్.

## నా కూతురి పేరు మరెవరికీ ఉండొద్దు: కిమ్ హుకుం

**ప్యాంగాంగ్, ఫిబ్రవరి 17:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ అంటే ప్రపంచ దేశాలే కాదు సొంత ప్రజలు కూడా భయపడుతారు. ఆయన నిర్ణయాలు అలా ఉంటాయి. తాజాగా కిమ్ ప్రభుత్వం విధించిన కొత్త ఆంక్షలు ఉత్తరకొరియాలో కొంతమంది అమ్మాయిలు, మహిళలకు ఇబ్బందికరంగా మారాయి. కిమ్ కూతురు 'జు ఏ' పేరు దేశంలో మరెవరికీ ఉండొద్దని, అలాంటి పేరు ఎవరికి ఉన్నా..వారు వెంటనే మార్చుకుని వేరే పేరు పెట్టుకోవాలని కిమ్ ప్రజలకు హుకుం జారీ చేశారు.'జు ఏ' అనే పేరుతో ఉన్న మహిళతో పాటు, అదే పేరు పెట్టుకున్న 12యేళ్ల చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం నోటీసులు పంపింది. వెంటనే పేర్లు వమార్చుకోవాలని సూచించింది.



జనన ధ్రువీకరణ పత్రం కూడా మార్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో జు ఏ పేరు ఉన్న వారు మాకేంజీ బాధ..అనుకుంటున్నారు. గత్యంతరం లేక పేరు మార్చుకుంటున్నారు. కిమ్ కూతురు జు ఏ కొద్ది రోజులుగా తండ్రితో పాటు ముఖ్య కార్యక్రమాలకు హాజరవుతున్నారు. దీంతో కిమ్ తర్వాత ఉత్తరకొరియాను పాలించబోయేది ఆమే అని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఉత్తరకొరియాలో ప్రజలు పేర్లు మార్చుకోవాలని అధినేతలు హుకుం జారీచేయడం ఇది తొలిసారేం కాదు. కిమ్11-సంగ్ పాలనలో కూడా ప్రజలు ఆయన పేరును పెట్టుకోకూడదనే రూల్ ఉండేది. కిమ్ జోంగ్ ఉన్ అధికారం చేపట్టాక కూడా తన పేరుతో పాటు, తన భార్య పేరు సోల్-జు పేరు ఎవరికీ ఉండొద్దని నిబంధన తీసుకొచ్చారు. అప్పటికే ఆ పేరు ఉన్నవారు మార్చుకోవాలని తేల్చి చెప్పారు.

## మహారాష్ట్ర ఎమ్మెల్యేల అనర్హత కేసు ఉద్ధవ్ థాక్రే వర్గానికి సుప్రీంలో షాక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** నబం రెబియా తీర్పును పునఃపరిశీలన కోసం ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి పంపాలన్న శివసేన థాక్రే వర్గం విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం నిజానిజాల గురించి తెలుసుకోకుండా పునఃపరిశీలనకు పంపలేమని చెప్పింది. శివసేన థాక్రే, ఏక్‌నాథ్ షిండే వర్గం మధ్య విభేదాల గురించి ఫిబ్రవరి 21న విచారణ చేపడతామని శుక్రవారం పేర్కొంది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్‌కున్న అధికారాలపై అరుణాచల్ ప్రదేశ్‌లోని నబం రెబియా కేసులో 2016లో సుప్రీం తీర్పు చెప్పింది. ఈ తీర్పు ప్రకారం శాసనసభ స్పీకర్‌ను తొలగించిన నిర్ణయం సభలో పెండింగ్‌లో ఉన్న సమయంలో ఎమ్మెల్యేలపై అనర్హత వేలు వేసే అధికారం సభాపతికి ఉండదు.



దీని ఆధారంగా తమపై స్పీకర్ వేసిన అనర్హత వేటు చెల్లదని ఉద్ధవ్ థాక్రేపై తిరుగుబాటు చేసిన షిండే వర్గం ఎమ్మెల్యేలు వాదించారు. దీంతో న్యాయస్థానం వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. అయితే దీన్ని థాక్రే వర్గం సవాల్ చేసింది. రెబియా కేసులో తీర్పును పునఃసమీక్షించాలని, విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని కోరింది. కానీ సుప్రీంకోర్టు ఇందుకు నిరాకరించింది. కేసు యోగ్యతలు తెలుసుకోకుండా అలాంటి సూచన చేయలేమని స్పష్టం చేసింది.

# ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు దాఖలైన నామినేషన్లు

## - రిటర్నింగ్ అధికారి, జిల్లాకలెక్టర్ కేతన్‌గార్గ్


ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్సీ కత్తి శ్రీనివాసులు

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు ఆరు నామినేషన్లు దాఖలైనాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో కడప-అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ శాసనమండలి ఎన్నికలకు సంబం ధించి శుక్రవారం రోజు ఆరు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. నేడు దాఖలైన నామినేషన్లలో కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికిగాను ఇండిపెండెంట్ అభ్యర్థులుగా (ఐదుగురు) టి.మల్లేష్‌యాదవ్, వంకిరి రామచంద్రుడు, నాగస్వరం నరసింహం, పట్టుపోగుల పవన్‌కుమార్, సల్కాపురం అమృత్‌కుమార్‌లు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఉపాధ్యాయుల నియోజకవర్గానికిగాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

# తుది దశకు చేరుకున్న చిగిచెర్ల-ధర్మవరం డబ్లింగ్ రైలు మార్గం పనులు

## పనులను పరిశీలించిన డిఆర్ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుత్తి-ధర్మవరం సెక్షన్‌లోని చిగిచెర్ల-ధర్మవరం స్టేషన్‌ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే ముందస్తు నాన్-ఇంటర్లాకింగ్/నాన్ ఇంటర్లాకింగ్ సాంకేతిక పనులను డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, రైల్వే ఎలక్ట్రిఫికేషన్, రైట్స్, డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 22 వరకు మచిలీపట్నం నుంచి ధర్మవరంకు బయల్దేరే నెంబర్ 17215 ఎక్స్ ప్రెస్, ఈనెల 23 వరకు ధర్మవరం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్ రైళ్లను వారం రోజులపాటు అనంతపురం-ధర్మవరంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే.. ఈ నెల 18, 21 తేదీల్లో తిరుపతి నుంచి అమ్రావతి వెళ్లే నెంబర్ 12765 ఎక్స్‌ప్రనెస్‌ను, 20 తేదీల్లో అమ్రావతి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12766 ఎక్స్‌ప్రెస్‌ను, 20 తేదీల్లో తిరుపతి-సికింద్రాబాద్ -తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 12769/70, ఈ నెల 18న కాచిగూడ నుంచి మదురై వెళ్లే నెంబర్ 17615 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19న మధురై నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17616 ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరుపతి, రేణిగుంట, గుత్తి, డోన్‌లో మీదుగా మళ్లించారు. ఈ నెల 19న తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12731 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18న, సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12732 ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరుపతి రేణిగుంట గుత్తి సులేహళ్లిల మీదుగా మళ్లించారు. 28, 31 తేదీల్లో ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్లే నెంబర్ 16339 ఎక్స్‌ప్రెస్‌ను, 20, 31 తేదీల్లో నాగర్‌కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 17340 ఎక్స్‌ప్రెస్ రైళ్లను గుంతకల్లు, రేణిగుంట, తిరుపతిల మీదుగా మళ్లించారు.
ఈ నెల 20న అజ్మీర్ నుంచి బెంగుళూరు వె ళ్లే నెంబర్ 16531 ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 16542 ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 19న బెంగుళూరు నుంచి జోధ్‌పూర్ వెళ్లే నెంబర్ 16534 ఎక్స్‌ప్రెస్‌ను,
ఈ నెల 21 వరకు హుబ్లీ-మైసూర్-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైళ్లను హుబ్లీ, యశ్వంతపూర్‌ల మీదుగా, ఈ నెల 19న, అకోల నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07606, ఈ నెల 19 వరకు ముంబై నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 11301 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం, నాగసముద్రం, పెనుకొండ మీదుగా మళ్లించారు.

# ముక్త్యాలలో శివరాత్రి వేడులకు భారీ ఏర్పాట్లు, బందోబస్తు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని శ్రీభవానీ ముక్తే ్యశ్వరస్వామి వారు కొలువుతీరిన ముక్తే ్యశ్వరపురం (ముక్తా ్యల) గ్రామంలో అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వ యంత్రాంగం పూర్తిచేసి సన్నద్ధమైంది. కాశీలోని గంగానది ఉత్తరవాహిణిగా ప్రవహిస్తున్నట్లే దక్షిణాదిన కృష్ణానది కేవలం ముక్తా ్యల ప్రాంతంలోనే ఉత్తరవాహిణిగా ప్రవహిస్తుండటంతో ఈక్షేత్రాన్ని ముక్తిక్షేత్రంగా భక్తులు ప్రాచీన కాలం నుండి ఆరాధిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దులోని ముకా్త ్యల క్షేత్రంలో ఈశ్వరుడు భవానీ ముక్తేశ్వరునిగా కొలువుతీరి నిత్యపూజలు అందుకుంటున్నాడు. అయితే ప్రతి శివరాత్రికి ఈక్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి, పితృదేవతలకు పిండప్రధానాలు సమర్పించి, శ్రీభవానీ ముక్తే ్యశ్వరస్వామి వారిని సేవించి తరిస్తుంటారు. దాదపు 50 వేల నుండి 70 వేల వరకు భక్తులు ఈక్షేత్రానికి కుటంబాలతో రానున్న సందర్భంగా గ్రామ పంచాయితీ, రెవిన్యూ,


శివరాత్రి వేడుకలకు సిద్ధమైన ముక్త్యాల కృష్ణానది ఘాట్

పోలీస్, దేవాదాయధర్మాదాయ తదితర సంబంధిత శాఖల అధికారులు పూర్తి బాధ్యతాయుతంగా ఈఇక్కడ విధులు నిర్వర్తించాల్సి వుంటుంది. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి ఆధ్వర్యంలో చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు. నదిలో పుణ్యస్నానాలు ఆచరించే వారి సౌలభ్యం కోసం ఒడ్డున ప్రత్యేక జల్లు స్నానాల ఏర్పాట్లు కూడా చేశారు. నదిలో ప్రమాదాలు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవటంతోపాటు గజ ఈతగాళ్ళను కూడా ఏర్పాటుచేశారు. స్నానఘట్టాల వద్ద పడవలు అడ్డుపెట్టి లోతులోకి ఎవ్వరూ వెళ్ళ కుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం కబ్జా

## బడ్డీకొట్టును తొలగించి ట్రాక్టర్‌పై తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఆక్రమించటం, అధికారులు స్పందించకుండా అధికారపార్టీ వారి ఆదేశాలను శిరసావహించి దాసోహం కావటం వల్ల అడ్డగోలుగా ఆక్రమణలు జరిగిపోతున్న వైనం గురించి అందరికీ తెలిసిందే. అయితే గురువారం రాత్రి ఏకంగా మున్సిపల్ పాత కార్యాలయ ప్రహరీగోడను కూలగొట్టిమరీ బడ్డీకొట్టును కోదాడ రహదారివైపు ఏర్పాటుచేశారు. తెల్లవారేసరికే మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఆక్రమిత బడ్డీ కన్పించటం ప్రజానీకాన్ని విస్మయపర్చింది. దీనిపై సామాజిక మాధ్యమాల్లో కూడా సమాచారంవైరల్ అయ్యింది. మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ఇన్‌ఛార్జి ఉలిసి శివకోటేశ్వరరావును కలుసుకుని ఆక్రమణపై లిఃతపూర్వకంగా ఫిర్యాదుచేశారు. ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్‌లో కూడా కట్టడాలు జరుపుతుండటంతో ఇక్కడ కూడా ఏవిధమైన నిర్మాణాలు, ఎందుకు చేస్తున్నారో వెల్లడించాలంటూ టిడిపి కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, నకిరికంటి వెంకట్, సంగెపు బుజ్జిబాబు, గొట్టె నాగరాజు, టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, సూర్యదేవర రాంప్రసాదు, గెల్లా వైకుంతేశ్వరరావు కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. కాగా మున్సిపల్ కార్యాలయ ఆక్రమణపై చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రి ఆక్రమించారని దీనిపై కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు పంపారని తెలిపారు. ఆ క్రమిత బడ్డీని తొలగిస్తామన్నారు. జరిగిన సంఘటనపై శాఖాపరమైన విచారణ కూడా జరుపుతున్నామన్నారు. అలాగే ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్


మున్సిపల్ కమిషనర్ శివకోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు

ఇన్ అవుట్ గేట్ మధ్యగల ఖాళీ స్థలంలో దాతల సహాయంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఒక వాటర్‌ప్లాంట్, అలాగే గ్రీనరీని ఏర్పాటుచేస్తున్నట్లు స్పష్టంచేశారు. ఆర్టీసి అనుమతితో వాటర్‌ప్లాంట్, గ్రీనరీ ఏర్పాటుకు సేకరించిన స్థలంలో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కాగా మధ్యాహ్నం మున్సిపల్ సిబ్బంది ప్రొక్లేనర్‌తో బడ్డీని పెకలించి ట్రాక్టర్‌పై వేసి ఆక్రమిత ప్రాంతం నుండి తొలగించారు. అధికారపార్టీకి, పార్టీ నాయకులకు ప్రజల్లోగల మంచిపేరు చెడగొట్టేందుకు కొందరు ఆక్రమణలు చేస్తున్నారని అధికారపార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

# విశాఖలోని రుషికొండ తవ్వకాలపైకేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులతో కేంద్రం పర్యావరణ, అటవీశాఖ(ఎంవోఈఎఫ్) కమిటీ

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలోని రుషికొండ తవ్వకాలపై నిజాలను వెలుగులోకి తీసుకుని వచ్చేందుకు హైకోర్టు సూచన మేరకు కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులతో కేంద్రం పర్యావరణ, అటవీశాఖ(ఎంవోఈఎఫ్) కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని డిప్యూటీ సోలిసిటర్ జనరల్(డీఎస్‌జీ) హరినాథ్ ఏపీ హైకోర్టుకు నివేదించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వీవీఎస్ఎస్ శర్మ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్త డి.సౌమ్య, నేషనల్ సెంటర్ ఫర్ సస్టెయినబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్ శాస్త్రవేత్త డాక్టర్ మాణిక్ మహాపాత్ర, కేంద్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కార్యనిర్వహణ ఇంజినీర్‌తో కమిటీ ఏర్పాటు చేసినట్లు నివేదించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, నివేదిక ఇచ్చేందుకు 8 వారాల సమయం కావాలని కోరారు.
నాలుగు వారాల్లోనే నివేదిక ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణను మార్చి16కి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.జయ సూర్యతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది.
విశాఖలోని రుషికొండ తవ్వకాలపై పర్యాటక పునరుద్ధరణ ప్రాజెక్టు అభివృద్ధి పేరుతో విచక్షణారహితంగా తవ్వేస్తూ పరిధికి మించి నిర్మాణాలు చేపడుతున్నారంటూ విశాఖ తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణ. జనసేన కార్పొరేటర్ పీవీఎల్ఎన్ మూర్తి యాదవ్ వేర్వేరుగా పబ్లిక్ లిటిగేషన్ పిటిషన్లు వేసారు.

# శ్రీస్వామి అమ్మవార్లకు మార్కండేయ వంశీకుల పట్టువస్త్రాలు


స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న శివభక్త మార్కండేయ వంశీకులు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దివ్య లీలా కళ్యాణోత్సవము సందర్భముగా కళ్యాణ మహోత్సవానికి ఆనవాయితీ ప్రకారం శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టువస్త్రాలు సమర్పించారు. మార్కండేయ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, రాధా దంపతులు, మార్కండేయ ట్రస్ట్ చైర్మన్ హైకోర్టు ఆర్బిటరేటర్ దామర్ల వెంకట నరసింహంలు చేనేత వస్త్ర నివేదన చేశారు. ట్రస్ట్ సభ్యులు పవిత్ర పట్టు నేత వస్త్రాలు, పసుపు కుంకుమలు, విభూతి, ఫలపుష్పాలు తదితరములను 14 సాంప్రదాయ వెదురు బుట్లలలో తలపై పెట్టుకొని ఆలయానికి రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి, స్వామి అమ్మవార్లకు పూజాధికాలు, అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. వీరికి వేదపండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్, ఈవోలు శివభక్త మార్కండేయ వంశీకులకు ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, మంగళగిరి చేనేత ప్రముఖులు అందే నాగప్రసాద్, దామర్ల కుబేరస్వామి తదితరులు పాల్గొన్నారు. అదే క్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఈఈ లింగం రమాదేవి మరియు సహాయక ఇంజనీరింగ్ సిబ్బంతో కలసి పిండ ప్రధాన ఘాట్ మరియు స్నాన సదుపాయాలు, శానిటేషన్ వగైరాలను పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు.

**- నిత్యాన్నదాన పథకానికి విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మ సన్నిథిలోని నిత్యాన్నదాన పథకానికి ఎన్‌టిఆర్ జిల్లా, కంభంపాడుకు చెందిన చౌట జస్వంత మరియు కుటుంబ సభ్యులు రూ.1,01,116/-లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి


ఆశీర్వచన మండపంలో పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్

స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :**
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ వారిని స్వాగతించి, దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి, ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.

# ఎన్నికల నియమావళి పర్యవేక్షణ కోసం ప్రత్యేక టీమ్‌లు

## - జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) కేతన్‌గార్గ్

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో:** జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ (ఎఫ ఏసి) కేతన్‌గార్గ్‌ప్రెస్ మీట్ నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 09వ తేది ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన రోజు నుంచి ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలును పర్యవేక్షించేందుకు టీంలు ఏర్పాటు చేశామన్నారు. ఎంపిడిఓల నేతృత్వంలో మండలానికొక టీమ్ ఏర్పాటు చేశామన్నారు. మున్సిపాలిటీలతో కలుపుకుని జిల్లాలో మొత్తం 39 టీంలు నిరంతరం కోడ్ అమలును పర్యవేక్షిస్తున్నాయన్నారు. ఇవిగాక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు నియమించామన్నారు. ప్రశాంతంగా కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ : నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు రెండు నామినేషన్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 6 నామినేషన్లు అందాయన్నారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికకు 84 కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 33 కేంద్రాలు, స్థానిక సంస్థల ఎన్నికకు 3 కేంద్రాలు ఎంపిక చేశామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక విధానంలో జరిగే ఎన్నికలలో ఓటు వేసే విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేదని, అయితే ప్రతి అభ్యర్థి ప్రత్యేక బ్యా ంకు అకౌంటు తెరవాల్సి ఉంటుందన్నారు.
అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. అయినప్పటికీ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సిఐ రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లు మే వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రానున్న వేసవిలో ప్రయాణికుల రద్దీని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని మే నెల ఆఖరు వరకు పొడిగించినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోలాకు బయల్దేరే నెంబర్ 07605 ప్రనత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మే 26 వరకు పొడిగించారు. అలాగే త్రపి ఆదివారం ఆకోలా నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్07606 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మే 28 వరకు, ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 07607 ఎక్స్‌ప్రెస్‌ను మే 29 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07608 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మే 30 వకు, ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్07631 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మే 27 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07632 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 28 వరకు ప్రతి సోమవారం హైదరాబాద్ నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్07643 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మే 29 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07644 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 30 వరకు, త్రపి శుక్రవారం విజయవాడ నుంచి నాగర్‌సోల్‌కు బయల్దేరే నెంబర్ 07698 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 26 వరకు, ప్రతి శనివారం నాగర్‌సోల్ నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 07699 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 27 వరకు పొడిగించారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కాకినాడటౌన్ నుంచి లింగంపల్లికు బయల్దేరే నెంబర్ 07445 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మే 31 వరకు, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టన్‌కు బయలుదేరే నెంబర్ 7446 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 01 వరకు, ప్రతి తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర ఆదివారాల్లో మచిలీపట్నం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07185 ఎక్స్‌ప్రెస్‌ను మే 28 వరకు, సికింద్రాబాద్ నుంచి మచిలీప్నటం వెళ్లే నెంబర్ 07186 ఎక్స్‌ప్రెస్‌ను మే 28 వరకు, అలాగే తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 28 వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 29 వరకు పొడిగించారు. ప్రతి ఆది, సోమ, బుధ, శుక్ర వారాల్లో మచిలీపట్నం నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్07095 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 31 వరకు, ప్రతి సోమ, మంగళ, గురు, శని వారాల్లో తిరుపతి నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 07096 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 01 వరకు నడుపుతున్నట్లురైల్వే వర్గాలు వివరించాయి.

# పొత్తులపై బిఆర్ఎస్‌తో మాట్లాడలేదు

- సిపిఎంతో కలిసి పనిచేయాలని నిర్ణయించాం
- రాష్టంలో ఎవరు అధికారంలోకి రావాలో నిర్ణయించేది కమ్యూనిస్టులే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్రంలో పొత్తులపై ఇప్పటి వరకు భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)తో ఇప్పటి వరకు మాట్లాడలేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తులపై కొన్ని పత్రికల్లో తప్పుడు వార్తలు వస్తున్నాయని తెలిపారు. తాము ఇప్పటి వరకు కేవలం సీపీఎంతో మాత్రమే మాట్లా డామని.. వారితో కలిసి పని చేయా లని నిర్ణయించినట్లు తెలిపారు.




రాష్ట్రంలో ఎవరు అధికా రంలో రావాలో నిర్ణయించేది కమ్యూనిస్టులేనని చెప్పారు. ఇందుకు సంబం ధించిన విషయాలను ఆయన పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ తదితరులతో కలిసి శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యా లయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రబీలో రైతులకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయడం లేదని.. దీంతో రైతులు వేసిన పంటలకు నీరు అందడం లేదన్నారు. కాబట్టి ప్రభుత్వ రబీ పంటకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ ఛార్జీలను పెంచొద్దని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై ఎవరితోనూ చర్చించకుండా ఏకపక్షంగా పెం చారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది రాకుండా, భారం పడకుండా విద్యుత్ ఛార్జీలను పెంచకుండా చర్యలను తీసుకోవాలన్నారు. ఆర్టీసీల్లో యూనియన్లకు గుర్తిం పు ఎన్నికలు లేవని.. గుర్తింపు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూనియన్ ఏర్పాటు అనేది కార్మికుల ప్రాథమిక హక్కు అని.. దానిని వారికి కల్పించాలని అన్నారు. పోలీసు నియామకాల్లోని లోపాలను సరిచేయాలని.. ఎక్కడ లేని నిబంధనలను తొలగించి అందరికీ ఉపయోగకరంగా ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పొత్తులకు సంబంధించి బీఆర్ఎస్‌తో ఇప్పటి వరకు ఎలాంటి చర్చలు జరపలేదని సాంబశివరావు స్పష్టం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు మద్ధతు ఇచ్చామన్నారు. బీజేపీని ఓడించేందుకు మాత్రమే మద్ధతు ప్రకటించామన్నారు. బీఆర్ఎస్‌కు మునుగోడులో మద్దతిచ్చినప్పటికీ అనేక ప్రజా సమస్యలపై పోరా టం చేస్తున్నామన్నారు. పొత్తు లు.. పోరాటం.. రెండూ వేర్వే రని తెలిపారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతు న్నారని కూనంనేని మండి పడ్డారు. రోజుకొక పార్టీ మారే వారు.. అనామకులు మా గురించి మాట్లాడితే పట్టించుకో బోమని స్పష్టం చేశారు. ఎవరికిష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతుంటే తమ మనోభావాలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. తామేదో రెండు సీట్లు.. మూడు సీట్లో అడిగినట్టు పత్రికల్లో రాస్తున్నారని అది కరెక్ట్ కాదన్నారు. త్వరలోనే పొత్తులపై స్పష్టంగా చెబుతామన్నారు. ఇప్పటి వరకు పొత్తులపై చర్చలే జరగలేదన్నారు. సీపీఐ నేతలు కొద్ది రోజుల క్రితం సీపీఎంతో చర్చించామన్నారు. వారితో కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. త్వరలోనే తాము ఖమ్మంలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు. తాము బలంగా ఉన్నచోట తప్పకుండా పోటీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి రావాలో సీపీఎం, సీపీఐ నిర్ణయించేస్థితిలో ఉన్నాయన్నారు.

# బాబూజి సినిమా తొలి షెడ్యూల్ పూర్తి

**దర్శకుడు దిలీప్‌రాజా**

**తెనాలి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త :** మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజ్జీవన్‌రామ్ బయోపిక్ తొలి షెడ్యూల్ పూర్తి అయినట్లు దర్శకుడు దిలీప్‌రాజా పేర్కొన్నారు. శుక్రవారం రత్నఫార్చ్యూన్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో దిలీప్‌రాజా మాట్లాడుతూ బాబుజగజ్జీవన్‌రామ్‌పై రూపొందించే బయోపిక్ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా షూట్ చేయాల్సి ఉన్నందున సినిమా పూర్తి కావడానికి సంవత్సరం వ్యవధి పడుతుందని అన్నారు. ఇందులో ప్రధానంగా సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్‌పేట్, జవహర్‌లాల్‌నెహ్రూ, ఇందిరా గాంధీ, భగత్‌సింగ్ పాత్రలు ఉన్నందున ఆయా పాత్రలకు న్యాయం చేయగల నటీనటుల కాల్‌షీట్‌లు ఖరారు చేసుకుని 2వ షెడ్యూల్ ప్రారంభిస్తామన్నారు. సుభాష్‌చంద్రబోస్ పాత్రకు ప్రకాష్‌రాజ్ డేట్స్ కోసం నిరీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రకాష్‌రాజ్ కాల్‌షీట్ ఇచ్చిన వెంటనే రెండవ షెడ్యూల్ ప్రారంభిస్తామన్నారు. గతంలో అంబేద్కర్ జీవిత చర్త్రిర తీయడం జరిగిందని, ఆ సమయంలో కూడా ఆయా పాత్రలకు న్యాయం చేయగల నటీనటులను ఎంపిక చేసుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉందన్నారు. మిల్టరీ ప్రసాద్ జగజ్జీవన్‌రామ్ టైటిల్‌రోల్ పాత్రను పోషిస్తుండగా ఆయన కుమార్తె మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ పాత్రను, సీనియర్ నటి తాళ్ళూరి రాజేశ్వరి పోషించారని దిలీప్‌రాజా తెలిపారు. ప్రకాష్‌రాజ్ సరసన సుభాష్‌చంద్రబోస్ భార్య పాత్రలో సుహాసిని, హిందీ, తమిళ, కన్నడ బాష నటీనటులు బాబుజీ చిత్రంలో వివిధ పాత్రలకు ఎంపిక చేయనున్నట్లు దిలీప్‌రాజా తెలిపారు. సినిమాను పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లోని లోకేషన్లలోనే చిత్రీకరిస్తామని స్పష్టం చేశారు. బయోపిక్ చిత్రంగా రూపొందిస్తున్న కమర్షియల్ రేటింగ్ కోసం పాటలను ఇతర ప్రాంతాల్లో చిత్రీకరిస్తామన్నారు. సమావేశంలో బాబూజి పాత్ర దారి మిల్టరీ ప్రసాద్, భాను, తదితరులు పాల్గొన్నారు.



# 19న మెడ్‌స్టార్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**తెనాలి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త :** స్వర్గీయ యడ్లపాటి వెంకట్రావు ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని గాంధీనగర్‌లోని యడ్లపాటి వెంకట్రావు నివాసం వద్ద ఈనెల 19వ తేదిన ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటలకు మెడ్‌స్టార్ హాస్పటల్స్ వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా సూపర్‌స్పెషాలిటీ వైద్య బృందం డాక్టర్ బి.విజయచైతన్య, చీఫ్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎల్.గౌతమ్ ముకేష్, ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ ఉదయ్‌కిరణ్, పల్మనాలజిస్టు తదితర వైద్య నిపుణులు పాల్గొంటారని, రూ.5వేలు విలువ చేసే గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యడ్లపాటి తేజ కోరారు.

# నేడు రామేశ్వరాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

**తెనాలి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గంగానమ్మపేటలోని శ్రీరామేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం వేలాదిగా పాల్గొనే భక్తులకు అన్నప్రసాద విరతణ చేయనున్నట్లు సంఘ అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

**కొల్లిపర,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**

మహాశివరాత్రి ఉత్సవాలు మండంలోని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లోభాగంగా శివాలయాల్లో వివిధ అభిషేకాలు నిర్వహించి శ్రీపార్వతీ పరమేశ్వర్లకు ఘనంగా పూజలు చేసారు. వల్లభాపురం, మున్నంగి ,తూములూరు, దావులూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం, అత్తోట,చివలూరు,సిరిపురం, దంతలూరు గ్రామాల్లోని శివాలయాల్లో పండితులు తెల్లవారు జామునుంచే వివిధ అభిషేకాలు నిర్వహించి శివలింగాన్ని సుందరంగా తీర్చి దిద్దారు.మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్త్వేశ్వరస్వామి దేవస్థానంలో పండితులు సుప్రభాతసేవ,అష్టోత్తర,గరికపూజ,ఏకాదశ రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించారు.





# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**కొల్లిపర,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** సచివాలయం సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తహశీల్దార్ నాంచారయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొమ్మువాని పాలెం ,అన్నవరం సచివాల యాన్ని ఎంపిడిఓ శ్రీనివాసులతో కలసి తనిఖీ నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ సచివాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలను ఇబ్బంది పెడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయానికి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి సమాతావాణి,పంచాయతీ కార్యదర్శి శంకరరావు,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధి కోసం పాఠశాలలకు తగిన సదుపాయాలు

**ఏపి స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమీషనర్ భాస్కర్**

**కొల్లిపర,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**

విద్యాభివృద్ధి కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు తగిన సదుపాయాలు కల్పించనున్నట్లు ఏపి స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమీషనర్ భాస్కర్ పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం



ప్రాధమిక పాఠశాలలో ప్రహరిగోడ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.పాఠశాలలో కావాల్సిన మౌళిక వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయటానికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డిఈఓ పి.శైలజ,ఏపిసి అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి,ఎంఈఓ వెంకటేశ్వర్లు,ఈఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధరలేదు, దిగుబడి లేదు..మిగిలింది అప్పులే అంటున్న మిర్చి రైతులు

**యడ్లపాడు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**

మండలంలో పరిధిలోని రైతులు పండించే ప్రధాన పంటలు ప్రత్తి, మిర్చి ఎక్కువగా సాగుచేస్తుంటారు. అందులోను మిర్చి పంటకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి అధిక ఖర్చులను భరించి సాగును నిర్వహిస్తున్నారు. వాణిజ్య పంటలు కావటం నాణ్యతను బట్టి ధరలు అత్యధికంగా ఉంటాయని వీటిపై ఎక్కువగా రైతులు ఆశపడుతుంటారు. కాని గత సంవత్సరం ధరలు లేక పూర్తిగా నష్టపోయామని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు ఒక మోస్తరుగా పడటంతో పైరులు వేయటం జరిగిందని, కాని ప్రకృతి వైపరిత్యాలు కారణంగా మరో వైపు ఎరువుల ధరలు, కూలీల అధిక రేట్లు వల్ల మోయలేని భారం పడిందని, దీనికి తోడు అధిక పెట్టుబడులు మరో రకంగా రైతులను కుంగదీసాయని, మండలంలోని తిమ్మాపురం, చేంఘీసీఖాన్‌పేట, సొలస, యడ్లపాడు, లింగారావుపాలెం, సందెపూడి, గుత్తావారిపాలెం గ్రామాలలో అధికంగా మిర్చిసాగు నిర్వహిస్తున్నారు. మొత్తం సుమారు 600 హెక్టార్లల్లో రైతులు సాగు చేస్తున్నారు. ఏడాదికేడాదికి పెట్టుబడులలో అధిక బరువు పడుతున్నదని, కాని ధరలు, దిగుబడులు మాత్రము పడిపోతున్నాయని, వీటి ప్రభావమువల్ల తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోయి అధిక భారంగా తయారైందని అంటున్నారు. సకాలంలో వర్షాలు లేక పోవటంతో అధిక వ్యయప్రయాసలకు వడిసి రెండు మూడు ఇంజన్ల ద్వారా నీటిని అందించిన పరిస్తితులు లేక పోలేదని, అయినా ఫలితం వీసవంతైనా కనబడటం లేదని వారు విలవిల లాడుతున్నారు. వీటన్నిటికి తోడు పైరుపై వైరస్ తెగుళ్ల వ్యాపించటంతో కాయలో నాణ్యతా శాతం తగ్గి పోతున్నదని, వీటి వలన ధరలు పలికే అవకాశం కనబడటం లేదని రైతులు నిరాశ చెందుతున్నారు.



# ఏపి ఎస్ఆర్ఎం లో "పారి బిజినెస్ స్కూల్"

**మంగళగిరి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం సాయంత్రం వర్సిటీ యాజమాన్యం "పారి బిజినెస్ స్కూల్"ను ఘనంగా ప్రారంభించింది.ఉత్తరాది రా ష్ట్రాల్లో పేరున్న కెరీర్ 360 ఎడ్యుకేషన్ పోర్టల్ వ్యవస్థాపక ఛైర్మన్ మహేష్ పేరి,బార్ క్లేస్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాల అయ్యర్లు ముఖ్యఅతిధులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి పారి బిజినెస్ స్కూలును ప్రారంభించారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన స్కూల్ ప్రారంభ సదస్సులో మహేష్ పేరి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తునా న్నయని,విద్యార్థులు టెక్నాలజీ ప్రయోజనాలను అందిపుచ్చుకొని పోటీ ప్రపంచంలో రాణించాలన్నారు.వినమ్రత పెద్దల పట్ల గౌరవం విద్యార్థుల ఉన్నతికి దోహదపడతాయన్నారు.బార్ క్లేస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ బాల అయ్యర్ మాట్లాడుతూ,ఇంజినీరింగ్ చదువులు పూర్తయ్యాక,హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం విదేశాలకు వెళ్ళే విద్యార్థులు అన్నింటా అవగాహన కలిగి సరైన యూనివర్సిటీలను ఎంపిక చేసుకోవాలన్నారు.ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని నిజాయితీగా మెలగాలని సూచించారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ నికోలస్,ప్రశాంత్ మహాపాత్ర వంటి ప్రముఖుల సూచనలతో ఏపి ఎస్ఆర్ఎం ఏర్పాటు జరిగిందని,యూనివర్సిటీ అభివృద్ధికి వారందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.రీసెర్చ్ ఇంటెన్సివ్ యూనివర్సిటీగా ఏపి ఎస్ఆర్ఎంను అభివృద్ధి చేశామని,త్వరలో ఇక్కడ లా కళాశాలను కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు.న్యూయార్క్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రెసిడెంట్ అండ్ సీఈవో డాక్టర్ నికోలస్,కాలిఫోర్నియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రశాంత్ మహాపాత్రలు హాజరై ఎడ్యుకేషన్ డైరెక్టరేట్,కనా న్యమర్ రీసెర్చ్ సెంటర్లను ప్రారంభించారు.యూనివరి సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కె. అరోరా,పారి స్కూల్ డీన్ డాక్టర్ భరద్వాజ్ నూతన కోరు ్సల వివరాలను వెల్లడించారు.ఎంబిఏ,బిబీఏ,పిహెచ్ ప్రోగ్రాములను నిర్వహిస్తున్నామని వివరించారు.అనంతరం విద్యార్థులతో చర్చా గోష్ఠిలో పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేశారు.

**--టిటిడి ఆలయానికి బస్సుల వితరణ**

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డునగల వెంకటపాలెంలో టిటిడి నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ తరపున రెండు బస్సులు అందజేస్తున్నామన్నారు.విజయవాడ,గుంటూరు పట్టణాల నుంచి స్వామి దర్శనార్థం వచే ్చ భక్తుల ప్రయోజనార్థం బస్సులను అందజేస్తున్నామన్నారు.కార్యక్రమంలో అతుల్ త్రిపాఠి,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.




# 19న అవగాహన...లో ఆరోగ్య సభ

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :**

అవగాహన సంస్థ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం కండరాలు,నరాల సంబంధిత వా ్యధులపై సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఫిబ్రవరి 19ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించేబడే ఆరోగ్యసభకు ప్రముఖ నూ ్యరాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ పవన్‌కుమార్ ప్రధానవక్తగా పాల్గొంటారని తెలిపారు.డాక్టర్‌తో ముఖాముఖి కార్యక్రమంలో అనేక ఆరోగ్య అంశాలపై చర్చ జరుగుతుందని సంస్థ తెలియజేస్తుంది.ఆరోగ్యాబిలాషులందరూ ఈ సభలో పాలొ ్గనాలని సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# అదాని స్పాన్సర్ అవార్డును తిరస్కరించిన తమిళ కవయిత్రి సుకీర్తి రాణి

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** ఆర్థిక నేరగాడు గౌతమ్ అదాని స్పాన్సర్ చేసిన అవార్డును తమిళ కవయిత్రి సుకీర్తి రాణి తిరస్కరించి ఎందరికో ఆదర్శంగా నిలవడం శుభపరిణామమని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.అవార్డు ప్రకటించగానే స్వీకరించాలనుకునే వారు కోకోల్లలు ఉన్న ఈ రోజుల్లో ఆమె తాను విశ్వసించిన ఆదర్శాల మేరకు ఆ అవార్డును తిరస్కరించి భావితరాలకు కొత్త సందేశాన్ని అందివ్వడం అభినందనీయమని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

# ఇంజనీరింగ్ హాస్టల్స్‌లో ఆకస్మిక తనిఖీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి17, ప్రభాతవార్త:**

వర్సిటీలోని బాలుర వసతిగృహాలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన తనిఖీలో వసతిగృహాల్లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం గమనించారు. ఆయన వెంటే ఉన్న



కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్ధయ్య, ఇంజనీర్ కుమార్‌రాజా, డిఇఇలు జె.అప్పారావు, కె.సుబ్బారావు, ఏఇ సురేష్ కుమార్, రెసిడెన్షియల్ వార్డెన్‌లకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు ఎదురైనా సహించేది లేదన్నారు. పనిచేయని వారిపట్ల సానుభూతి అవసరం లేదనే సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. వీసి తన పర్యటనలో మెస్‌హాల్స్, డ్రైనేజ్, రెస్ట్‌రూమ్స్ ఇలా ప్రతీఒక్క విభాగాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. రానున్న వేసవిదృష్ట్యా విద్యార్థులకు నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేశారు.

# విజయవంతంగా ముగిసిన జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** వర్సిటీలోని సెంటర్ ఫర్ డా॥ అంబేద్కర్ ఛైర్ ఆధ్వర్యంలో "డా॥ బి.ఆర్.అంబేద్కర్ విజన్ ఆన్ ఎడ్యుకేషన్ - రిఫ్లెక్షన్ ఇన్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ -2020" అనే జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ముగింపు సభకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి పాల్గొని మాట్లాడారు. జ్ఞానం అనేది నిరంతర సాధన ప్రక్రియ అన్నారు. విద్యా ద్వారా సమాజం మార్పు సాధ్యమౌతుందన్నారు. జ్ఞానవంతులు గొప్పవారుగా ఎదుగుతారని అన్నారు. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణించాలన్నారు. మరొక వక్తగా పాల్గొన్న నూటా అధ్యక్షుడు, సిడిఇ డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు మాట్లాడుతూ వర్సిటీలో ఉన్న విభాగాలలో అంబేద్కర్ ఛైర్ విభాగం ప్రత్యేకమైందన్నారు. ఇక్కడ సమాజంపై పరిశోధనలు చేసే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక సమస్యలపై నిరంతరం అధ్యయనం చేయాలని పరిశోధకులకు సూచించారు. సదసు ్స డైరెక్టర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు సహకారం అందించిన అధికారులకు, పరిశోధకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈసదస్సులో సోషల్‌సైన్స్ విభాగం డీన్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ డా॥ సోమశేఖర్, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు, పరిశోధకులు పాల్గొన్నారు.




# ముట్లూరు జెడ్పి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :**

గుంటూరులో ఈనెల 14,15తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో జెడ్పిహెచ్‌ఎస్ ముటూ ్లరు స్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఫిబ్రవరి 27,28తేదీల్లో రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు



వెంకటస్వామి తెలిపారు.ఎంపికైన విద్యార్థుల్లో 8వ తరగతికి చెందిన ఎస్ రిషిత హెల్త్ విభాగంలో స్మార్ట్ బేబి ఫ్రెండ్లీ విభాగంలో,9వ తరగతికి చెందిన స్టీఫెన్ పాల్ ఆటోమెటెడ్ సోలార్ స్ట్రీట్ లైట్ ట్రాఫిక్ లైట్స్ అన్ విభాగంలో,9వ తరగతికి చెందిన దివ్యశ్రీ క్లైమేట్ చేంజ్ అండ్ ఎన్విరాన్‌మెంట్,విభాగంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టులకు ఎంపికయ్యారని తెలిపారు.బుధవారం జరిగిన సైన్స్ ఫెయిర్ ముగింపు వేడుకల్లో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి,ఆరే ్జడి సుబ్బారావు,డీఈవో శైలజ,డిఎస్ఓ శివనాగేశ్వర్ చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికేట్,బహుమతులు అందుకోవడం జరిగిందని వెంకట స్వామి తెలిపారు.జిల్లాస్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో ముట్లూరు స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడానికి కృషిచేసి,విద్యార్థులకు మంచి సూచనలు సలహాలతో గైడ్ చేసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు వి.ఎస్,రామాంజనేయులు ను జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర ్భంగా స్కూలు ఉపాధ్యాయులు,గ్రామస్థులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# నాయీ బ్రాహ్మణులకు శాసనమండలిలో స్థానం కల్పించాలి

**-నాయీ బ్రాహ్మణ జేఏసి ఏపి**

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** నాయీబ్రాహ్మణులు ఆరి ్థకంగా సామాజికంగా రాజకీయంగా అత్యంత వెనుకబాటుకు గురై ఉన్నారని,వీరికి సముచిత స్థానం కలి ్పంచేందుకు సీఎం జగన్మోహనరెడ్డి శాసనమండలిలో స్థానం కల్పిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున కు ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు వినతిపత్రం ఇచ్చి కోరారు.ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాల కళ్యాణకట్టల్లో అనాదిగా పనిచేస్తున్న క్షురకులను పరి ్మనెంట్ చేయాలని,ధనిక వర్గ పెత్తందారులు కార్పొరేట్ శక్తులు బ్యూటీ పార్లర్ పేరుతో క్షవరవృత్తిలోకి ప్రవేశించకుండా ప్రభుత్వం జీవో చేసి నాయీబ్రాహ్మణ క్షవర వృత్తిదారులకు పేటెంట్ హక్కు కల్పించి ఆదుకోవాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో బార ్బర్ షాప్ ఉన్న ప్రతి నాయీబ్రాహ్మణుకి ప్రభుత్వ జీవోను అనుసరించి 150యూనిట్లు విద్యుత్ రాయితీని అమలు చేయాలని కోరారు.సాంఘీక సంక్షేమ శాఖమంత్రి మేరుగ నాగార్జున స్పందిస్తూ సీఎం జగనో ్మహనరెడ్డి గారితో మాట్లాడి తప్పక మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.



# ఏఎన్‌యును సందర్శించిన జగ్జీవన్‌రాం మనువడు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** దేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రాం మనువడు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ కుమారుడు డా॥ అన్షుల్ అవిజిత్ శుక్రవారం వర్సిటీని సందర్శించారు. వర్సిటీలో ఉన్న జగ్జీవన్‌రాం ఛైర్‌కు వెళ్ళి అక్కడ ఉన్న పుస్తకాలను, జర్నల్‌ను పరిశీలించారు. ఛైర్ కార్యకలాపాలను ఛైర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.మధుబాబును అడిగి తెలుసుకున్నారు. అలాగే జగ్జీవన్‌రాం కాంస్య విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం వీసి ఆచార్య పి.రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో విద్యా విషయక అంశాలను చర్చించారు. తాను కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో పీహెచ్‌డి చేసినట్లు చెప్పారు. అన్షుల్‌ను వీసి ఘనంగా సత్కరించారు. వర్సిటీని సందర్శించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్ధయ్య, డా॥ రత్నాకర్, డా॥ప్రసన్నకుమార్, డా॥ భానుచంద్రా రెడ్డి, ఇంజనీర్ కుమార్‌రాజా, డా॥కొండలరావు, బ్లెస్‌లిల్, పరిశోధకులు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆసీస్‌కు వణుకుపుట్టించిన భారత్ బౌలర్లు



## 263 పరుగులకే ఆలౌట్ అయిన కంగారూలు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరుగుతున్న రెండో టెస్టులో భారత బౌలర్లు విజృంభించారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ కనీసం మూడు సెషన్లుకూడా బ్యాటింగ్ చేయలేక 263 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 81 పరుగులుచేసాడు. 125 బంతుల్లో 14 ఫోర్లు, ఒకసిక్స్‌చేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. పీటర్ హ్యాండ్స్‌కబ్ 72 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 142 బంతుల్లో తొమ్మిది ఫోర్లుకూడా బాదాడు. అర్ధసెంచరీసాధించి చివరివరకూ ఒంటరిపోరాటంచేసాడు. భారత బౌలర్లలో మహ్మద్‌షమీ నాలుగు వికెట్లు తీస్తే రవిచంద్రన్ అశ్విన్ రవీంద్రజడేజా మూడేసి వికెట్లు తీసారు. ఆస్ట్రేలియా ఆలౌట్ తర్వాత ఫస్ట్ ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ జట్టు శుక్రవారం ఆటముగిసేసమయానికి 21/9తో నిలిచింది. క్రీజులో రోహిత్‌శర్మ 13 పరుగులుచేసాడు. 34 బంతుల్లో ఒక ఫోర్‌కూడా ఉంది. కెఎల్‌రాహుల్ నాలుగు పరుగులేచేసాడు. భారత జట్టు ఇంకా 242 పరుగులు తొలి ఇన్నింగ్స్‌లో వెనకబడి ఉంది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్‌కమిన్స్ మరో ఆలోచనలేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గత వారం నాగ్‌పూర్ టెస్టులో నిరాశపరిచిన డేవిడ్ వార్నర్ 15 పరుగులుచేసాడు. 44 బంతుల్లో మూడు ఫోర్లుకూడా ఉన్నాయి. ఈరోజు పట్టుదలతో క్రీజులో నిలిచాడు. కానీ మహ్మద్‌షమీ మరోసారి రౌండ్‌ది వికెట్ ప్లాన్‌తో ఆతడిని మళ్లీ బోల్తా కొట్టించేసాడు. ఆ తర్వాత వచ్చిన మార్కస్ లబుషేన్ 18 పరుగులుచేసాడు. 25 బంతుల్లో నాలుగు ఫోర్లుకూడా ఉన్నాయి. స్టీవ్‌స్మిత్ ఇంకా పరుగులఖాతా తెరవలేదు. బంతి వ్యవధిలోనే రవీంద్రజడేజా దెబ్బకు పెవిలియన్‌చేరాడు. అలాగే ఈ మ్యాచ్‌తో ఆస్ట్రేలియా టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ట్రావిస్ హెడ్ 12 పరుగులుచేసాడు. 30 బంతుల్లో ఒకఫోర్, ఒకసిక్స్ చేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. దాంతో ఆస్ట్రేలియా టీమ్ 108/4తో ఇబ్బందుల్లోపడింది. ఈదశలో పీటర్ హ్యాండ్స్‌కబ్‌తోకలిసి ఉస్మాన్‌ఖవాజా నిలకడగా ఆడాడు. ఈజోడీ ఐదో వికెట్‌కి 59పరుగులు భాగస్వామ్యం తెచ్చింది కానీ ప్రమాదకరంగా మారిన ఖవాజానిజడేజా ఔట్‌చేయగా అలెక్స్‌క్యారీ, ముర్ఫీ, నాథన్‌లయన్(10)ఎక్కువసేపుక్రీజులో నిలవకుండా భారత్ బౌలర్లు కట్టడిచేసారు. కెప్టెన్ పాట్‌కమిన్స్ 33పరుగులుచేసి భారీ షాట్లు ఆడేస్తూ మన బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కానీ జడేజా ఆతడిని కూడా ఔట్‌చేసాడు. దాంతో చివరివరకూ హ్యాండ్స్‌కబ్ ఒక్కడే క్రీజులో నిలిచాడు. ఈ మ్యాచ్‌లోమూడు వికెట్లుతీసిన జడేజా టెస్టుల్లో 250 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు.





## ఐపిఎల్2023 షెడ్యూలు విడుదల

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 షెడ్యూలు పూర్తిగా విడుదలయింది. బిసిసిఐ అధికారికంగా శుక్రవారం విడుదలచేసింది. ఈసీజన్‌లో మొత్తం 10 జట్లు పోటీపడుతుండగా మార్చి 31నుంచి మెగా టోర్నీ ప్రారంభం అవుతుంది. ఫస్ట్‌మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా రాత్రి 7.30 గంటలకు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు ఢీకొంటోంది. లీగ్‌దశలో మొత్తం 70 మ్యాచ్‌లు ఉండగా వీటిలో 18 డబుల్ హెడర్స్ అంటే ఒకరోజు రెండు మ్యాచ్‌లున్నాయి. టోర్నీలో పోటీపడే పదిజట్లు సొంతగడ్డపై ఏడు మ్యాచ్‌లు,ప్రత్యర్థి సొంత గడ్డపై ఏడు మ్యాచ్‌లు ఆడతాయి. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం మ్యాచ్‌లు 3.30 గంటలకు, రాత్రి మ్యాచ్‌లు 7.30 గంటలకు స్టార్ట్ అవుతాయి. మార్చి 31న ఫస్ట్‌మ్యాచ్ జరగనుండగా టోర్నీ ఆరంభమైన తొలిమూడు రోజుల్లోనే మొత్తం 10 జట్లు కనీసం ఒక మ్యాచ్ ఆడేస్తాయి. మే 21న ఐపిఎల్ 2023 సీజన్‌లీగ్‌దశ చివరిమ్యా చ్ జరగనుంది. ప్లేఆఫ్ మ్యాచ్ల షెడ్యూలు ఇంకా ప్రకటించలేదు. కానీ ఫైనల్‌మ్యాచ్ మే 28న జరుగుతుంది. ఈసారి ఐపిఎల్‌మ్యాచ్‌లకు 12 వేదికలు సిద్ధం అయ్యాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, మొహాలి, లక్నో ఢిల్లీ, కోల్‌కత్తా, జైపూర్, ముంబయి, గువాహతి, ధర్మశాలలు వేదికలవుతున్నాయి. ఇక ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఢిల్లీ కేపిటల్స్, పంజాబ్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్ జట్లు తలపడుతున్నాయి. మొత్తం మ్యాచ్‌ల వివరాలను బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ విడుదలచేసింది. 2008లో ప్రారంభించిన ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 15 సీజన్లు విజయవంతంగాముగిసాయి. దాంతో 16వ సీజన్‌షెడ్యూలుని ఈరోజుఐపిఎల్‌మ్యాచ్‌ల బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ విడుదలచేసింది. భారత్‌లోనే ఈమ్యాచ్‌లు మొత్తం జరుగుతాయి. మొదటిమ్యాచ్ రాత్రి 7.30 గంటలకు గుజరాత్ టైటాన్స్, సిఎస్కె టీమ్‌లమధ్య జరుగుతుంది.

## యుఎఇలోనే పాక్ వర్సెస్ భారత్ ఆసియాకప్

**కరాచి:** ఆసియాకప్ ఆడేందుకు పాకిస్థాన్ వెళ్లేది లేదని తేల్చిచెప్పిన బిసిసిఐ పంతం నెగ్గించుకుంది. బిసిసిఐ భీష్మించుకోవడంతో మెగా టోర్నీ వేదిక మరోదేశానికి తరలివెళ్లే ఛాన్స్ వచ్చింది.పాక్ బోర్డు ఓ మెట్టు దిగి బిసిసిఐ పంతం నెగ్గేలా తమ పరువును కాపాడుకునేలా టీమిండియా పాకిస్థాన్ రావాల్సిన అవసరం లేకుండానే ఆసియా కప్ ఆడుతుందని సూచించింది. ఇకపై ఆసియాకప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరుగుతుంది. టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు మాత్రం పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఆసియాకప్ తుదిపోరుకూడా యుఎఇ వేదికగానే జరుగుతుంది. లీగ్‌దశలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కూడా బిసిసిఐ అభిమతం మేరకు పాక్ వెలుపల అంటే యుఎఇలోనే జరుగు తుంది. ఆసియా కప్‌పరంగా బిసిసిఐ మొదటి నుంచి ఒకే వైఖరితోఉంది. పాకిస్థాన్‌లో ఆడేది లేదని తేల్చి చెప్పింది. ఆసియాకప్‌ను తటస్థ వేదికకు మారుస్తున్నట్లు ఎసిసి అధ్యక్షుడు జైషా అక్టోబరులోనే ప్రకటించారు. బహ్రెయిన్‌లో ఎసిసి సమావేశం అయినా వేదికపరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీనితో మార్చిలోజరిగే ఎసిఐ భేటీలో ఆసియాకప్ వేదికపై చర్చించేందుకు నిర్ణయించారు.

## చీఫ్ సెలెక్టర్ పోస్టుకు చేతన్‌శర్మ రాజీనామా




**న్యూఢిల్లీ:** బిసిసిఐ చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మ తన పదవికి రాజీనామాచేసారు. నాలుగురోజులక్రితం మీడియా సంస్థ నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో దొరికిన చేతన్‌శర్మ భారత క్రికెటర్లు ఫిట్‌నెస్‌కోసం ఇంజక్షన్స్ రూపంలోడ్రగ్స్ తీసుకుంటున్నారని బాంబు పేల్చాడు. భారత క్రికెటర్లమధ్య ఇగోఫైట్ నడుస్తోంది. బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ విరాట్ కోహ్లిమధ్య వివాదంపైనా వ్యాఖ్యలుచేసాడు. దీనితో బిసిసిఐలో దుమారం రేగింది. నిబంధనల ప్రకారం బోర్డుకు సంబంధించిన అంశాలను గోప్యంగానే ఉంచాలి. ఈక్రమంలో బిసిసిఐ పెద్దలసూచనమేరకు చేతన్‌శర్మ ఆపదవికి రాజీనామా చేసాడు. క్రికెటర్లు ఫిట్‌నెస్‌కోసం ఇంజక్షన్లువేసు కుంటున్నారని చెప్పిన శర్మ డోపింగ్ టెస్టుల్లో దొరకని విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నాడు. అలాగే జస్‌ప్రీత్‌బుమ్రా గాయంనుంచి కోలుకోకుండానే గత ఏడాది ఆడించామని చెప్పాడు. అలాగే కోహ్లీకెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎవరినీ లెక్కచేసేవాడు కాదని, తనని ఎవరూ టచ్‌కూడాచేయలేరని ఫీల్ అయ్యేవాడంటూ చేతన్‌శర్మ అన్నాడు. క్రికెట్‌కంటే ఎవరూ ఎక్కువ కాదనే విషయాన్ని ఆతనికి తాముతెలియజేసినట్లు ఎద్దేవాచేసాడు. అలాగే కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీకెప్టెన్ కోహ్లిలమధ్య అహంయుద్ధం నడుస్తోందని స్టింగ్‌ఆపరేషన్‌లో చెప్పిన చేతన్ తనపదవికి తానే ముప్పుతెచ్చుకున్నాడు.



## క్వార్టర్స్‌లోకి భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జట్టు

దుబాయి: ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌జోరు కొనసాగుతోంది. గ్రూప్‌బిలో భారత జట్టు వరుసగా మూడో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. ముందురోజు జరిగిన చివరి లీగ్‌లో 4:1తో మలేసియాను భారత్ ఓడించింది. మహిళల సింగిల్స్‌లో సింధు 21:13, 21:178తో వాంగ్‌లింగ్ చింగ్‌పైనా, పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 18:21, 21:13, 25:23తో లీజిజియాపై నెగ్గారు. మహిళల డబుల్స్‌లో గాయత్రి ట్రెసా జాలీ 23:21, 21: 15తో పియర్లీ టన్, తినా మురళీధరన్‌లపై మిక్స్‌డ్ డబుల్స్‌లో ఇషాన్ భట్నాగర్ తనిషాక్రాస్టో 21:19,19:21, 21:16తో చెన్‌తంగ్‌జితోఇవిపైగెలిచారు. ఫైనల్‌లో హాంకాంగ్‌తో భారత్ తలపడుతోంది.

## రాజస్థాన్ రాయల్స్‌కు పేసర్ ప్రసిద్ షాక్



**ముంబయి:** టీమిండియా పేసర్ ప్రసిద్‌కృష్ణ ఐపిఎల్ 2023 సీజన్‌కు దూరంఅయ్యాడు. ఆతడు ప్రాతినిధ్యంవహిస్తున్న రాజస్థాన్ రాయల్స్ ఈ సమాచారాన్ని ధృవీకరించింది. గాయం కారణంగా ప్రసిద్ ఐపిఎల్ ఆడటంలేదని తెలిపింది. ప్రసిద్ గాయంనుంచి కోలుకోడానికి కావాల్సిన సాయం చేసేందుకు తాము సిద్ధమేనని రాజస్థాన్‌రాయల్స్ వెల్లడించింది. ప్రసిద్ ఐపిఎల్ 2023 మొత్తానికి దూరం అయ్యాడని మేనేజ్‌మెంట్ శుక్రవారం ప్రకటించింది. ప్రసిద్ స్థానాన్ని భర్తీచేయగల పేసర్‌కోసం తాముఅన్వేషిస్తున్నట్లు తెలిపింది. గత సీజన్‌లోప్రసిద్ రాజస్థాన్ రాయల్స్ తరపున మొత్తంగా 19 వికెట్లు తీసాడు. గాయం కారణంగా కొత్త ఐపిఎల్‌సీజన్‌కు దూరంకావడంతో రాజస్థాన్‌కు ఒకవిధంగా షాక్ తగిలినట్లే. జింబాబ్వేతో హరారేలో జరిగిన వన్డేమ్యాచ్‌లో చివరిసారిగా ప్రసిద్ టీమిండియా తరపున బరిలోకి వచ్చాడు. ఆ జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్న ఈరైట్ ఆర్మ్‌పేసర్ ఇంకా కోలుకోలేదు. టీమిండియా తరపున ఇప్పటివరకూ 14 వన్డేలు ఆడిన ఈకర్ణాటక బౌలర్ 25 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌కెరీర్‌లో 51 మ్యాచ్‌ల్లో మొత్తం 49 వికెట్లు తీసాడు.

# దిగివస్తున్న బంగారం ధరలు

**ముంబై, ఫిబ్రవరి 17:** బంగారం ధరలు గత మూడు రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. ఇక ఈ పరిణామం బంగారం కొనుగోలుదారులకు ఊరట నిస్తుంది. ఇదిలా ఉండగా, శుక్రవారం 10 గ్రాముల బంగారంపై రూ.430 రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,510 వద్ద ట్రేడవుతోంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,660గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే చెన్నై, కోయంబత్తూరు, మధురైలో 10గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.52,500లు కాగా, 24 క్యారెట్లు రూ.57,230గా ఉంది. అయితే 60వేల రూపాయలకు చేరుకుంటుందని అందరూ భావించిన బంగారం ధరలు ఇప్పుడిప్పుడే కాస్త తగ్గుముఖం పట్టడం కొనుగోలుదారుల్లో కొంత ఆనందం కనిపిస్తోంది.



అంతర్జాతీయ ప్రతికూల ఫలితాల ప్రభావంతో పెరిగిన బంగారం ధరలు, ప్రస్తుత అంతర్జాతీయంగా కాస్త పరిస్థితులలో మార్పు, మిశ్రమ ఫలితాలు నమోదు అవుతున్న నేపథ్యంలో మారుతూ వస్తున్నాయి. ఇదిలా ఉండగా, వెండి ధరల్లోనూ గణనీయమైన తగ్గుదల కనిపిస్తుంది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ శుక్రవారం వెండి ధరలు తగ్గాయి. కిలో వెండ ధర హైదరాబాద్‌లో రూ.71,800లుగా ఉండగా, విజయవాడ, విశాఖపట్నంలో కూడా 71,800లుగా కొనసాగుతోంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69వేలు, ముంబైలో రూ.69 వేలుగానే నమోదయ్యాయి.

## యూట్యూబ్ సిఇఓగా భారత సంతతి వ్యక్తి..

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రపంచ వ్యాప్తంగా అనేక దిగ్గజ కంపెనీలకు సిఇఓగా సారధ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న భారతీయులు అనేక మంది ఉన్నారు. తాజాగా ఈ జాబితాలోకి యూట్యూబ్ కొత్త భారత సంతతి సిఇఒ నీల్ మోహన్ కూడా చేరారు. నీల్ మోహన్ 2008లో యూట్యూబ్ సంస్థ అయిన గూగుల్‌లో భాగమయ్యారు. ఆయన 2015లో యూట్యూబ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో 25యేళ్ల పాటు సిఇఓగా కంపెనీకి సేవలందించిన ప్రస్తుత హెడ్ సుసాన్ వోజ్‌కి బాధ్యతల నుంచి వైదొలగడంతో కొత్త సిఇఓగా నియమితులయ్యారు. కంపెనీలో చేరినప్పటి నుంచి ప్లాట్‌ఫారమ్ వృద్ధి, విజయాన్ని రూపొందించడంలో నీల్ మోహన్ కీలక పాత్ర పోషించాడు. దీనికి ముందు అతను గూగుల్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డిస్‌ప్లే అండ్ వీడియో యాడ్స్‌గా పనిచేశారు. కంపెనీలో అత్యంత విజయవంతమైన రెండు ఉత్పత్తులైన అడ్‌సెన్స్, డబుల్‌క్లిక్స్‌లను అభివృద్ధి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. మోహన్ 1996లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్సెస్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. అక్కడ అతను అర్జయ్ మిల్లర్ స్కాలర్. ఆ తర్వాత నీల్ 2005లో స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబిఎ పట్టా పొందాడు. 1996లో తొలుత యాక్సెంచర్‌లో మోహన్ తన కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత నెట్ గ్రావిటీ అనే స్టార్టప్ కంపెనీలో చేరారు. గూగుల్‌లో చేరిన తర్వాత ర్యాంకుల ద్వారా త్వరగా ఎదిగాడు. మోహన్ నాయకత్వంలో యూట్యూబ్ మ్యూజిక్, యూట్యూబ్ టివి, యూట్యూబ్ ప్రీమియం, యూట్యూబ్ షార్ట్‌లతో సహా అనేక విజయవంతమైన ఉత్పత్తులు, ఫీచర్‌లను కంపెనీ విడుదల చేసింది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కంటెంట్ సజెస్ట్ చేసే అల్గారిథమ్‌లను మెరుగుపరచడంలో కూడా మోహన్ కీలక పాత్ర పోషించారు.



## ఎయిరిండియాలో కొత్త కొలువులు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** విమాన పైలట్లకు మళ్లీ మంచి రోజులు రానున్నాయి. కరోనాతో విమాన సర్వీసులు నిలిచిపోయి వేలాది మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన పైలట్లు కూడా ఉన్నారు. కానీ ఇదంతా గతం. విమానయాన సేవలు పూర్తిస్థాయిలో నడుస్తుండడంతో గతంలో తొలగించిన వారిని మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో భారత విమానయాన రంగం మరింత వృద్ధిని చూడనుంది. దేశంలో విమాన సేవల నెట్‌వర్క్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఎంతో మద్దతుని స్తోంది. విమానా శ్రయాలను ప్రైవేటీకరిస్తోంది. దీంతో విమానాల్లో ప్రయాణించే వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఈ క్రమంలో నష్టాల్లో ఉన్న ఎయిరిండియా సంస్థను కేంద్ర ప్రభుత్వం టాటాలకు విక్రయించింది. ఎయిరిండియా జాతీయ కాక ముందు దాన్ని టాటాలే నడిపించారు. తాము ఆరంభించిన సంస్థ తిరిగి తమ చేతికే రావడంతో ఎయిరిండియా సేవలను భారీగా విస్తరించే ప్రణాళికలను టాటా గ్రూప్ అమలు చేయనుంది. ఇందులో భాగంగా 470 విమానాలు కావాలంటూ బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలకు ఆర్డర్ ఇచ్చింది.అంతేకాకుండా అవసరమైతే మరో 370 విమానాలు కూడా కొనుగోలు చేస్తామంటూ ఆప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఎయిరిండియా నిర్వహణలో 113విమానాలే ఉన్నాయి. 1,600మంది పైలట్లు పనిచేస్తున్నారు. ఈ ప్రకారం చూస్తేయ కొత్తగా కొనుగోలు చేస్తున్న విమానాలను నడిపించేందుకు అదనంగా 6500 మంది పైటర్లు అవసరపడతారని విశ్లేషకులు చెబుతున్నారు. టాటాల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎయిరేషియా, విస్తారా సంస్థలను కూడా కలిపి చూస్తే మొత్తం 220 విమానాలు, 3,000 మంది పైలట్లు పనిచేస్తున్నారు.



## 450 మంది గూగుల్ ఉద్యోగులు ఔట్!

# వాణిజ్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 17:** అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ గతంలో తమ దేశంలో ముందుగా తొలగింపులను ప్రకటించిన విషయం విదితమే. భారీ లేఆఫ్ తర్వాత ఆ సెగ ఇప్పుడు భారత గూగుల్ ఉద్యోగులనూ తాకింది. కంపెనీ ఆర్థిక మూలాలను కాపాడే చర్యల్లో భాగంగా టెక్ దిగ్గజం గూగుల్ భారీ ఉద్యోగుల కోతలకు ఉపక్రమించిన విషయం విదితమే. కానీ ఇప్పుడు ఆ వేడి భారత వ్యాపారానికి తాకిందని తెలుస్తోంది. గూగుల్ ఇండియా వివిధ విభాగాల్లో 453 మంది ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. తొలగింపుల ఇ-మెయిల్ గురువారం అర్ధరాత్రి ఉద్యోగులకు పంపినట్లు తెలుస్తోంది. గూగుల్ ఇండియా కంట్రీ హెడ్ అండ్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా తొలగించబడిన ఉద్యోగులకు ఇ-మెయిల్ పంపారు. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ ప్రపంచవ్యాప్తంగా 6 శాతం ఉద్యోగులను అంటే 12వేల మందిని తొలగించనున్నట్లు గతనెలలో ప్రకటించింది. అయితే ఈ తొలగింపులు ఇక్కడితో ఆగిపోతాయా లేక మళ్లీ తొలగింపులు ఉంటాయా అనే విషయాన్ని ఇంకా ధృవీకరించబడలేదు. తొలగించబడిన ఉద్యోగులకు మెయిల్‌లో సిఇఓ సుందర్ పిచాయ్ నుంచి కొన్ని ఇన్‌పుట్‌లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. కంపెనీ తొలగింపులకు దారి తీసిన నిర్ణయాలకు పూర్తి బాధ్యత వహించాలని ఆయన అంగీకరించారు. జనవరిలో సుందర్ పిచాయ్ పంపిన నోట్‌లో అమెరికా బయట తొలగించబడిన గూగుల్ ఉద్యోగులకు స్థానిక పద్ధతులకు అనుగుణంగా మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మాంద్యం వల్ల ఏర్పడిన ఆర్థిక అస్థిరతల కాలంలో కేవలం గూగుల్ ఒక్కటి మాత్రమే తన ఉద్యోగులను తొలగించలేదు. లేఆఫ్‌లను ఆశ్రయించిన కంపెనీల జాబితాలో చాలా యుఎస్ కంపెనీలు ఉన్నాయి. అమెజాన్ తన వర్క్‌ఫోర్స్ నుంచి 18వేల మందిని తొలగించాలని యోచిస్తోంది. మెటా కూడా 13వేల మంది ఉద్యోగులను తొలగించింది. మెటా సిఇఓ మార్క్ జుకర్‌బర్గ్ కూడా తొలగింపులకు పూర్తి బాధ్యత వహించిన విషయం విదితమే.



## భారత్‌లో ట్విట్టర్ కార్యాలయాలు మూసివేత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 17:** ట్విట్టర్‌లో వ్యయాలు తగ్గించుకోవాలన్న ఎలాన్ మస్క్ అభిమతానికి అనుగుణంగా భారత్‌లో ట్విట్టర్‌కున్న రెండు కార్యాలయాలు మూతపడ్డాయి. న్యూఢిల్లీ, ముంబై నగరాల్లోని ఆఫీసులను మూసివేయగా, బెంగళూరు కార్యాలయం ప్రస్తుతం యధాతథంగా కొనసాగుతోంది. ట్విట్టర్ గతేడాది ఇండియాలో సుమారు 200 మంది సిబ్బందిని తొలగించిన విషయం విదితమే. సంస్థ మొత్తం సిబ్బందిలో వీరి వాటా సుమారు 90 శాతమని ఓ అంచనా. ఇక బెంగళూరు శాఖలోని సిబ్బందిలో అత్యధికులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లేనని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ట్విట్టర్‌ను చేజిక్కించుకున్నాక మస్క్ సంస్థను లాభాల బాట పట్టించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా సంస్థ ఉద్యోగులను తొలగించడంతో పాటూ కార్యాలయాలను మూసివేస్తున్నారు. ఇక భారత్‌లో ట్విట్టర్, ప్రజాభిప్రాయ వ్యక్తీకరణకు, రాజకీయ చర్చలకు కీలకవేదికగా మారింది. ట్విట్టర్‌లో ప్రధానినరేంద్రమోడీకి ఏకంగా86.5 మిలియన్‌ల ఫాలోవర్లు ఉన్నారు. అయితే మొత్తంట్విట్టర్ ఆదాయంలో భారత్ వాటా స్వల్పమేనని సమాచారం.



## పేమెంట్ అగ్రిగేటర్‌లుగా 32 కంపెనీలకు ఆర్‌బిఐ అనుమతి!

**ముంబై, ఫిబ్రవరి 17:** అమెజాన్‌పే సహ 32 కంపెనీలకు పేమెంట్ అగ్రిగేటర్‌గా కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుమతిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. దేశీయంగా డిజిటల్ చెల్లింపుల విధానం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు ఆమోదం తెలిపామని ఆర్‌బిఐ వెల్లడించింది. చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం, 2007 ప్రకారం ఆన్‌లైన్ పేమెంట్ అగ్రిగేటర్లుగా కొనసాగేందుకు అనుమతిని కోరుతూ దరఖాస్తులు ఇచ్చిన కంపెనీల జాబితాను ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ కంపెనీలు వ్యాపారులు వినియోగదారుల నుంచి నగదును స్వీకరించేందుకు గేట్‌వేలుగా పనిచేస్తాయి. దీనివల్ల వేగవంతమైన, సులభమైన రీతిలో ఆన్‌లైన్ చెల్లింపులు జరిగేందుకు వీలుంటుంది. ఆర్‌బిఐ అనుమతిచ్చిన కంపెనీల జాబితాలో అమెజాన్‌పేతో పాటు జొమాటో పేమెంట్, క్యాష్‌ఫ్రీ పేమెంట్, గూగుల్ ఇండియా డిజిటల్ సర్వీసెస్, రేజర్‌పే సాఫ్ట్‌వేర్, రిలయన్స్ పేమెంట్ సొల్యూషన్స్ సహా పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహించనున్నాయి. ఇదే సమయంలో పేమెంట్ అగ్రిగేటర్‌గా దరఖాస్తు పంపినప్పటికీ కొన్ని కంపెనీలకు ఇంకా అనుమతి రాలేదు. వాటిలో భారతీ పే సర్వీసెస్, ఫోన్ పే ప్రైవేట్ లిమిటెడ్ సహా మొత్తం 18 కంపెనీలు ఉన్నాయి.



## చైనాలో టెక్ బ్యాంకర్ అదృశ్యం

**బీజింగ్, ఫిబ్రవరి 17:** చైనాలో ఓ హై ప్రొఫైల్ టెక్ బ్యాంకర్ అదృశ్యం వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. స్వయంగాఆయన సంస్థ 'చైనా రనెసాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్' ఈ విషయాన్ని వెల్లడించింది. తమ చైర్మన్ బావో ఫ్యాన్ అందుబాటులో లేకుండా పోయారని తెలిపింది. ఈ పరిణామాల మధ్య హాంకాంగ్ ట్రేడింగ్‌లో సంస్థ షేర్లు శుక్రవారం 50శాతం పడిపోయాయి. బావో ఫ్యాన్‌ను సంప్రదించలేకపోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు సమాచారం కూడా అందించింది. ఎంతకాలం నుంచి ఆయన అందుబాటులో లేకుండా పోయారో, కారణాలేంటో కంపెనీ పేర్కొనలేదు. అయితే రెండురోజులుగా సిబ్బందిత ఆయనను సంప్రదించలేకపోయారని తెలిపారు. బావో అదృశ్య వ్యవహారం వ్యాపార, టెక్‌వర్గాలపై బీజింగ్ అణచివేతకు సంబంధించిన ఆందోళనలను మళ్లీ రేకెత్తిస్తోంది. టెక్ వ్యాపారాలు, వాటి యజమానులపై చైనా విరుచుకుపడడం ప్రారంభించినప్పటి నుంచి అలీబాబా వ్యవస్థాపకుడు 'జాక్ మా' కూడా జాడలేకుండా పోయిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14